PRGI Reg No -"APTEL/26/A1193

నేటి
# శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి....




ప్రతిక్షణం... ప్రజల కోసం...
www.netishubhodaya.com
96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, సంపుటి 01, సంచిక 223, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, శనివారం - 03 - అక్టోబర్ - 2026 , వెల రూ.5/-

## కీలక నిర్ణయాలకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం

- కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఢిల్లీలో స్మార్ట్ ట్రాఫిక్‌కు కేంద్ర క్యాబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.
- ఢిల్లీలో ట్రాఫిక్ నిర్వహణను మరింత సమర్థవంతంగా మార్చేందుకు కీలక నిర్ణయం తీసుకుంది.



ఢిల్లీ: కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఢిల్లీలో స్మార్ట్ ట్రాఫిక్‌కు కేంద్ర క్యాబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఢిల్లీలో ట్రాఫిక్ నిర్వహణను మరింత సమర్థవంతంగా మార్చేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. రూ.1,789.52 కోట్ల అంచనా వ్యయంతో మిగతా 2లో

## సీఈసీని తక్షణమే తొలగించాలి

- సీఈసీపై ఒత్తిడి తెస్తున్నందుకు బాధ్యత వహిస్తూ ప్రధాని రాజీనామా చేయాలి
- ఎస్ఐఆర్ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలి
- తొలగించిన ఓటర్ల పేర్లను మళ్లీ జాబితాలో చేర్చాలి
- కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో తీర్మానం




ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) అంశంలో పారదర్శకతకు తూట్లు పొడిచి, ఓటర్ల ప్రాథమిక హక్కును హరించేలా వ్యవహరిస్తున్న ప్రధాన ఎన్నికల మిగతా 2లో

## రైతు బజార్లలో కిలో ఉల్లి రూ.35..
## ఒక్కో కార్డుదారుడికి 2 కిలోల పంపిణీ

**బియ్యం, ఉల్లి, పప్పులు సబ్సిడీపై అందించేలా ఏర్పాట్లు..**

- ఏపీలోని రైతు బజార్లలో ఉల్లిపాయలను కిలో రూ.35లకు అందించే కార్యక్రమాన్ని బుధవారం తమ ప్రభుత్వం చేపట్టిందని ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు.
- కూటమి ప్రభుత్వంలో ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి నాదెండ్ల ఉద్ఘాటించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పరిణామాలతో ధరలు పెరుగుతున్నాయని వివరించారు.



ఏపీలోని రైతు బజార్లలో ఉల్లిపాయలను కిలో రూ.35లకు అందించే కార్యక్రమాన్ని బుధవారం తమ ప్రభుత్వం చేపట్టిందని ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. ఇవాళ విజయవాడలోని ఏపీసీ కాలనీ రైతు బజార్‌లో ఉల్లిపాయల పంపిణీని మిగతా 2లో

### స్వరాష్ట్ర ఆకాంక్షను బలంగా చాటిచెప్పిన పోరాటం 'సాగరహారం'



సింగరేణి కార్మికుల హక్కులను కాలరాయొద్దు

తెలంగాణ స్వరాష్ట్రం కోసం నగరంలోని హుస్సేన్‌సాగర్ తీరాన చేసిన చరిత్రాత్మక సాగహారానికి నేటితో 14 ఏళ్లు పూర్తైంది.

స్వరాష్ట్ర ఆకాంక్షను బలంగా చాటిచెప్పిన పోరాట రూపం సాగరహారమని అన్నారు.

తెలంగాణ స్వరాష్ట్రం కోసం నగరంలోని హుస్సేన్‌సాగర్ తీరాన చేసిన చరిత్రాత్మక సాగహారానికి నేటితో 14 ఏళ్లు పూర్తైంది. ఈ సందర్భంగా మిగతా 2లో

## అవసరమైన న్యాయ సహాయం
## పార్టీ నుంచి అందిస్తాం

**వైఎస్ జగన్‌ను కలిసిన లంకపల్లి రైతులు**

- వైయస్ జగన్‌ను కలిసిన లంకపల్లి రైతులు
- 600 ఎకరాల లంక భూముల వ్యవహారంపై ఫిర్యాదు
- తమకు న్యాయం జరిగేలా అండగా నిలవాలని విజ్ఞప్తి
- కృష్ణా జిల్లా పామర్రు నియోజకవర్గం, పమిడిముక్కల మండలం లంకపల్లి గ్రామానికి చెందిన రైతులు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిశారు.



తాడేపల్లి : కృష్ణా జిల్లా పామర్రు నియోజకవర్గం, పమిడిముక్కల మండలం లంకపల్లి గ్రామానికి చెందిన రైతులు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిశారు. తమ గ్రామ పరిధిలోని సుమారు 600 ఎకరాల లంక భూములకు సంబంధించి తీవ్ర అవకతవకలు చోటు చేసుకున్నాయని మిగతా 2లో

## అప్పుడు అన్ని వేళ్లు బాబు వైపు చూపించలేదా?



- చంద్రబాబు నాయుడిపై వైఎస్సార్‌సీపీ నేత రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మండిపడ్డారు.
- మంగళవారం రాచమల్లు ప్రొద్దుటూరులో మీడియాతో మాట లాడారు.
- "దస్తగిరి మాటలు ఎల్లో మీడియాలో బ్యానర్ ఐటమ్‌లు. మల్లెల బాబ్జీని చంపించింది ఎవరు? పింగళి దశరథరామ్‌ను చంపించింది ఎవరు? శవాల మీద రాజకీయాలు, వెన్నుపోటు రాజకీయాలు, కుట్ర రాజకీయాలు చేసేది బాబే.

ప్రొద్దుటూరు: చంద్రబాబు నాయుడిపై వైఎస్సార్‌సీపీ నేత రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మండిపడ్డారు. మిగతా 2లో

## ఉద్యోగులకు నిరంతర నైపుణ్య శిక్షణ ఇవ్వాలి

**ఉద్యోగులకు ఐఐటీ, ఐఐఎంలతో శిక్షణ**

- పేదల సంతోషమే నిజమైన అభివృద్ధి.. 60 వేల మందికి పట్టాలు ఇచ్చాం: సీఎం చంద్రబాబు
- ఐఐటీ, ఐఐఎంలతో శిక్షణకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు
- వర్చువల్ కోర్సులతో స్కిల్స్ పెంచుకోవాలని సూచన
- తాగునీటి సమస్యపై నిర్లక్ష్యం వద్దని ఆదేశాలు
- ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం పెంచాలని సూచన
- 'నేడు ఇంతమంది ముఖాల్లో నవ్వులు చూస్తున్నా. నా జీవితంలో ఈరోజును తప్పకుండా గుర్తు పెట్టుకుంటా' అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.
- పేదల పట్టాల పండుగ సభలో సీఎం మాట్లాడుతూ.. ఎన్నికలలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుందని తెలిపారు.
- 130 చ.గ లు యావరేజ్‌ను ఇచ్చామని, సరాసరి కోటి నుంచి రెండు కోట్ల ఆస్తిని అప్పగించామని సీఎం తెలిపారు.



'నేడు ఇంతమంది ముఖాల్లో నవ్వులు చూస్తున్నా. నా జీవితంలో ఈరోజును తప్పకుండా గుర్తు పెట్టుకుంటా' అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. పేదల పట్టాల పండుగ సభలో సీఎం మాట్లాడుతూ.. ఎన్నికలలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట మిగతా 2లో

## సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాల్సిందే



- 70 ఏళ్లుగా కులాలు, ప్రాంతాలు, మతాల మధ్య చిచ్చుపెట్టిందే కాంగ్రెస్ అంటూ టీటీడీ బోర్డు మెంబర్ భానుప్రకాశ్ రెడ్డి ఆరోపణలు గుప్పించారు.
- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.
- సీఎం రేవంత్.. కొత్తగా దేవుళ్లలో పేద, ధనిక నిర్వచనం తీసుకొచ్చారని విమర్శించారు.

70 ఏళ్లుగా కులాలు, ప్రాంతాలు, మతాల మధ్య చిచ్చుపెట్టిందే కాంగ్రెస్ అంటూ టీటీడీ బోర్డు మెంబర్ మిగతా 2లో

## ఏపీలో కమ్మ, క్రైస్తవ సామాజికవర్గాలదే అధికారం




- టీడీపీ, వైసీపీలకు ప్రత్యామ్నాయం అవసరమన్న విజయసాయి
- విశాఖ రాజధాని విషయంలో జగన్ యూటర్న్ తీసుకున్నారని విమర్శ
- అమరావతే ఏపీకి రాజధాని అని వ్యాఖ్య
- అమరావతిని కుల, మతాలకు అతీతంగా అభివృద్ధి చేయాలని సూచన
- లిక్కర్ కుంభకోణంతో తనకు సంబంధం లేదని స్పష్టీకరణ

ఆంధ్రప్రదేశ్‌లో అధికారం కేవలం కమ్మ, క్రైస్తవ సామాజిక వర్గాలకే పరిమితమైందని, ఈ రెండు కుటుంబ పార్టీలకు ప్రత్యామ్నాయం అవసరమని మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. విశాఖ పట్నంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... టీడీపీ, వైసీపీలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్ర విభజన హామీలు నెరవేరకపోయినా మిగతా 2లో

## మంచిపేరొచ్చినా.. చెడ్డ పేరొచ్చినా ఉద్యోగుల వల్లే

**సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా ఉద్యోగులు పనిచేయాలి**

- ఆసియా క్రీడల్లో స్వర్ణం.. చికిత, సాహిల్‌కు సీఎం రేవంత్ అభినందనలు
- పేదలకు సంక్షేమ పథకాలు అందాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.
- బుధవారం జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి.. కలెక్టరేట్ భవన సముదాయాన్ని ప్రారంభించారు.
- ఆపై కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ చేసి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.
- ఉద్యోగులే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రతినిధులని చెప్పుకొచ్చారు.
- ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లేది అధికారులే అని చెప్పుకొచ్చారు.
- ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తున్నామని, మిగతా సమస్యలను కూడా పరిష్కరిస్తామని వెల్లడించారు.
- ప్రభుత్వానికి మంచిపేరు వచ్చినా.. చెడ్డపేరు వచ్చినా అది ప్రభుత్వ ఉద్యోగుల వల్లే అని సీఎం అన్నారు.



పేదలకు సంక్షేమ పథకాలు అందాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి.. కలెక్టరేట్ భవన సముదాయాన్ని ప్రారంభించారు. ఆపై కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ చేసి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఉద్యోగులే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రతినిధులని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లేది అధికారులే అని చెప్పుకొచ్చారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తున్నామని, మిగతా సమస్యలను కూడా పరిష్కరిస్తామని వెల్లడించారు. ప్రభుత్వానికి మంచిపేరు వచ్చినా.. చెడ్డపేరు వచ్చినా అది ప్రభుత్వ ఉద్యోగుల వల్లే అని సీఎం అన్నారు. ఉద్యోగుల సంక్షేమం కోసం రూ.944 కోట్లతో పనులను ప్రారంభించుకున్నామని తెలిపారు. సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా ఉద్యోగులు పనిచేయాలని సూచించారు. మిగతా 2లో

## రాహుల్ జేజమ్మ దిగివచ్చినా మోదీని ఓడించలేరు



- విద్యుత్ సరఫరాలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం
- 'ఏ సర్వేలో చూసినా ప్రధాని మోదీని ఢీకొట్టే వారే లేరు. ఇంకా పుట్టలేదు. రాహుల్‌గాంధీ కాదు కదా.. ఆయన జేజమ్మ దిగి వచ్చినా మోదీని ఓడించలేరు' అని ఎంపీ ఈటల రాజేందర్ వ్యాఖ్యానించారు.
- ప్రతిపక్షంగా విఫలమైన కాంగ్రెస్ అసహనంతో కేంద్ర ఎన్నికల సంఘంపై తప్పుడు ఆరోపణలు చేస్తోందని విమర్శించారు.

'ఏ సర్వేలో చూసినా ప్రధాని మోదీని ఢీకొట్టే వారే లేరు. ఇంకా పుట్టలేదు. రాహుల్‌గాంధీ కాదు కదా.. ఆయన జేజమ్మ దిగి వచ్చినా మోదీని ఓడించలేరు' అని ఎంపీ ఈటల రాజేందర్ వ్యాఖ్యానించారు. ప్రతిపక్షంగా విఫలమైన కాంగ్రెస్ అసహనంతో కేంద్ర ఎన్నికల సంఘంపై తప్పుడు ఆరోపణలు చేస్తోందని విమర్శించారు. మిగతా 2లో

## కీలక నిర్ణయాలకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం

ఇంటెలిజెంట్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ అమలుకు ఆమోదం తెలిపింది. ఢిల్లీలోని 42 ప్రధాన ట్రాఫిక్ కారిడార్లను మూడు దశల్లో 24 నెలల్లో ఈ వ్యవస్థ పరిధిలోకి తీసుకురానున్నారు. ఏఐ ఆధారిత అడాప్టివ్ ట్రాఫిక్ సిగ్నల్స్, రియల్‌టైమ్ ట్రాఫిక్ సమాచారం, ఆటోమేటెడ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అందుబాటులోకి తెస్తారు. అంబులెన్సులు, అత్యవసర వాహనాలకు గ్రీన్ కారిడార్ సౌకర్యం కల్పించనున్నారు. ట్రాఫిక్ జామ్‌లు, ప్రమాదాలను రియల్‌టైమ్‌లో గుర్తించి వేగంగా స్పందించేలా వ్యవస్థను రూపొందించనున్నారు. రాంగ్ రూట్, స్పీడింగ్, రెడ్‌లైట్ జంపింగ్, హెల్మెట్, సీట్‌బెల్ట్ ఉల్లంఘనలను టెక్నాలజీతో గుర్తించనున్నారు.

కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలు

రబీ సీజన్ కు పంటల మద్దతు ధర పెంపునకు కేంద్ర కేబినెట్ ఆమోదం

2027-28 మార్కెటింగ్ సీజన్‌కు సంబంధించి ఆరు రబీ పంటల కనీస మద్దతు ధరలను (మీఎస్పీ) పెంచుతూ కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది

కుసుమకు అత్యధికంగా క్వింటాల్‌కు రూ.675, ఆవాలు-రాప్‌సీడ్‌కు రూ.413 చొప్పున పెంచింది

మసూర్ పప్పుకు రూ.390, బార్లీకి రూ.136, శనగకు రూ.83, గోధుమకు రూ.25 పెంపు లభించింది

పెరిగిన ధరలతో గోధుమ మీఎస్పీ రూ.2,610, శనగ రూ.5,958, మసూర్ రూ.7,390, ఆవాలు రూ.6,613, కుసుమ రూ.7,215, బార్లీ రూ.2,286కు చేరింది

రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం, పంటల వైవిధ్యాన్ని ప్రోత్సహించడం లక్ష్యమని కేంద్రం వెల్లడి

గ్రీన్ ఎనర్జీ కారిడార్-3కు కేంద్ర కేబినెట్ ఆమోదం

రూ.1,86,405 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టే ఈ పథకం ద్వారా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 135 గిగావాట్ల వరకు పునరుత్పాదక విద్యుత్‌ను గ్రిడ్‌లోకి అనుసంధానం

50 గిగావాట్ అవర్ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ ఏర్పాటు

2032-33 ఆర్థిక సంవత్సరం నాటికి పథకాన్ని పూర్తి చేయాలని లక్ష్యం

కేంద్ర ఆర్థిక సాయం రూ.54,082 కోట్లు

విద్యుత్ ప్రసార ఖర్చులను తగ్గించడంతో పాటు పునరుత్పాదక ఇంధన వినియోగం పెంచేందుకు ఈ పథకం దోహదం

## సీఈసీని తక్షణమే తొలగించాలి

కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌ను తక్షణమే ఆ పదవి నుంచి తొలగించాలని, సీఈసీపై తీవ్రమైన ఒత్తిడి తెచ్చ?చనందుకు, ఎన్నికల్లో మ్యాచ్ ఫిక్సింగ్ జరిగినందుకు ప్రధాని నరేంద్ర మోదీ, హోంశాఖ మంత్రి అమిత్ షాలు సైతం రాజీనామా చేయాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ(సీడబ్ల్యూసీ) తీర్మానించింది. పలు రాష్ట్రాల్లో చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియను తక్షణమే నిలిపి వేయాలని, ఓటర్ల జాబితాల నుంచి తొలగించిన 13.30 కోట్ల ఓటర్ల పేర్లను మళ్లీ చేర్చాలని డిమాండ్ చేసింది. తమ అర్హతను తామే నిరూపించుకోవాల్సిన భారాన్ని పౌరులపై మోపుతూ, పారదర్శకమైన రక్షణలు లేకుండా హడావిడిగా కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను సీడబ్ల్యూసీ తీవ్రంగా ఆక్షేపించింది. ఎన్నికల సంఘం పనితీరుతోపాటు ఎస్ఐఆర్ వివాదంపై చర్చించడానికి సీడబ్ల్యూసీ మంగళవారం ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో సమావేశమైంది. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీనియర్ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా, జైరాం రమేశ్, పార్టీ ప్రధాన కార్యదర్శులు, రాష్ట్రాల ఇన్‌చార్జిలు, ముఖ్యమంత్రులతోపాటు పలువురు కీలక నాయకులు హాజరయ్యారు.దేశంలో ఎన్నికల ప్రక్రియను ఓ క్రమపద్ధతిలో ధ్వంసం చేస్తున్నారని సీడబ్ల్యూసీ ఆగ్రహం వ్యక్తంచేసింది. బీజేపీ పాలనలో జరుగుతున్న ఓట్ల చోరీపై కాంగ్రెస్ పార్టీ తమ పోరాటాన్ని ప్రజల వద్దకు, అందుబాటులో ఉన్న ప్రతి వేదికకూ తీసుకెళ్లినట్లు గుర్తు చేసింది. బిహార్‌లో ఓటరు అధికార్ యాత్ర, కర్ణాటక, మహారాష్ట్ర, హరియాణాలో ఓటర్ల జాబితాల్లో అవకతవకలను బహిర్గతం చేస్తూ రాహుల్ గాంధీ నిర్వహించిన మీడియా సమావేశాల గురించి ప్రస్తావించింది. .

## ఏపీలో కమ్మ, క్రైస్తవ సామాజికవర్గాలదే అధికారం

ఈ రెండు పార్టీలు కేంద్రాన్ని ప్రశ్నించవని, కేవలం పదవుల కోసమే పనిచేస్తాయని ఆరోపించారు.చంద్రబాబు తన కుమారుడిని ముఖ్యమంత్రిని చేయడానికి, జగన్ తన కుటుంబ సభ్యులను రాజకీయాల్లోకి తీసుకురావడానికే ప్రాధాన్యత ఇస్తారని సాయిరెడ్డి విమర్శించారు. గత 12 ఏళ్లలో రాష్ట్రానికి రూ.12 లక్షల కోట్ల అప్పు తప్ప ఒక్క కొత్త ప్రాజెక్టు గానీ, యువతకు ఉద్యోగాలు గానీ రాలేదని అన్నారు. ఒక పార్టీకి కుల పిచ్చి, మరో పార్టీకి మత పిచ్చి పట్టుకుందని దుయ్యబట్టారు. తాను పెట్టబోయే కొత్త పార్టీ అధికారంలోకి వచ్చినా తాను సీఎం కాబోనని, అన్ని కులాలకు సమాన అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు.రాజధాని మార్పు అవివేకమని, అమరావతిని అన్ని కులాలు, మతాల రాజధానిగా అభివృద్ధి చేయాలని తాను కోరుకుంటున్నానని స్పష్టం చేశారు. విశాఖను రాజధాని చేస్తామని చెప్పి మాట తప్పిన వైసీపీ... ఉత్తరాంధ్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. 'మావిగన్' అంటూ జగన్ ఇప్పుడు యూటర్న్ తీసుకోవడాన్ని ఆయన తప్పుబట్టారు.లిక్కర్ స్కామ్‌తో తనకు ఎలాంటి సంబంధం లేదని, రాజ్ కెశిరెడ్డి వల్లే ఆ వ్యవహారం జరిగిందని విజయసాయి రెడ్డి తెలిపారు. సజ్జల రామకృష్ణారెడ్డి తనను జగన్ వద్ద విలన్‌గా చిత్రీకరించి పార్టీకి నష్టం చేస్తున్నారని ఆరోపించారు. పార్టీ అధికారంలోకి వచ్చాక కుట్రలతో తనను పక్కన పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలోనే కొత్త పార్టీ పేరును ప్రకటించి, ఆ తర్వాత పాదయాత్ర చేపడతానని ఆయన వెల్లడించారు. నా రాజకీయ జీవితంతో ఎంతో ముడిపడిఉన్న ఉత్తరాంధ్ర ప్రజలను మీడియా మిత్రుల ద్వారా కలుసుకోవడం చాలా సంతోషం. ఉత్తరాంధ్ర అంటే నాకు ఒక ఎమోషన్. ఇక్కడ నేను నివాసం కూడా ఏర్పాటు చేసుకున్నాను. ఉత్తరాంధ్ర అన్నది.. నా హృదయంలో, నా జీవితంతో ముడిపడి ఉంది. ఈరోజు వైసీపీ, టీడీపీలు కాకుండా, మూడో ప్రత్యామ్నాయం ఎందుకు అవసరం అన్న దానిపై నేను గతంలో రెండు ప్రెస్ మీట్స్ లో మాట్లాడాను.

## రాహుల్ జేజమ్మ దిగివచ్చినా మోదీని ఓడించలేరు

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రజాస్వామ్య వ్యవస్థను అపహాస్యం చేసేలా మాట్లాడుతున్నారని ఆరోపించారు. దేశ ప్రజలు అసహ్యించుకుంటున్నప్పటికీ.. ఆయనలో మార్పు రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో మంగళవారం ఈటల మీడియాతో మాట్లాడారు. సర్‌పై ఉద్యమంతో దేశంలో కాంగ్రెస్ పార్టీ ఖతం కానుందని అన్నారు. ప్రధాని మోదీ కల అయిన 'కాంగ్రెస్ ముక్త భారత్'ను రాహుల్‌గాంధీ నిజం చేయబోతున్నారని ఎంపీ అర్వింద్ అన్నారు. గెలవడం చేతకాక.. రాజ్యాంగ వ్యవస్థలపై రాహుల్ దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. రాహుల్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. రాజకీయ లబ్ధి కోసం ఈసీపై ఆరోపణలు చేయడం ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటని అన్నారు.భారతీయ జనతా పార్టీ రాష్ట్ర, జిల్లా శాఖల పిలుపు మేరకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం సుగ్గాంపల్లి 132కే వీస్ స్ సబ్‌స్టేషన్ ముందు బీజేపీ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

## అప్పుడు అన్ని వేళ్లు బాబు వైపు చూపించలేదా?

రాచమల్లు ప్రొద్దుటూరులో మీడియాతో మాట లాడారు. వంగవీటి మోహన్ రంగాను చంపింది ఎవరు? అన్ని వేళ్లు బాబు వైపు చూపించలేదా? అని అన్నారు."దస్తగిరి మాటలు ఎల్లో మీడియాలో బ్యానర్ ఐటమ్‌లు. మల్లెల బాబ్జీని చంపించింది ఎవరు? పింగళి దశరథరామ్‌ను చంపించింది ఎవరు? శవాల మీద రాజకీయాలు, వెన్నుపోటు రాజకీయాలు, కుట్ర రాజకీయాలు చేసేది బాబే. పచ్చి అబద్ధాలు ప్రచారం చేసి రాజకీయ పబ్బం గడుపుకోవడంలో చంద్రబాబు దిట్ట. దస్తగిరి, సునీల్ యాదవ్‌తో చౌకబారు మాటలు మాట్లాడిస్తున్నది సునీత కాదా? వివేక హత్య అంతి లాభం చంద్రబాబు, టీడీపీకే వివేక హత్య విషయంలో చంద్రబాబుకు ఎంత లాభపడాలో సునీత అంత లాభపడుతున్నారు" అని తెలిపారు. దస్తగిరి, సునీల్ యాదవ్ మీద సునీతకు ఎందుకు ఇంత ప్రేమ అని ప్రశ్నించారు. తండ్రిని హత్య చేసిన వారికి శిక్షపడాలన్న కోరిక సునీత ఉందా? అని అన్నారు.సంపద సృష్టిస్తానని చెప్పి ఇప్పుడు ప్రజలకు చంద్రబాబు అప్పులు పంచుతున్నాడని రాచమల్లు అన్నారు. "డీఎస్సీలో ఉద్యోగాలను అమ్ముకుంటున్నాడు. సూపర్ సిక్స్ సంక్షేమాన్ని ఇళ్లకే పంపుతానని సూపర్‌గా మోసం చేస్తున్నాడు. ఉద్యోగులకు అరచేతిలో వైకుంఠం చూపించి..ఇప్పుడు వాళ్లందర్నీ రోడ్డుకీడ్చాడు. రైతులకు తేనెపూసిన మాటలు చెప్పాడు...ఇప్పుడు రైతులు కరువు కోరల్లో చిక్కి శల్యమవుతున్నాడు.వీటన్నిటినీ డైవర్ట్ చేయడానికి ఏదో ఒక అబద్ధాన్ని తెరమీదకు తెస్తాడ. వాటిలో టీవీ సీరియల్స్‌లా అంతులేని కథలా వివేకా హత్య, లిక్కర్ కేసులు ఆయన తెరమీదకు తెస్తాడు. ఈ రెండు కేసులకు చంద్రబాబు రాజకీయ జీవితం సమాప్తం అయ్యే వరకూ ముగింపు ఉండదు.

## సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాల్సిందే

భానుప్రకాశ్ రెడ్డి ఆరోపణలు గుప్పించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్.. కొత్తగా దేవుళ్లలో పేద, ధనిక నిర్వచనం తీసుకొచ్చారని విమర్శించారు. ధనం మీద ధ్యాస ఉండే వారికి అదే కనిపిస్తుందన్నారు. ధనం కోసం పనిచేసేది కాంగ్రెస్ పార్టీ అని.. ధర్మం, దేశం కోసం పరితపించేది బీజేపీ అని వ్యాఖ్యానించారు.ప్రధాని నరేంద్ర మోదీ ఏ రోజైనా 'హర హర మహాదేవ' అని అన్నాడా అని రేవంత్ అంటున్నారని.. ప్రధాని గెలిచింది సాక్షాత్తు ఈశ్వరుడు ఉన్న ప్రాంతం కాశీ నుంచేనని భానుప్రకాశ్ చెప్పుకొచ్చారు. 'ముఖ్యమంత్రికి మతిభ్రమించిందా' అని ప్రశ్నించారు. సీఎం కుర్చీని కాపాడుకోవడం కోసం సోనియా, రాహుల్ గాంధీ కళ్లలో ఆనందం కోసం రేవంత్ ఇలా మాట్లాడుతున్నారని వ్యాఖ్యానించారు. ఉద్దేశపూర్వకంగా హిందూ దేవుళ్లపై విద్వేష ప్రసంగాలు చేస్తున్న సీఎం.. క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు భానుప్రకాశ్.'భగవంతుడు ఉండేదే లోక కళ్యాణం కోసం' అని చెప్పిన భానుప్రకాశ్.. కేరళం, ఢిల్లీలో రేవంత్ రెడ్డి ఇష్టానుసారంగా మాట్లాడారని మండిపడ్డారు. నోటికి వచ్చినట్టు మాట్లాడడం మంచిది కాదన్నారు. భవిష్యత్తులో ఇలాంటి మాటలు మాట్లాడితే ప్రజలే తరిమికొడతారని హెచ్చరించిన ఆయన.. విద్వేషాలు సృష్టించడం మానుకోవాలని హితవు పలికారు. ఎర్రకోటపై త్రివర్ణ పతాకన్ని ఎగురవేసేది ప్రధాని మోదీ, బీజేపీనే అని స్పష్టం చేశారు. బయటి దేశాలవారు కూడా ప్రధాని మోదీని ఎంతగానో ప్రశంసిస్తున్నారని భానుప్రకాశ్ రెడ్డి పేర్కొన్నారు.

## ఆసియా క్రీడల్లో ఈషా సింగ్‌కు వెండి పతకం.. సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు

ఆసియా క్రీడాల్లో ఈరోజు(సోమవారం) జరిగిన ఫైనల్ పోరులో టై బ్రేకర్‌లో చైనా షూటర్ జియావో చేతిలో ఈషా సింగ్ ఓడిపోయింది. స్వర్ణం కోసం చివరి వరకు పోరాడిన ఈషా.. టై బ్రేకర్‌లో మాత్రం 2-3 తేడాతో పరాజయం పాలై.. రజత పతకాన్ని సొంతం చేసుకుంది. ఫైనల్లో మొత్తం ఆరు షూటాఫ్‌లను ఈషా సింగ్ ఎదుర్కొంది. ఇందులో నాలుగు సిల్వర్, బ్రాంజ్ కోసం జరిగిన పోరు కాగా.. మరో రెండు షూటాఫ్‌లు స్వర్ణం కోసం జరిగాయి. అయితే ఒక్క షాట్ తేడాతో స్వర్ణాన్ని చేజార్చుకున్న ఈషా సింగ్.. వెండి పతకంతో సరిపెట్టుకుంది.మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ విగ్రహావిష్కరణపై ప్రముఖ జర్నలిస్ట్ రాజ్‌దీప్ సర్దేశాయి, సీఎం రేవంత్‌రెడ్డి మధ్యన ఎక్స్‌లో ట్వీట్-రీట్వీట్‌లు సాగాయి. శనివారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి మన్మోహన్ విగ్రహాన్ని ఆవిష్కరించిన విషయం తెలిసిందే. ఆ విషయాన్ని రాజ్‌దీప్ సర్దేశాయి ఎక్స్‌లో పేర్కొంటూ.. మన్మోహన్ జయంతి సందర్భంగా ఆయన్ను గుర్తించడం సంతోషమేనని, అయినప్పటికీ ఆయన పేరుతో యూనివర్సిటీ లేదా కళాశాల ప్రారంభిస్తే బాగుండేదని అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ.. సీఎం రేవంత్ ఎక్స్ ఖాతాకు ట్యాగ్ చేశారు.దీనిపై సీఎం స్పందిస్తూ.. తాము ఇప్పటికే రాష్ట్రంలో 2025 డిసెంబరు 2న డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని కొత్తగూడెంలో ప్రారంభించామని తెలిపారు. ఎర్త్ సైన్స్, మైనింగ్, పర్యావరణ రంగంలో విద్యార్థులకు యూజీ, పీజీ కోర్సులు అందించే దేశంలోనే తొలి యూనివర్సిటీ ఇదేనని పేర్కొన్నారు. మీరు ఈ సారి తెలంగాణకు వచ్చినప్పుడు ఈ యూనివర్సిటీని సందర్శించాలని ఆహ్వానిస్తూ.. రాజ్‌దీప్ ట్వీట్‌కు సీఎం రేవంత్ రీ ట్వీట్ చేశారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనకు బయలుదేరి వెళ్లారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఇవాళ ఉదయం ఆయన పయనమయ్యారు. ఇవాళ, రేపు రెండు రోజుల పాటు సాగనున్న ఈ పర్యటనలో ఆయన రాజకీయ, పరిపాలనా సంబంధిత కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు తెలుస్తోంది. ఢిల్లీలో ఇవాళ సాయంత్రం 5:30 గంటలకు అసోంకు చెందిన ఓ టీవీ, పత్రికా సంస్థ నిర్వహించే కాంక్లేవ్ కార్యక్రమంలో సీఎం పాల్గొననున్నారు. అనంతరం రేపు ప్రతిష్టాత్మకంగా జరగనున్న కాంగ్రెస్ పార్టీ అత్యున్నత నిర్ణయాధికార కమిటీ జఔజ సమావేశంలో పాల్గొననున్నారు. కేంద్ర ఎన్నికల కమిషన్ పని తీరు, ా×= పై వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో ఈ సీడబ్ల్యూ సీ సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకుంది. ఈసీ పని తీరుపై వెల్లువెత్తుతున్న అభ్యంతరాలపై ఈ సమావేశంలో కూలంకషంగా చర్చించనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. సీఈసీ విషయంలో పార్టీ అనుసరించాల్సిన వ్యూహంతో పాటు ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, రాబోయే ఎన్నికలు తదితర అంశాలపై ఈ సమావేశంలో పార్టీ చర్చించి నిర్ణయాలు తీసుకోనున్నట్లు తెలుస్తోంది.

పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టులపై ఉత్కంఠ:

ఈ పర్యటనలో భాగంగా ఏఐసీసీ పెద్దలతోనూ రేవంత్ రెడ్డి భేటీ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ భేటీలో టీ కాంగ్రెస్?లో తాజా పరిణామాలు, ప్రభుత్వ పనితీరు, అమలు అవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పార్టీ పెద్దలతో చర్చించనున్నట్లు తెలుస్తోంది. అయితే నామినేటెడ్ పదవుల భర్తీ, మంత్రి వర్గ విస్తరణ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థుల ఖరారు విషయంలో పార్టీ పెద్దలతో చర్చించే చాన్స్ ఉందని తెలుస్తోంది. సీఎం హస్తిన పర్యటన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలోని ఆశావహుల్లో ఉత్కంఠ నెలకొంది.

పలువురు మంత్రులతో భేటీ!:

కేవలం రాజకీయ వ్యవహారాలకే పరిమితం కాకుండా రాష్ట్ర సంక్షేమం, అభివృద్ధికి సంబంధించిన అంశాలపై కూడా సీఎం ఈ టూర్?లో దృష్టి సారించనున్నారు. పలువురు కేంద్ర మంత్రులతో భేటీ అయి పెండింగ్ నిధులు, విభజన హామీలు, ఆయా ప్రాజెక్టులకు అనుమతులపై చర్చించే అవకాశం ఉందని తెలుస్తోంది.తనకు ప్రకటించిన ఆర్యదాన్ ముహమ్మద్--2026 ఉత్తమ ప్రజా సేవకుడు పురస్కారాని స్వీకరించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కేరళం వెళ్లారు. నీలంబూర్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేత, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ చేతుల మీదుగా రేవంత్‌రెడ్డి ఈ పురస్కారాని స్వీకరించారు. రైతులు, వెనుకబడిన వర్గాలు, సామాన్య ప్రజల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం చేపడుతున కార్యక్రమాలతోపాటు రేవంత్‌రెడ్డి నాయకత్వం, ప్రజాస్వామ్య విలువలపై ఆయన నిబద్ధతకు గుర్తింపుగా ఈ పురస్కారాని ప్రదానం చేశారు. అవార్డు కింద రూ. లక్ష నగదు, ప్రశంసాపత్రం, జ్ఞాపిక అందించారు. ఈ పురస్కారం అందుకున అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ఆర్యదాన్ ముహమ్మద్ సేవలను స్మరించుకునారు. ఐదు దశాబ్దాలకుపైగా కాంగ్రెస్ కోసం పనిచేసిన ఆర్యదాన్ ముహమ్మద్ కేరళం రాజకీయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకునారని చెప్పారు.

## ఉద్యోగులకు నిరంతర నైపుణ్య శిక్షణ ఇవ్వాలి

నిలబెట్టుకుందని తెలిపారు. మిత్రులు పవన్ కల్యాణ్, మోదీతో కలిసి కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. నేడు అభివృద్ధి, సంక్షేమంలో జెట్ స్పీడుతో ముందుకు సాగుతున్నామన్నారు. విశాఖ, మంగళగిరి, నేడు విజయవాడలో ఇన్ని వేల మందికి పట్టాలు ఇవ్వడం జీవితంలో మరచిపోనని అన్నారు. అరవై వేల మందికి పట్టాలు ఇచ్చామన్నారు. రిజిస్ట్రేషన్ విలువ రూ.19 వేల కోట్లు కాగా.. మార్కెట్ విలువ రూ.52 వేల కోట్లని వెల్లడించారు.

అందుకే పేదలకు పట్టాభిషేకమని పేరు పెట్టాం..

130 చ.గ లు యావరేజ్‌ను ఇచ్చామని, సరాసరి కోటి నుంచి రెండు కోట్ల ఆస్తిని అప్పగించామని సీఎం తెలిపారు. అందుకే పేదలకు పట్టాభిషేకమని పేరు పెట్టినట్లు పేర్కొన్నారు. యాభై, అరవై ఏళ్ల కలను సాకారం చేశామన్నారు. నిన్నటి వరకు ఆస్తి ఉన్నప్పటికీ దానిని ఉపయోగించే పరిస్థితి లేదని.. ఇప్పుడు పిల్లలకు మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. పేదల సంతోషమే నిజమైన అభివృద్ధి అని చెప్పుకొచ్చారు. 'ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా ఉన్న వారికి పట్టాలు ఇచ్చాం.. ఇందుకు కృషి చేసిన మీ ఎమ్మెల్యేలు, అధికారులకు మీరు కృతజ్ఞత చెప్పాలి. ఎన్నికలలో మేము సుపరిపాలన అందిస్తామని చెప్పాం. మీ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చాం' అని అన్నారు.

అమ్ముకోవద్దు.. కాపాడుకోండి

ఐదేళ్ల విధ్వంసకర పాలన నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించామని ముఖ్యమంత్రి అన్నారు. కూడు, గూడు, గుడ్డ పేదలకు ఇవ్వాలని అన్న ఎన్టీఆర్ మొదలు పెట్టారని.. అదే విధానాన్ని తాము అమలు చేసి పేదల గుండెలో ఆనందాన్ని నింపామని చెప్పారు. అబ్జక్షన్ లేని భూములను పేదలకు ఇవ్వాలని నిర్ణయించి అమలు చేశామన్నారు. 'ఇది వారసత్వ హక్కు.. మీరు అమ్ముకోవద్దు.. కాపాడుకోండి' అని సూచించారు. పేదలు శాశ్వత నివాసం ఏర్పాటు చేసుకుని ఆనందంగా జీవించాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానం ద్వారా సేవలను సులభతరం చేశామని చెప్పారు. రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో ఇటువంటి ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

రాజముద్రతో మీ ఆస్తులు మీకిచ్చాం..

2019-24 మధ్య ప్రభుత్వమే భూవివాదాలను ప్రోత్సహించిందని చంద్రబాబు విమర్శించారు. ప్రజల ఆస్తులపై వారి ఫొటోలు పెట్టుకున్నారని వైసీపీపై మండిపడ్డారు. 'కూటమి ప్రభుత్వంలో నా ఫొటో లేదు, నా మిత్రుడు పవన్ కల్యాణ్ ఫొటో లేదు. కేవలం ప్రభుత్వం రాజముద్రతో మీ ఆస్తులు మీకు ఇచ్చాం' అని వెల్లడించారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్ ద్వారా ఆస్తులు కొల్లగొట్టాలని చూశారని ఆరోపించారు. కీలుబొమ్మల్లాగా ప్రజలను ఆడించాలని చూస్తే ప్రజలు వారికి బుద్ధి చెప్పారన్నారు. తాము ఆ ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను రద్దు చేశామని.. పేదల ఆస్తులకు భద్రత, భరోసా కల్పించామని చెప్పారు. రూపాయి కూడా లేకుండా ఉచిత రిజిస్ట్రేషన్ చేయించామని తెలిపారు.

వేగంగా అభివృద్ధి పనులు..

రాష్ట్రంలో అభివృద్ధి పనులు వేగవంతం చేశామని సీఎం తెలిపారు. అన్ని రహదారుల నిర్మాణం చేశామని, ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నామని అన్నారు. పోలవరం లెఫ్ట్ కెనాల్ ద్వారా ఉత్తరాంధ్రకు నీరు ఇచ్చామని.. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా చేస్తున్నామని చెప్పారు. వైసీపీ గొడ్డలి పార్టీ పట్టిసీమకు అడ్డుపడితే... తాము కట్టి చూపామన్నారు. ప్రకాశం బ్యారేజీ వద్దకు 490 టీఎంసీల నీరు గోదావరి నుంచి మళ్లించామన్నారు. ఈ ఏడాది వర్షాలు లేవని.. పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు సాగు, తాగు నీరు ఇచ్చామని తెలిపారు. 14 వందల టీఎంసీల గోదావరి నీరు సముద్రంలోకి వెళుతున్నాయని, వంద టీఎంసీల నీరు తెస్తే ఈ ప్రాంతం సస్యశ్యామలంగా మారుతుందని అన్నారు.

ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు

'మీకు హామీ ఇస్తున్నా.. పోలవరం పూర్తి చేస్తాం... నీటిని కృష్ణా డెల్టా, రాయలసీమకు మళ్లిస్తాం. కొంతమంది స్వార్థపరులు వారు బాగుంటే చాలు అనుకుంటారు. మేము అందరూ బాగుండాలని, ఆనందంగా ఉండాలని కోరుకుంటాం. గోదావరి, కావేరి నదుల అనుసంధానం జరిగితే దక్షిణ రాష్ట్రాలకు నీటి కొరత ఉండదు. భవిష్యత్తులో 36 ప్రాజెక్టులను పూర్తి చేస్తాం. కృష్ణా పుష్కరాల సమయానికి గోదావరి, కృష్ణా నీరు పుష్కలంగా మనకి వస్తాయి. అభివృద్ధి, సంక్షేమం ఈ ప్రభుత్వానికి రెండు కళ్లు. పేదలకు ఆదాయ మార్గాలు చూపి జీవన ప్రమాణాలు పెంచాలి. రేపు ఉదయం ఆరు గంటలకే గుడ్ మార్నింగ్ చెప్పి పెన్షన్ అందిస్తాం. ఉద్యోగులకు ఆలస్యం అయినా.. పెన్షన్‌దారులకు ఆలస్యం చేయకుండా అందిస్తున్నాం. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం పెరిగింది. భవిష్యత్తులో ఏసీ బస్సులే కొంటాం.. పేదలు అందులోనే ప్రయాణం చేయాలి' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.ప్రభుత్వ ఉద్యోగులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ నిరంతరం కొనసాగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఉద్యోగులకు అవసరమైన నైపుణ్యాలు పెంచేందుకు ఐఐటీ, ఐఐఎంలతో శిక్షణ ఇప్పించే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అమరావతిలోని క్యాంప్ కార్యాలయంలో బుధవారం వివిధ శాఖలు అందిస్తున్న సేవలపై ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ఉద్యోగుల నైపుణ్య శిక్షణ, అన్న క్యాంటీన్లు, పట్టణాల్లో తాగునీటి సరఫరా, సంక్షేమ హాస్టళ్లలో వసతులపై చర్చించారు.కెపాసిటీ బిల్డింగ్, నైపుణ్య శిక్షణలో దక్షిణాది రాష్ట్రాల్లో ఏపీ అగ్రస్థానంలో ఉందని చంద్రబాబు చెప్పారు. ఐగాట్ కర్మయోగి ద్వారా ఉద్యోగులకు వివిధ కోర్సుల్లో శిక్షణ ఇచ్చామని తెలిపారు. రియల్‌టైమ్‌లో పనిచేసేలా ఉద్యోగులు నైపుణ్యాలు పెంచుకోవాలని సూచించారు.

## రైతు బజార్లలో కిలో ఉల్లి రూ.35.. ఒక్కో కార్డుదారుడికి 2 కిలోల పంపిణీ

మంత్రి ప్రారంభించారు. ఒక్కో రేషన్ కార్డుదారుడికి రెండు కిలోల చొప్పున ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు.కూటమి ప్రభుత్వంలో ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి నాదెండ్ల ఉద్ఘాటించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పరిణామాలతో ధరలు పెరుగుతున్నాయని వివరించారు. ప్రజలపై భారం పడకుండా సబ్సిడీపై అందిస్తున్నామని చెప్పుకొచ్చారు. ధరల స్థిరీకరణకు నిధిని ఏర్పాటు చేసి, ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తున్నామని తెలిపారు. బియ్యం, ఉల్లి, పప్పులు సబ్సిడీపై అందించేలా ఏర్పాట్లు చేశామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.ఉల్లి ధరల పెరుగుదల నేపథ్యంలో కిలో రూ.35 చొప్పున రైతుబజార్లలో బుధవారం నుంచి విక్రయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆధార్‌కార్డు లేదా రేషన్‌కార్డు ఆధారంగా ఒక్కో కుటుంబానికి, నెలకు రెండు కిలోల చొప్పున సరఫరా చేయనున్నారు. తొలి విడతగా విజయవాడలోని అన్ని రైతుబజార్లలో రాయితీ ధరకు ఉల్లిపాయల్ని విక్రయించనున్నారు. ఈ విషయాన్ని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, పౌరసఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మంగళవారం తెలిపారు. 'రాష్ట్రంలో ఉల్లి ధరల పెరుగుదలతో ప్రజలపై ఆర్థిక భారం తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ధరల స్థిరీకరణ చర్యలు చేపట్టింది. నిత్యావసర సరుకుల ధరల పెరుగుదల వల్ల సామాన్య ప్రజలపై అదనపు భారం పడకుండా ప్రభుత్వం ఎప్పటికప్పుడు మార్కెట్‌ను సమీక్షిస్తోంది. ఉల్లిధరల విషయంలోనూ ప్రజలకు ఉపశమనం కల్పించే ఉద్దేశంతో రాయితీ ధరకు సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రజల డిమాండ్‌ను బట్టి రాష్ట్రవ్యాప్తంగా అన్ని రైతుబజార్లలో రాయితీ ఉల్లిని అందుబాటులోకి తెస్తాం' అని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మంగళగిరి ప్రజలు 92వేల మెజారిటీ ఇచ్చారని అన్నారు. బాధ్యత పెరిగిందని అహర్నిశలు తన ఆలోచన మంగళగిరి ప్రజల గురించేనని చెప్పారు. 2019 ఎన్నికల ప్రచారంలో ఇంటిపట్టాల సమస్య ఉందని తనకు నాయకులు చెప్పారని సమస్య తనకు అర్థమైందని అన్నారు. గడపగడప తిరిగినప్పుడు ప్రజలకు హామీ ఇచ్చానని చెప్పారు. సొంత ఇల్లు అనేది ఎమోషన్ అని కష్టపడి ఇల్లు కట్టుకుంటే ఎవరో వచ్చి ఇది మీ ఇల్లు కాదని బయపెడతారని అన్నారు. దానికి ఫుల్ స్టాప్ పెట్టేందుకే తాను వచ్చానన్నారు.మూడో విడత కింద సుమారు 400 పట్టాలు శాశ్వత హక్కు ఎన్డీఏ ప్రభుత్వం కల్పిస్తుందని చెప్పారు. ఆంధ్రరాష్ట్ర ప్రజలు చాలా అదృష్టవంతులని, మంగళగిరిలో పట్టాల సమస్య ఉందని సీఎం దృష్టికి తీసుకువెళ్లానని, రెవెన్యూ మంత్రితో మాట్లాడానని చెప్పారు. కేబినెట్ మీటింగ్ లో సీఎం ఒక్కటే మాట చెప్పారని, ఇది కేవలం మంగళగిరిలో ఉన్న సమస్య కాదని రాష్ట్రమంతటా శాశ్వత భూహక్కు కల్పించాని చెప్పారన్నారు. మంగళగిరిలో వేసిన పునాది రాష్ట్రవ్యాప్తంగా వెళుతోందన్నారు. ఇటీవలే విశాఖలో పట్టాలిచ్చారని, త్వరలో విజయవాడలో ప్రజా ప్రభుత్వం పట్టాలు ఇవ్వబోతుందని చెప్పారు.రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఎన్నికల సమయంలో ఇచ్చిన మరో హామీని నెరవేర్చే దిశగా ముందుకు సాగుతున్నారు. 'మన ఇల్లు-మన లోకేశ్' కార్యక్రమంలో భాగంగా తాడేపల్లి మండలం కుంచనపల్లిలో 372 మంది లబ్ధిదారులకు ఆయన ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. శ్రీ శ్రీనివాస కన్వెన్షన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో, ప్రభుత్వ భూముల్లో చాలాకాలంగా నివసిస్తున్న పేదలకు శాశ్వత హక్కు పత్రాలను అందజేశారు.

## అవసరమైన న్యాయ సహాయం పార్టీ నుంచి అందిస్తాం

వైఎస్ జగన్ దృష్టికి తీసుకువచ్చారు రైతులు. 1952 నుంచి ఆ భూములను సాగు చేసుకుంటున్న రైతులమైన తమను పక్కనపెట్టి, స్థానిక టీడీపీ నాయకులు, రెవెన్యూ అధికారులు కుమ్మక్కై టీడీపీ నాయకులు, వారి బినామీల పేర్లతో అనధికారికంగా పట్టాదారు పాసు పుస్తకాలు జారీ చేశారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఏళ్ల తరబడి భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న తమ హక్కులను కాదని, రాజకీయ ప్రాబల్యంతో భూములను ఇతరుల పేర్లకు మార్చి వారి పేరుతో పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ చేశారని వైఎస్ జగన్‌కు ఫిర్యాదు చేశారు సదురు రైతులు.లంక భూముల వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. తమకు న్యాయం జరిగే వరకు వైఎస్సార్‌సీపీ అండగా నిలవాలని వైఎస్ జగన్‌ను కోరారు రైతులు.రైతుల సమస్యలను, వారి ఆవేదనను విన్న వైఎస్ జగన్.. వారికి అవసరమైన న్యాయం సహాయం పార్టీ తరఫున అందిస్తామని భరోసా ఇచ్చారు. బాధిత రైతులకు వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్‌ను కృష్ణా జిల్లా పామర్రు నియోజకవర్గం, పమిడిముక్కల మండలం లంకపల్లి గ్రామానికి చెందిన రైతులు కలిశారుతమ గ్రామ పరిధిలోని సుమారు 600 ఎకరాల లంక భూములకు సంబంధించి తీవ్ర అవకతవకలు చోటుచేసుకున్నాయని రైతులు శ్రీ వైయస్ జగన్ దృష్టికి తీసుకువచ్చారు.1952 నుంచి ఆ భూములను సాగు చేసుకుంటున్న రైతులమైన తమను పక్కనపెట్టి, స్థానిక టీడీపీ నాయకులు, రెవెన్యూ అధికారులు కుమ్మక్కై టీడీపీ నాయకులు, వారి బినామీల పేర్లతో అనధికారికంగా పట్టాదారు పాసు పుస్తకాలు జారీ చేశారని రైతులు తమ ఆవేదన చెప్పారు.ఏళ్ల తరబడి భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న తమ హక్కులను కాదని, రాజకీయ ప్రాబల్యంతో భూములను ఇతరుల పేర్లకు మార్చి వారి పేరుతో పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ చేశారని, ఈ తతంగం అంతా పమిడిముక్కల తహశీల్దార్ కె.నవీన్ కుమార్ నడిపించారన్న రైతులులంక భూముల వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని, తమకు న్యాయం జరిగే వరకు వైఎస్సార్‌సీపీ అండగా నిలవాలని రైతులు శ్రీ వైయస్ జగన్‌ను కోరారు.రైతుల సమస్యలను, వారి ఆవేదనను సావధానంగా విన్న శ్రీ వైయస్ జగన్, ఈ వ్యవహారంలో వారికి అవసరమైన న్యాయ సహాయం పార్టీ తరఫున అందిస్తామని భరోసా ఇచ్చారు. రైతుల హక్కుల పరిరక్షణ కోసం వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుందని తెలిపారు.పామర్రు మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ ఆధ్వర్యంలో శ్రీ వైయస్ జగన్‌ను కలిసిన వారిలో రైతులు యలమంచిలి గణేష్, ముళ్ళపూడి సోమయ్య, కనుమూరి వెంకటేశ్వరరావు, చొప్పరపు నాగేశ్వరరావు, కొడాలి రాంబాబు తదితరులు ఉన్నారు.ఉద్యోగులు రోడ్డెక్కితే.. అప్పుడు అందులో రెండు డీఏలు ఇస్తానని ప్రకటించి, అరియర్స్ చెల్లింపునకు కూడా వాయిదాలు పెట్టారు. ధర్నా జరగనీయకుండా పెద్ద సంఖ్యలో ఉద్యోగులను అడ్డగోలుగా సస్పెండ్ చేయడం దారుణం కాదా? చంద్రబాబూ.. ఇది ప్రజాస్వామ్యమేనా? రోజురోజుకూ మీ నిరంకుశత్వం పెరిగిపోతోంది? ఉద్యోగులకు వెన్నుపోటు పొడవడమే మీ లక్ష్యం. . ఇవాళ ఏ ఉద్యోగి అయినా రోడ్డెక్కుతున్నారంటే కారణం మేనిఫెస్టోలో మీరు హామీలు ఇచ్చి, తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ ఉద్యోగులందరికీ వెన్నుపోటు పొడవటమే అన్నారు. మీరు అధికారంలోకి వస్తానే ఐఆర్ అన్నారు.

## స్వరాష్ట్ర ఆకాంక్షను బలంగా చాటిచెప్పిన పోరాటం 'సాగరహారం'

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించారు. స్వరాష్ట్ర ఆకాంక్షను బలంగా చాటిచెప్పిన పోరాట రూపం సాగరహారమని అన్నారు. ఆంక్షలను, నిర్బంధాలను, ముళ్లకంచెలను, లాఠీఛార్జీలను, రబ్బర్ బుల్లెట్లను లెక్క చేయకుండా.. ఉమ్మడి పాలకుల కుట్రలను తిప్పికొట్టారని తెలిపారు. ఉద్యమకారులు, తెలంగాణవాదులు ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేసిన చారిత్రక ఘట్టం సెప్టెంబర్ 30, 2012 నాటి సాగరహారమని వెల్లడించారు. సబ్బండ వర్గాలు హుస్సేన్‌సాగర్ తీరాన చేసిన చరిత్రాత్మక సాగరహారానికి 14 ఏళ్లు నిండిన సందర్భంగా తెలంగాణ ప్రజలకు ఉద్యమాభివందనాలు తెలియజేస్తూ ఎక్స్‌లో కేటీఆర్ పోస్ట్ చేశారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం 2012, సెప్టెంబర్ 30న నిర్వహించిన సాగరహారంతో భాగ్యనగరం రణరంగంగా మారింది. తెలంగాణ ఉద్యమ ప్రస్థానంలో మిలియన్ మార్చ్ తర్వాత అంత గొప్పగా జరిగిన నిరసన కార్యక్రమం సాగరహారం. పోలీసుల లాఠీఛార్జ్, బాష్పవాయు ప్రయోగాలను లెక్కచేయకుండా, బారికేడ్లను తొలగించి లక్షలాది మంది తెలంగాణవాదులు సాగరహారానికి తరలివచ్చారు. ఎలాంటి హింసామార్గాన్ని చేపట్టకుండా తెలంగాణవాదులు సాగరహారాన్ని విజయవంతం చేశారు. ఆ తరువాత 2013 జూలై 30న తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించడంతో దశాబ్దాల తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేరిందిసింగరేణి సంస్థను బలో పేతం చేయాల్సిన ప్రభుత్వం, దానిని ఆర్థికంగా నిర్వీర్యం చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖ రాశా రు. 2023--24లో సింగరేణి రూ.4,701 కోట్ల నికర లాభం ఆర్జించగా, 33 శాతం వాటా ప్రకారం రూ.1,551 కోట్లు రావాల్సి ఉన్నా రూ.796 కోట్లు మాత్రమే చెల్లించారన్నారు. 2024--25లో రూ.6,394 కోట్ల లాభాలు వచ్చినా, రూ.819 కోట్లు మాత్రమే బోనస్‌గా చెల్లించారని తెలిపారు. 2023 నుంచి 2025 వరకు కార్మికుల బోనస్‌కు సంబంధించిన బకాయిలు రూ.2,342 కోట్లుగా ఉన్నాయని కేటీఆర్ పేర్కొ న్నారు. వాస్తవ నికర లాభాల ఆధారంగా ఈ ఏడాది సింగరేణి కార్మికులకు 36 శాతానికి పైగా లాభాల వా టా చెల్లించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. పెర్క్‌పై ఆదాయపు పన్ను సమస్యను పరిష్కరించి కార్మికులకు బకాయిలు తిరిగి చెల్లించాలని కోరారు. 2,500 మందికిపైగా కార్మికులకు మూడు నెలల్లోగా మెడికల్ బోర్డు ద్వారా పరీక్షలు నిర్వ హించి అన్‌ఫిట్ అయిన వారి కుటుంబ సభ్యులకు వారసత్వ ఉద్యోగాలు కల్పించాలని కోరారు.

## గాంధీ, శాస్త్రి త్యాగాలు తరతరాలకు ఆదర్శనీయం



మాచర్ల: ఆర్ సి ఇన్చార్జి అక్టోబర్ 2 ; నేటి శుభోదయ :జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను మాచర్ల పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి దేశ సేవ, పోరాటం, త్యాగాలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీ అహింసా మార్గంలో సాగించిన పోరాటం ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. సత్యం, అహింస, శాంతి మార్గాలను గాంధీజీ ప్రజలకు చూపించారని పేర్కొన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన చేసిన సేవలు, ప్రజలను ఏకం చేసిన తీరు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు. అదేవిధంగా మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి దేశానికి అందించిన సేవలు కూడా స్ఫూర్తిదాయకమని తెలిపారు. 'జై జవాన్.. జై కిసాన్' నినాదంతో సైనికులు, రైతుల ప్రాధాన్యతను దేశ ప్రజలకు చాటిచెప్పారని పేర్కొన్నారు. దేశ రక్షణతో పాటు వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత కల్పించిన శాస్త్రి సేవలను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలని అన్నారు. గాంధీ, శాస్త్రి వంటి మహనీయుల జీవితాలు, విలువలు, దేశభక్తి నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు. వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రిలకు ఘనంగా నివాళులర్పించి వారి సేవలను స్మరించుకున్నారు.

## గాంధీ ఆశయాలతో మాచర్ల అభివృద్ధికి కృషి చేయాలి

**శ్రీ యాగంటి.. గాంధీ జయంతి సందర్భంగా నివాళులు**




మాచర్ల: ఆర్ సి ఇన్చార్జ్ అక్టోబర్ 02; నేటి శుభోదయ :జాతిపిత మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింసా మార్గాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని శ్రీ యాగంటి పిలుపునిచ్చారు. గాంధీ జయంతి సందర్భంగా మాచర్ల పట్టణ ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ ఒక వ్యక్తి మాత్రమే కాదని, ఒక శక్తి, ఒక సిద్ధాంతమని పేర్కొన్నారు. సత్యం, అహింస అనే ఆయుధాలతో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో గాంధీ కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యంలో గ్రామాల అభివృద్ధి, పేదల సంక్షేమం, సమాజంలోని చివరి వ్యక్తికి కూడా ప్రభుత్వ సంక్షేమం అందడం ప్రధానమని తెలిపారు.గాంధీ ఆశయాలకు అనుగుణంగా పేదల సంక్షేమం, తెలుగు జాతి అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని అన్నారు. మాచర్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.గాంధీ శుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చారని, ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని మాచర్లను పరిశుభ్రమైన పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. కులమతాలకు అతీతంగా ప్రజలంతా ఐక్యంగా ఉండాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ అనే తేడాలు లేకుండా అందరూ కలిసి అభివృద్ధి కోసం పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.వరికపూడిశెల ప్రాజెక్టు, అమృత్ పథకం, జల్ జీవన్ మిషన్ వంటి కార్యక్రమాలతో మాచర్ల ప్రాంత అభివృద్ధికి కృషి జరుగుతోందని తెలిపారు. గాంధీ కలలు కన్న సమాజ నిర్మాణం కోసం ప్రజలంతా ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.మాచర్లను అభివృద్ధికి ఆదర్శంగా నిలిపేందుకు ప్రజలు తమ వంతు సహకారం అందించాలని శ్రీ యాగంటి కోరారు.

## గాంధీ బాటలో.. స్వచ్ఛ మాచర్ల వైపు!

**సత్యం, అహింసా సిద్ధాంతాలు చిరస్మరణీయం..**

**పరిశుభ్రతలో ప్రజల భాగస్వామ్యం కీలకం: కమిషనర్ డి. వేణు బాబు**



మాచర్ల, అక్టోబర్ 2: ఆర్ సి ఇన్చార్జ్ ; నేటి శుభోదయ :మహాత్మా గాంధీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని పరిశుభ్రమైన మాచర్ల నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మున్సిపల్ కమిషనర్ డి. వేణు బాబు పిలుపునిచ్చారు. గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. కమిషనర్ డి. వేణు బాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి కమిషనర్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ అనుసరించిన సత్యం, అహింసా సిద్ధాంతాలు నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు. ఎలాంటి హింసకు తావులేకుండా అహింసా మార్గంలో స్వాతంత్ర్య ఉద్యమాన్ని ముందుకు నడిపిన మహాత్ముడి సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.గాంధీజీ స్వాతంత్ర్య ఉద్యమంతో పాటు పరిశుభ్రతకు కూడా ఎంతో ప్రాధాన్యం ఇచ్చారని కమిషనర్ తెలిపారు. స్వచ్ఛత అనేది కేవలం ప్రభుత్వ శాఖల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని అన్నారు. ప్రజలు తమ ఇళ్లు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.మాచర్ల పట్టణాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. పట్టణ పారిశుద్ధ్య నిర్వహణ మరింత సమర్థవంతంగా కొనసాగాలంటే ప్రజల సహకారం ఎంతో అవసరమన్నారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందించడం, పరిసరాల్లో చెత్త పేరుకుపోకుండా చూడటం వంటి చర్యలతో స్వచ్ఛతకు ప్రతి ఒక్కరూ తోడ్పడాలని కోరారు.గాంధీజీ ఆశయాలను కేవలం జయంతి రోజున స్మరించుకోవడం కాకుండా వాటిని నిత్యజీవితంలో ఆచరించాలని కమిషనర్ సూచించారు. సత్యం, అహింస, స్వచ్ఛత వంటి విలువలను పాటిస్తూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొని మహాత్మా గాంధీకి ఘనంగా నివాళులర్పించారు. గాంధీజీ ఆశయాల సాధనకు కృషి చేస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.

## ఎంఎల్సి ఎన్నికల్లో (మున్నూరు)కాపులకు అన్యాయం

**: ఆగ్రహించిన పులి శ్రీరాములు**




హైదరాబాద్, ఏలూరు;అక్టోబరు 02, నేటి శుభోదయ ::: తెలంగాణ శాసన మండలి కి రెండు స్థానాలకు జరుగనున్న పట్టభద్రుల ఎంల్సి ఎన్నికల్లో రెండు స్థానాలకు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారిని ఎంపిక చేయటం పట్ల కాపుసంక్షేమ సేవాసంఘ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షులు పులి శ్రీరాములు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక స్థానానికైనా కాపు, బీసి, ఎస్సీ, మైనారటీ వర్గాల వారికి కేటాయించాలని పులి శ్రీరాములు డిమాండ్ చేశారు.

## గాంధీ జయంతి సందర్భంగా మొక్కలు నాటిన సీఆర్‌పీఎఫ్, పోలీస్ అధికారులు



చింతూరు, అక్టోబర్ 2, నేటి శుభోదయ ::: జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని చింతూరులో సీఆర్‌పీఎఫ్ డీ, 42వ బెటాలియన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీఆర్‌పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ సంతోష్ కుమార్ సింగ్, ఇన్‌స్పెక్టర్ సి. అన్బుచెజియన్, చింతూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గోపాలకృష్ణ, ఎస్‌హెచ్‌ఓ సంతోష్ కుమార్, సీఆర్‌పీఎఫ్ జవాన్లు పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా అధికారులు పర్యావరణ పరిరక్షణ, పర్యావరణ సమతుల్యతను కాపాడటం, గ్లోబల్ వార్మింగ్‌ను తగ్గించడం, కాలుష్య నియంత్రణలో చెట్ల ప్రాముఖ్యతను వివరించారు. చెట్లు వాతావరణాన్ని శుద్ధి చేయడంతో పాటు ఆక్సిజన్‌ను అందించి జీవజాల మనుగడకు దోహదపడతాయని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించడాన్ని తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడం, చెట్ల పెంపకాన్ని ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

## గాంధీజీ కన్న స్వరాజ్య స్వప్న సాకారానికి రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్, సేవాభారతి పిలుపు

**- జిల్లా వ్యాప్తంగా పారిశుద్ధ్య కార్మికులకు ఘన సన్మానం**



ఒంగోలు, అక్టోబర్ 2, నేటి శుభోదయ ::: మహాత్మా గాంధీ కలలుగన్న స్వరాజ్యం సిద్ధించాలంటే సమాజంలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులవ్వాలని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ ఎస్ ఎస్ ), సేవాభారతి పిలుపునిచ్చాయి. గాంధీ జయంతి సందర్భంగా ఆర్ఎస్ఎస్, సేవాభారతి కార్యకర్తల ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా వ్యాప్తంగా 100 ప్రాంతాల్లో పారిశుద్ధ్య కార్మికులకు స్వచ్ఛందంగా ఘన సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు.దీనిలో భాగంగా ఒంగోలు నగరంలోని 40 శాఖలలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా జరిపారు. రామ్‌నగర్ 8వ లైన్‌లోని శ్రీ రామాలయంలో నగర సంపర్క ప్రముఖ్ మధు అధ్యక్షతన జరిగిన పారిశుద్ధ్య కార్మికుల సన్మాన సభకు ప్రకాశం-నెల్లూరు జిల్లాల ఆర్ఎస్ఎస్ విభాగ ప్రచారక్ నవీన్ కుమార్ ముఖ్య వక్తగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా సహసేవా ప్రముఖ్ కొణిజేటి వెంకట శేషారావుతో పాటు నగరానికి చెందిన ప్రముఖ వైద్యులు, వ్యాపారవేత్తలు, సంఘసేవకులు పాల్గొని రామ్‌నగర్ ప్రాంత పారిశుద్ధ్య కార్మికులను దుశ్శాలువాలతో సత్కరించి, వారికి పాదపూజ చేశారు. సభలో వక్తలు మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో పారిశుద్ధ్య కార్మికులు సైనికుల్లా శ్రమించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. వారి సేవలు వెలకట్టలేనివని, సమాజం వారి పట్ల ఎల్లప్పుడూ కృతజ్ఞతతో ఉండాలని పేర్కొన్నారు.

## పారిశుద్ధ్య కార్యక్రమంలో పాల్గొన్న సీఆర్పీఎఫ్ అధికారులు



చింతూరు, అక్టోబర్ 2, నేటి శుభోదయ ::: జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని, స్వచ్ఛభారత్ దివస్ సందర్భంగా, చేపట్టిన పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా, చింతూరులోని డి/42 బెటాలియన్ సీఆర్పీఎఫ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ సంతోష్ కుమార్ సింగ్, ఇన్‌స్పెక్టర్ సి. అన్బుచెళియన్, సీఆర్పీఎఫ్ జవాన్లు స్థానిక ప్రజలతో కలిసి పాల్గొన్నారు. చింతూరు మార్కెట్, బస్ స్టాండ్, ప్రభుత్వ ఆసుపత్రి, ఏపీఆర్ పాఠశాల పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టి, పరిసరాలను శుభ్రం చేశారు.ఈ సందర్భంగా, ప్రజారోగ్యాన్ని కాపాడటంలో పరిశుభ్రత కీలక పాత్ర పోషిస్తుందని, ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పించారు. విద్యార్థులు,ప్రజలలో పరిశుభ్రతపై అవగాహన కల్పించడం, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పర్యావరణ పరిశుభ్రతను అలవాటుగా మార్చడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని ఆయన అన్నారు.మహాత్మా గాంధీ కలలు కన్న స్వచ్ఛమైన భారతదేశ నిర్మాణంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## చింతూరు డివిజన్ కేంద్రంగా చింతూరులో ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్ట్ (క్రిమినల్ ) పర్మినెంట్ మొబైల్ కోర్ట్ (సివిల్ ) ఏర్పాటు చేయాలి



చింతూరు, అక్టోబర్ 2, నేటి శుభోదయ ::: విలీన మండలాల న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం చింతూరులో ఏర్పాటు చేసిన సమావేశంలో తీర్మానించడం జరిగింది. ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు, పర్మనెంట్ మొబైల్ కోర్టు ఏర్పాటు కోసం విలీన మండలాల్లో అన్ని రాజకీయ పక్షాల తో, ఆదివాసి సంఘాలతో కూర్చొని మాట్లాడుకుని అని రాజకీయ పక్షాల వాళ్లను ఆదివాసి సంఘాలను భాగస్వాములుగా చేసి కోర్టు సాధించాలని తీర్మానించారు . దీనిలో భాగంగా శనివారం నాడు వి ఆర్ . పురం,కూనవరం మండలాలలో వివిధ పార్టీలతో సమావేశం ఏర్పాటు చేసారు ఆదివారం ఎటపాక చింతూరు మండలంలో వివిధ పార్టీలతో సమావేశం ఏర్పాటు చేయటం ఆ సమావేశం రాజకీయ పక్షాల అభిప్రాయం తీసుకోవటం ఆ అభిప్రాయాలు అన్నిటిని క్రోడీకరిస్తూ సంబంధిత అధికారులు,జిల్లా జెంట్స్ హైకోర్టు ప్యానల్ జెంట్స్ ఆంధ్రప్రదేశ్ న్యాయ శాఖ మినిస్టర్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు వారి నారా చంద్రబాబునాయుడు కు వినతులు ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది . ఈ కార్యక్రమంలో భద్రాచలం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొడాలి శ్రీనివాస్ రావు, పాల్గొని విలీన మండలాల న్యాయవాదుల సంఘానికి మద్దతు తెలుపుతూ పోరాటానికి నా పూర్తి సహకారం ఉంటుందని తెలియజేయడం జరిగిందన్నారు . అలానే రంపచోడవరం బార్ అసోసియేషన్ యొక్క సహకారం కూడా తీసుకొని ఈ ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్లాలని కోరడం జరిగింది . రంపచోడవరం సీనియర్ న్యాయవాది సుక్క సంతోష్ కుమార్ పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో విలీన మండలాల న్యాయవాదుల సంఘం కన్వీనర్: ఇల్లా చిన్నారెడ్డి కో-కన్వీనర్లు ధర్మల లక్ష్మీనారాయణ,ఈసంపల్లి శ్రీనివాసరావు,సీనియర్ నాయకులు ఆవులూరి సత్యనారాయణ, పి నాగరాజ్ మోసం సంజీవరావు,మడివి రవితేజ, సోయం దుర్గ కామేష్, కే. రాంబాబు మల్లికార్జునరావు ప్రతాప్ ప్రవీణ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## డిగ్రీ కాలేజ్ లో మహాత్మ గాంధీ 157వ జయంతి వేడుకలు




చింతూరు, అక్టోబర్ 2, నేటి శుభోదయ ::: చింతూరు లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఘనంగా మహత్మగాంధి జయంతి వేడుకలను చరిత్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎన్.మణి మాల విచ్చేసి విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మహత్మ గాంధీజీ 1869అక్టోబర్ 2వ తేదీన గుజరాత్ రాష్ట్రంలో ఫోర్ బందర్ లోతండ్రి కరంచంద్ గాంధీ తల్లి పుతలీబాయి పుణ్య దంపతులకు జన్మించారన్నారు.మహత్మ గాంధీజీ స్వతంత్రం సాధించడానికి అహింస అనే ఆయుధం తో బ్రిటిష్ వారిని ఈ దేశం నుండి తరలివెళ్లడానికి కృషి చేశారన్నారు. వైస్ ప్రిన్సిపల్ ముల్లి.శేఖర్ మాట్లాడుతూ భారత దేశానికి స్వేచ్ఛ,స్వాతంత్రం తీసుకురావడానికి సహాయ నిరాకరణ ఉద్యమాన్ని సాగించి మహత్ముడుగా కీర్తించబడ్డారనితెలిపారు. కళాశాల ఇంగ్లీష్ అధ్యాపకులు రాకేష్ రాజ్ మాట్లాడుతూ గాంధీజీ భారతదేశ స్వాతంత్ర్య పోరాటం లో అలుపెరుగనిపోరాటం చేసిన మహా మనిషి,జాతి పిత,మహనీయుడనీ తెలిపారు. చరిత్ర అధ్యాపకుడు బి. శ్రీనివాసరావు మాట్లాడుతూ గాంధీజీ 1893 లో దక్షిణాఫ్రికా లో నల్లజాతీయులు భారతీయుల పట్ల అనుసరిస్తున్న వివక్షతను అహింసపోరాటం ద్వారా విజయం సాధించి1915 భారత దేశంలో అహింస పద్ధతిలో స్వాతంత్ర్య పోరాటం ప్రారంభించి 1947 ఆగష్టు 15 స్వాతంత్ర్యం సిద్ధించే వరకు పోరాడిన మహాయోధుడని తెలిపారు.ఈకార్యక్రమంలోకళాశాల విద్యార్థినీ, విద్యార్థులు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ

**మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో**

**టీయూడబ్ల్యూజే హెచ్143 ఆధ్వర్యంలో పోస్ట్ కార్డు ఉద్యమం**



మహబూబాబాద్, అక్టోబర్ 2, నేటి శుభోదయ ::: అక్టోబర్ 2 సందర్భంగా మహాత్ముడికి సమస్యలపై టియుడబ్లూజే హెచ్ 143 ఆధ్వర్యంలో విన్నవించారు. అక్రిడేషన్ కార్డు కలిగిన జర్నలిస్టులందరికీ ప్రభుత్వ ఉద్యోగులకు అందిస్తున్న హెల్త్ కార్డు తరహాలో క్యాష్ లెస్ హెల్త్ కార్డులను మంజూరు చేయాలని, అదే విధంగా ఇతర న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని టి డ బ ల్యూ జె హె చ్ 1 4 3 ఆధ్వర్యంలో శుక్రవారం గాంధీ మహాత్ముని విగ్రహం వద్ద ఉత్తరాల ఉద్యమాన్ని ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా ఎనిమిది రోజులపాటు నిరసన కార్యక్రమాలు చేపట్టాలని యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ , ప్రధాన కార్యదర్శి ఆస్కానీ సాగర్ పిలుపు మేరకు జిల్లా కేంద్ర కేంద్రంలో ఉన్న గాంధీజీ విగ్రహం వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. జర్నలిస్టులందరికీ ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చినట్లుగానే హెల్త్ కార్డులు ఇవ్వాలని నినాదాలు చేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డికి పోస్ట్ కార్డుల ద్వారా తెలియజేసే విధంగా ఉద్యమాన్ని టిడబ్ల్యూజే జాతీయ కమిటీ సభ్యులు తీగల కృష్ణారెడ్డి ,జిల్లా కన్వీనర్ మద్దినేని గుట్టయ్య లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియా , ఫోటోగ్రాఫర్ లు జర్నలిస్టులు పాల్గొన్నారు. పాల్గొన్న వారిలో భిక్షం, కరుణాకర్, ,సురేష్, వెంకటేశ్వర్లు, సుభాన్ ,యాకన్న, విజయ్ చక్రధర్, సుబ్రహ్మణ్యం ,పవన్ కుమార్ , శ్రవణ్ , నరే నరేష్ ,కుమార్, అజయ్ కుమార్, శ్రీధర్, అన్వేష్ యాదవ్, తీగల కృష్ణారెడ్డి, ఎం గుట్టయ్య, కూన శ్రీను, రవిచంద్ర, యాదగిరి, ఆసాల సత్యనారాయణ విజయ్ భాస్కర్, నరేష్, మహేష్ , లక్ష్మాలాల్ , సిహెచ్ వీరేష్, ఊకె సురేష్, టీ. రవి నాయక్, కొమరయ్య, తేజావత్ శ్రీను జి సూర్యనారాయణ, బి శ్రీధర్, ఎం నారాయణరాజు, విక్రమ్ కుమార్, ఎం మహేష్, పసిలేటి వెంకటేశ్వర్లు, మురళి సీతారాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల భద్రత కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలి

**- టీయూడబ్ల్యూజే (ఐజెయు) ఆద్వర్యం లో జర్నలిస్ట్ ల నిరసన కార్యక్రమం**




భద్రాచలం, అక్టోబర్ 02, నేటి శుభోదయ :: జర్నలిస్టులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారానికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐ జె యు ) యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం జర్నలిస్టులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పలు డిమాండ్ లతో కూడిన వినతి పత్రం అందజేశారు. భద్రాచలం డివిజన్, పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్ నుండి మార్కెట్ సెంటర్ లోని గాంధీజీ విగ్రహం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు బి.వి. రమణ రెడ్డి, జిలా ఆర్గనైజింగ్ కార్యదర్శి సోముల గిరి ప్రసాద్, పట్టణ అధ్యక్షులు విజ్జిగిరి రాజా కిరణ్ మాట్లాడుతూ జర్నలిస్టులకు రక్షణ కల్పించడానికి ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేసారు. మీడియా కమీషన్ ఏర్పాటు చేయాలని, రద్దు చేయబడిన వర్కింగ్ జర్నలిస్టు చట్టాల క్రింద చట్టబద్ధమైన హక్కులను పున:రుద్ధ రించాలని, కొత్త వేతన మండలి ఏర్పాటు చేయాలని, జర్నలిస్టులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, జర్నలిస్టులకు పక్క గృహాలు ఏర్పాటు చేయాలనీ కోరారు. జర్నలిస్టుల పిల్లలకు పాఠశాల ఫీజులో 50 శాతం రాయితీ కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం జీవో తీసుకురావాలని కోరారు. జర్నలిస్టులపై దాడులకు పాల్పడిన వారిని వెంటనే శిక్షించే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జె పట్టణ కోశాధికారి నాయుడు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులు ప్రభుదాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణ, ఎండి మదార్, నియోజకవర్గ కమిటీ కోశాధికారి రాము, ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ కమిటీ కార్యదర్శి జయరాం కోశాధికారి బి బాల కిరణ్, యూనియన్ సీనియర్ నాయకులు జ్ఞానేందర్, సోమ రౌతు శ్రీనివాసరావు, జక్కిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పిల్లి రాజు, ప్రేమ్ కుమార్, దిలీప్ కుమార్, బాబు నాయుడు, జగన్ ప్రదీప్, మున్నా, వెంకట్ దుమ్ముగూడెం , చర్ల మండలాలు కు చెందిన జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో గాంధీ జయంతి సందర్బంగా ఘన నివాళి




భద్రాచలం, అక్టోబర్ 02, నేటి శుభోదయ ::: భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్)లో గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అసోసియేట్ ప్రొఫెసర్ కపిల భారతి మాట్లాడుతూ మహాత్మా గాంధీజీ దేశ స్వాతంత్ర్యం కోసం సత్యం, అహింస, సత్యాగ్రహం ద్వారా స్వాతంత్ర్య సాధన చేశారని తెలిపారు.గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి, సోదరభావం వంటి విలువలు నేటి సమాజానికి ఎంతో అవసరమని ఆమె పేర్కొన్నారు. విద్యార్థులు గాంధీజీ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. గాంధీజీ ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారా సమాజంలో శాంతి, సామరస్యాన్ని పెంపొందించవచ్చని ఆమె తెలిపారు.కార్యక్రమంలో పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ ఏ. శ్రీను, పీడీ ఇన్‌చార్జి డాక్టర్ ఎం. కిరణ్ కుమార్, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధం గా గ్రామసభ
## ముందస్తు సమాచారం, డప్పు చాటింపు లేకుండానే




భద్రాచలం, అక్టోబర్ 2, నేటి శుభోదయ ::: గ్రామ పంచాయతీ ప్రజాస్వామ్యానికి మూలస్తంభమైన 'గ్రామసభ' ను కొందరు అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పక్కా ప్రణాళికతో అపహాస్యం చేశారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. గ్రామపంచాయతీలో గ్రామసభ నిర్వహించాలి అంటే, పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం ఏడు రోజుల ముందే విస్తృత ప్రచారం కల్పించి, ప్రజలందరి సమక్షంలో పారదర్శకంగా జరగాల్సిన సభను, అసలు గ్రామస్తులకే సమాచారం లేకుండా దొడ్డిదారిన ముగించేయడంపై తీవ్రస్థాయిలో నిరసన వ్యక్తమవుతోంది. పంచాయతీ కార్యాలయ నోటీస్ బోర్డు, ప్రధాన కూడళ్లలో ఎజెండా వివరాలు పొందుపరచడం అటుంచి, కనీసం డప్పు చాటింపు కూడా వేయించకుండా ఇంత నిరంకుశంగా ఎలా వ్యవహరిస్తారని స్థానికులు మండిపడుతున్నారు. నిబంధనల ప్రకారం కోరం ఉండాలనే ఏకైక కారణంతో, తమకు అనుకూలమైన కొద్దిమంది వ్యక్తులను మాత్రమే ముందుగానే పిలిపించి కూర్చోబెట్టుకున్నారు. సంఖ్యాబలం (కోరం) ఉందని కాగితాలపై రికార్డు సృష్టించి, అంతా సవ్యంగా జరిగిపోయినట్లు మభ్యపెట్టడం పచ్చి మోసమని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భద్రాచలం గ్రామపంచాయతీ ప్రజలకు, మీడియా కు సమాచారం లేకుండానే నిర్వహణ జరుగుతుంది. ప్రజలందరికీ భాగస్వామ్యం కల్పించకుండా, కేవలం అనుకూల వర్గంతో కోరం చూపించి నడిపే ఇలాంటి సభలకు నైతిక, చట్టబద్ధత ఎక్కడుంటుందని స్థానికులు నిలదీస్తున్నారు. అర్హులను తొక్కిపెట్టి తమ తొత్తులకే పథకాలు కట్టబెట్టే కుట్రతోనే ఎజెండాను ఊరందరి ముందుకు తీసుకురాలేదని విమర్శిస్తున్నారు. విధుల పట్ల పక్షపాతం ప్రదర్శించి, ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేసిన సంబంధిత బాధ్యులపై తక్షణమే శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు స్పందించి, ఈ తూతూమంత్రపు సభను వెంటనే రద్దు చేసి, గ్రామంలో ముందస్తు సమాచారమిచ్చి పూర్తి పారదర్శకంగా తిరిగి గ్రామసభ నిర్వహించాలని కోరుతున్నారు. - మీడియాకు కూడా సమాచారం అందించలేదు శుక్రవారం భద్రాచలం పట్టణంలో నిర్వహించిన గ్రామపంచాయతీ గ్రామసభ నిర్వహిస్తున్నట్లు అధికారులు మీడియాకు కనీసం సమాచారం కూడా అందించలేదు. ఇంత హడావుడిగా, రహస్యంగా గ్రామసభ నిర్వహించాల్సిన అవసరం ఏమొచ్చిందనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. కొందరు నాయకులు గురువారం రాత్రి నుండి శుక్రవారం ఉదయం వరకు వార్డు సభ్యులను కలిసి రహస్యంగా మాట్లాడినట్టుగా చర్చ జరుగుతుంది. జిల్లా కలెక్టర్ శుక్రవారం జరిగిన గ్రామసభ పై పూర్తి విచారణ చేసి, ప్రజల మద్దతు లేని గ్రామ సభ తీర్మానాలు రద్దుచేసి, ప్రజలను భాగస్వాములను చేసి గ్రామసభ నిర్వహించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## రాయలసీమను రతనాల సీమగా మార్చడమే చంద్రబాబు లక్ష్యం

**26 వేల కోట్లతో సాగినీటి ప్రాజెక్టులు పూర్తి చేయడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం**

**రాష్ట్ర వీరశైవ లింగాయత్, లింగ బలిజ వెల్ఫేర్ డెవలప్మెంట్ చైర్ పర్సన్ తుల్జాపూర్ స్వప్న**




అనంత పురం బ్యూరో అక్టోబర్02 నేటి శుభోదయ: 26 వేల కోట్లతో సాగునీటి ప్రాజెక్టులను ఈరోజు అక్టోబర్ 2 మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మదనపల్లిలో లక్ష కోట్లతో హార్టికల్చర్ హబ్ గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్ర మంత్రి నిర్మలాసీతారాం, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా ప్రారంభించారు.రాళ్ల సీమ గా ఉన్న రాయలసీమను రతనాల సీమగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాయలసీమ రతనాల సీమగా సస్యశ్యామలం కాబోతోందని రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ వెల్ఫేర్ అండ్ కార్పొరేషన్ చైర్మన్ తుల్జాపూర్ స్వప్న స్పష్టం చేశారు.ఇప్పటికే రాయలసీమలో 26 వేల కోట్లతో సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తోంది .రానున్న రెండున్నర సంవత్సరంలో రాయలసీమ దేశంలోనే అతి పెద్ద వ్యవసాయ క్షేత్రంగా మారబోతోందని తెలియజేస్తున్నాము. హార్టికల్చర్ హబ్ ప్రాజెక్ట్ లో భాగంగా 13 జిల్లాల పరిధిలోని 21 క్లస్టర్లలో వినూత్న పంటల సాగును ప్రారంభిస్తుంది మన కూటమి ప్రభుత్వం అని పేర్కొన్నారు.14.41 లక్షల హెక్టారుకు ఉద్యానవన సాగు విస్తీర్ణం పెరుగుతోంది అతి తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి పెంచేలా మైక్రో ఇరిగేషన్కు మరింత పెద్దపీట వేస్తోంది కూటమి ప్రభుత్వం తెలిపారు.సాగునీటి రంగానికి 26 వేల కోట్లను వెచ్చిస్తోంది కూటమి ప్రభుత్వం ఈ నిధులతో రాయలసీమలోని 52 సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తున్నారు.రానున్న రెండున్నర సంవత్సరాలలో రాయలసీమ దేశంలోని అతి పెద్ద వ్యవసాయ క్షేత్రం గా మారబోతోందని తెలియజేస్తున్నాము.పంట నిల్వ చేయడానికి కోల్డ్ స్టోరేజ్, ప్రాసెసింగ్ యూనిట్స్ ని ఏర్పాటు చేస్తారు దీని వల్ల పంట వృధాకు అరికట్టడమే కాకుండా రైతులకు ఆర్థిక మేలు కలగనుందని రాయలసీమకు సాగు, తాగునీరు ఇచ్చిన ఘనత చంద్రబాబు నాయుడు ది. ఎందుకంటే గడిచిన ఐదు సంవత్సరాలలో వైసీపీ పాలనలో రాయలసీమ ప్రాంత రైతులకు చేసిందేమీ లేదు, రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మించిన ఘనత ఎన్టీ రామారావు చంద్రబాబు నాయుడు ది.మడకశిర, కుప్పం, పులివెందులకు కృష్ణా జలాలను అందించిన ఘనత మన నాయకుడు చంద్రబాబు నాయుడు పోలవరం ప్రాజెక్టు పూర్తి అయితే రాయలసీమలోని ప్రతి ఎకరాకు నీరు అందించనుంది మన ప్రభుత్వం.రాయలసీమను రతనాలసీమ గా మారుస్తున్న మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతున్నామని తుల్జాపూర్ స్వప్న పేర్కొన్నారు.

## బంధువులు ఎవరూ
## ముందుకు రాకున్నా.. మానవత్వం చాటుకుంటూ.

**నాగలక్ష్మి అంత్యక్రియలు పూర్తి చేసిన 'మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్'**



యాడికి అక్టోబర్ 02 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండలం చింతలచెరువు గ్రామానికి చెందిన నాగలక్ష్మి అనారోగ్యంతో అనంతపురం ప్రభుత్వ సర్వజనాసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతురాలికి భర్త పుల్లయ్య, కొడుకు గోవర్ధన, తమ్ముడు మల్లికార్జునతో పాటు ఇతర బంధువులు ఉన్నప్పటికీ అంతిమ సంస్కారాలు నిర్వహించడానికి ఎవరూ ముందుకు రాలేని దుస్థితి ఏర్పడింది.ఈ కష్టకాలంలో మృతురాలికి అండగా నిలవాలని భావించిన ఆమె సన్నిహితులు యాడికి కేంద్రంగా నిస్వార్థ సేవలు అందిస్తున్న 'మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్' సభ్యులను సంప్రదించి తమ ఆవేదనను వెళ్లబోసుకున్నారు. సమాచారం అందుకున్న వెంటనే ఫౌండేషన్ సభ్యులు ఎలాంటి జాప్యం చేయకుండా యాడికి నుంచి చింతలచెరువు గ్రామానికి బయలుదేరి వెళ్లారు. సమాజంలో ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా తాము ముందుంటామని నిరూపిస్తూ మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు స్వయంగా దగ్గరుండి నాగలక్ష్మి అంతిమ కార్యక్రమాలను అన్నీ తామై పూర్తి చేశారు. ఈ క్లిష్ట సమయంలో బంధువులు కూడా పట్టించుకోని పరిస్థితిలో, మానవతా దృక్పథాన్ని చాటుకుంటూ మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు చేసిన ఈ గొప్ప సేవ పట్ల చింతలచెరువు గ్రామస్థులు మరియు పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.గత కొంతకాలంగా 'మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్' అధ్యక్షులు బండారు బాలకృష్ణ నేతృత్వంలో ఈ సంస్థ ఇలాంటి ఎన్నో సామాజిక, సేవా కార్యక్రమాలను చేపడుతూ, నిరుపేదలకు, అభాగ్యులకు ఆపద్బాంధవులా నిలుస్తూ వస్తోంది. కుల, మత, ప్రాంతీయ భేదాలు లేకుండా ఎక్కడ ఆపద ఉంటే అక్కడ వాలిపోతూ ఫౌండేషన్ సభ్యులు అందిస్తున్న సేవలు యాడికి ప్రాంతంలోనే కాకుండా చుట్టుపక్కల మండలాల్లోనూ ఎంతోమంది ప్రశంసలు అందుకుంటున్నాయి. నాగలక్ష్మి అంత్యక్రియల విషయంలోనూ ఫౌండేషన్ మరోసారి తమ మానవత్వాన్ని చాటుకుని అందరిచేతా శభాష్ అనిపించుకుంది. ఈ అంత్యక్రియలు కార్యక్రమంలో బండారు బాలకృష్ణ,చందగాని ధ్రువ నారాయణ, పర్లపాటి మహేంద్ర యాదవ్,కావలి సుధాకర్ (వెంకటాంపల్లి),టి లక్ష్మీ కాంతమ్మ, మృతురాలి తమ్ముడు మల్లికార్జున పాల్గొనడం జరిగింది...

# జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**- టి యు డబ్ల్యూ జే (ఐజేయు) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్**

**- సమస్యల పరిష్కారం కోసం దశల వారి పోరాటం : జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు**




ఖమ్మం, అక్టోబర్ 2, నేటి శుభోదయ ::: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు ఇవ్వాలని టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్ డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల ఆందోళనలో భాగంగా టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఖమ్మం జెడ్పీ సెంటర్లో అంబేద్కర్ విగ్రహం వద్ద, జెడ్పిలో మహాత్మా గాంధీ విగ్రహం వద్ద పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి పాత కలెక్టరేట్ మీదుగా జెడ్పి లోని మహాత్మా గాంధీ విగ్రహం వరకు జర్నలిస్టులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సమస్యలు, డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మహాత్మ గాంధీ విగ్రహానికి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మైస పాపారావు అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత పరిష్కరించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని మండిపడ్డారు. జర్నలిస్టుల సమస్యలు, డిమాండ్లు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం దశల వారి పోరాటాలకు కార్యాచరణ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు అందించాలని, ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు ఇవ్వాలని త్వరలో కలెక్టరేట్ ఎదుట జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులతో ధర్నా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సభలో యూనియన్ నేషనల్ కౌన్సిల్ మెంబర్ నలజాల వెంకటరావు, జిల్లా మాజీ అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష, కార్యదర్శులు మామిడాల భూపాల్, పసునూరి మహేందర్, జిల్లా హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, జిల్లా యూనియన్ కోశాధికారి నాగండ్ల శివానంద, ఖమ్మం నగర కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు చెరుకుపల్లి శ్రీనివాసరావు, నంచర్ల జనార్ధన చారి, కోశాధికారి ఏలూరు వేణుగోపాలరావు, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నామ పురుషోత్తం, కార్యదర్శి శీలం శ్రీనివాస్, కోశాధికారి పిన్ని సత్యనారాయణ, కెమెరామెన్ అసోసియేషన్ అధ్యక్షులు ఆలస్యం అప్పారావు, ఫోటోగ్రాఫర్ల అసోసియేషన్ అధ్యక్షులు కమటం శ్రీనివాస్ తదితరులు జర్నలిస్టుల సమస్యలను ప్రస్తావిస్తూ పరిష్కరించాలని కోరారు. అనంతరం ఖమ్మం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ను కలిసి రాష్ట్ర పతి ద్రౌపది ముర్ముకు పంపించాలని డిమాండ్లు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. పెద్ద ఎత్తున జరిగిన ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు మొయినుద్దీన్, పసుపులేటి సత్యనారాయణ, యెగినాటి మాధవరావు, మేడి రమేష్, గోసుల నాగేశ్వరరావు, ఈనాడు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, లాల సాహెబ్, శేషి రెడ్డి, రాజ్ కుమార్, పోటు శ్రీనివాస్, మహంకాళి వెంకట శ్రీనివాసరావు, రజనీ కుమార్ రెడ్డి, నన్నక అప్పారావు, సాక్షి ఉపేందర్, రామారావు, మల్లికార్జున్, ప్రజాపక్షం ప్రసాద్, వినాయక రావు తదితరులు పాల్గొన్నారు.

### పలువురు జర్నలిస్టులు యూనియన్ లో చేరిక

ఈ సందర్భంగా చింతకాని మండలానికి చెందిన పలువురు జర్నలిస్టులు క్రాంతి సారధ్యంలో యూనియన్ లో చేరగా వారికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు, మైస పాపారావు కండువాలు కప్పి స్వాగతించారు. ఒక్కొక్కరిని పరిచయం చేసుకుని అభినందించారు.



## అనంతపురంలో ఘనంగా ఖాదీ సంత..

**స్వదేశీ వస్త్రాలను ప్రోత్సహించాలని పిలుపు**



అనంతపురం అక్టోబర్ 02 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతిని పురస్కరించుకుని అనంతపురం జిల్లా కేంద్రంలోని టవర్ క్లాక్ సమీపంలో ఖాదీ సంతను ఘనంగా నిర్వహించారు. ఖాదీ వస్త్రాల వినియోగాన్ని పెంపొందించడంతో పాటు చేనేత కార్మికులకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, జిల్లా ఉపాధ్యక్షులు ప్రసాద్, నాగరాజు, లింగం ఆదినారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు చింతా చౌదయ్య, శివ,యాడికి చేనేత వీవర్స్ సెల్ కన్వీనర్ రమణ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ మాట్లాడుతూ.. మహాత్మా గాంధీజీ చూపిన స్వదేశీ, స్వావలంబన మార్గాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కూడు, గుడ్డ మనిషి జీవితానికి రెండు కన్నులాంటివని, ప్రజలకు వస్త్రాలను అందించే చేనేత కార్మికులను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఖాదీ మరియు చేనేత వస్త్రాల వినియోగాన్ని పెంచడం ద్వారానే చేనేత కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు, చేనేత కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....



## ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా గ్రీవెన్స్

**ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి**

**మొక్కలు నాటిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**



అనంత పురం అక్టోబర్ 02 నేటి శుభోదయ: ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి పరిష్కారం చూపించడమే లక్ష్యంగా పుట్టపర్తి నియోజకవర్గంలో ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు.శుక్రవారం పుట్టపర్తిలోని టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ వ్యక్తిగత, సామాజిక సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చారు.ప్రజలు అందించిన ప్రతి అర్జీని పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని చెప్పారు.ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎవరినీ ఆశ్రయించి ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదని, టీడీపీ కార్యాలయంలో నిర్వహించే ప్రజా గ్రీవెన్స్ ద్వారా సమస్యలను తమ దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి స్పష్టం చేశారు. అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వివిధ సమస్యలపై రెవెన్యూ ,పింఛన్లు, త్రాగునీరు ,హౌసింగ్ ,విద్యుత్ సమస్యలపై వచ్చిన అర్జీలను ప్రజల నుంచి స్వీకరించారు. అంతకు ముందు పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## దేశ దిశను మార్చిన దిగ్గజ దార్శనికులు గాంధీ, శాస్త్రి..!

**ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**



మాచర్ల: ఆర్ సి ఇన్చార్జ్ అక్టోబర్ 2 ; నేటి శుభోదయ: భారతదేశ దిశను మార్చిన గొప్ప దార్శనికులు మహాత్మాగాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కొనియాడారు. గాంధీ, శాస్త్రి జయంతి వేడుకలు గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా శుక్రవారం మాచర్ల పట్టణంలోని పార్క్ సెంటర్లో గల గాంధీజీ విగ్రహానికి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మాగాంధీ చేసిన పోరాటం, దేశ నిర్మాణంలో లాల్ బహదూర్ శాస్త్రి అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. స్వేచ్ఛ కోసం మహనీయులు చేసిన త్యాగాలను నేటి తరాలు గుర్తు చేసుకోవాలని సూచించారు. గాంధీజీ చూపిన సత్యం, అహింసా మార్గాలు సమాజానికి ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. 'జై జవాన్.. జై కిసాన్' నినాదంతో దేశ ప్రజల్లో స్ఫూర్తిని నింపిన లాల్ బహదూర్ శాస్త్రి ఆలోచనలు నేటి తరాలకు మార్గదర్శకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే వారికి అందించే నిజమైన నివాళి అని తెలిపారు. 'సేవా మేరా యోగ్' కార్యక్రమంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ 25 సంవత్సరాల ప్రజా సేవను పురస్కరించుకుని స్థానిక కోదండరామాలయం వద్ద నిర్వహించిన 'సేవా మేరా యోగ్' కార్యక్రమంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, పార్టీ నాయకులు కజ్జం సైదయ్య, యెనుముల కేశవరెడ్డి, కొమెర దుర్గారావు, కూనిశెట్టి వెంకటేశ్వర్లు, బృంగా రమణారావు, బీజేపీ నాయకులు కాశీపతి, క్రాంతికుమార్, సురేష్, మాచర్ల వాసు, చంటి తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పండుగతో గ్రామస్వరాజ్యం సాధ్యం..!

**గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట**

**- ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**



మాచర్ల రూరల్: అక్టోబర్ 2 ; నేటి శుభోదయ: పల్లెపండుగ కార్యక్రమాలతో గ్రామాల్లో మౌలిక వసతులు మెరుగుపడి, గ్రామస్వరాజ్యం సాధ్యపడుతోందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. పల్లెపండుగ--3.0 కార్యక్రమంలో భాగంగా 'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ ఆజీవికా మిషన్--గ్రామీణ' పథకం ద్వారా మాచర్ల నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా మౌలిక వసతుల కల్పన, మినీ గోకుల షెడ్లు తదితర నిర్మాణాల కోసం మొత్తం రూ.10 కోట్ల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఇందులో భాగంగా శుక్రవారం మాచర్ల మండలంలో సుడిగాలి పర్యటన నిర్వహించి రూ.2.10 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, భూమిపూజలు చేశారు.ముందుగా తాళ్లపల్లి గ్రామంలో రూ.44 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్లు, మినీ గోకుల షెడ్ల నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. అనంతరం కొత్తపల్లి గ్రామంలో రూ.30 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్ల పనులకు, కంభంపాడు గ్రామంలో రూ.70 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రాయవరం గ్రామంలో రూ.24 లక్షలతో, జమ్మలమడక గ్రామంలో రూ.40 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు భూమిపూజ చేసి శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధి, పశుసంవర్ధక రంగానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమాల్లో టీడీపీ నాయకులు నడ్డి పెద్దిరాజు, రామిశెట్టి సైదారావు, రోహిత్, గుండెబోయిన శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, మోదయ్య, బెల్లంకొండ కృష్ణ, కూనిశెట్టి రామకృష్ణ, మున్నా కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# సత్యసాయి జిల్లా లో పుట్టపర్తి నియోజవర్గ అభివృద్ధికి గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ హైవే రోడ్డు గొప్ప వరం

**రోడ్డు నిర్మాణంలో గిన్నిస్ రికార్డు సాధించిన రాజ్‌పత్ ఇన్‌ఫ్రా కంపెనీ యాజమాన్యం తరపున పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరకు ప్రత్యేక అభినందనలు**

**గిన్నిస్ రికార్డు షీల్డ్ ను పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి బహుకరించిన రాజ్ పత్ ఇన్ ఫ్రా సంస్థ**



అనంత పురం బ్యూరో అక్టోబర్ 02 నేటి శుభోదయ: పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సహాయ సహకారాలతో సత్యసాయి జిల్లా పరిధిలోని సాదర్లపల్లి వద్ద నిర్మాణంలో ఉన్న ఎన్ హెచ్ 544బెంగళూరు--విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ హైవే పనుల్లో అరుదైన ప్రపంచ రికార్డు సాధించిన పుణెకు చెందిన రాజ్‌పత్ ఇన్‌ఫ్రా సంస్థ ప్రతినిధులు పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజ్‌పత్ ఇన్‌ఫ్రా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ.. సాదర్లపల్లి వద్ద చేపట్టిన హైవే నిర్మాణ పనుల్లో 24 గంటల్లో 28.95 లేన్ కిలోమీటర్ల మేర బిటుమినస్ కాంక్రీట్ పనులు పూర్తి చేసి, 10,675 మెట్రిక్ టన్నుల మెటీరియల్‌ను వినియోగించడం ద్వారా ప్రపంచ రికార్డు సాధించినట్లు తెలిపారు. గిన్నిస్ రికార్డు సాధించిన సందర్భంగా సంస్థ తరపున జగదీశ్ కదం, మోహనా జగదీశ్ కదం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, రికార్డు సాధించినందుకు గుర్తుగా అందుకున్న గిన్నిస్ వరల్డ్ రికార్డు షీల్డ్‌ను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ.. సత్యసాయి జిల్లా పరిధిలో ప్రతిష్టాత్మకమైన గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణంలో రాజ్‌పత్ ఇన్‌ఫ్రా సంస్థ ప్రపంచ రికార్డు సాధించడం పుట్టపర్తి నియోజకవర్గానికి, సత్యసాయి జిల్లాకు గర్వకారణమన్నారు. ఇంతటి ప్రతిష్టాత్మకమైన రికార్డు సాధించిన సంస్థ యాజమాన్యానికి, ఇంజనీర్లు, సాంకేతిక సిబ్బంది, కార్మికులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, సమన్వయం, నాణ్యత ప్రమాణాలతో రికార్డు సమయంలో భారీ స్థాయిలో రహదారి నిర్మాణ పనులను పూర్తి చేయడం అభినందనీయమన్నారు. బెంగళూరు--విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ హైవే పూర్తయితే ఈ ప్రాంతానికి రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడి, పారిశ్రామిక, వాణిజ్య, పర్యాటక అభివృద్ధికి ఊతం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్‌పత్ ఇన్‌ఫ్రా సంస్థ ప్రతినిధులు, ఇంజనీర్లు, అధికారులు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పచ్చదనం పెంచుదాం భవితరాలకు ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందిద్దాం

**పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్**



పెనమలూరు, అక్టోబర్ 2 నేటి శుభోదయ: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా భావితరాలకు ఆరోగ్యకరమైన,ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించగలమని పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం ప్రధాని నరేంద్ర మోడీ ప్రజాసేవలో 25 ఏళ్ళ పూర్తిచేసుకున్న సందర్భంగా పోరంకి బాలాజినగర్ లో మొక్కలు నాటిన అనంతరం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ వంతుగా మొక్కలు నాటి, వాటిని బాధ్యతగా సంరక్షించాలని ఆయన పిలుపునిచ్చారు మొక్కలు నాటుదాం పచ్చదనాన్ని పెంచుదాం భావితరాలకు మంచి భవిష్యత్తును అందిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో తాడిగడప మునిసిపాలిటీ అధ్యక్షులు అనుమేలు ప్రభాకర్ రావు, దుర్గగుడి పాలకమండ సభ్యులు వెలగపూడి శంకర్ బాబు,రాష్ట్ర గౌడ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరామ ప్రసాద్ గౌడ్,రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పీత గోపీచంద్, రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ తాతపూడి గణేష్, రాష్ట్ర దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ బాలాజీ,అంగిరేకుల మురళి, యార్లగడ్డ సుచిత్ర విజయలక్ష్మి, దండమూడి సాయి సుధా నాగమణి కూటమి నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**యువతను చైతన్యపరిచేందుకు గాంధీ జయంతి సందర్భంగా అవగాహన ర్యాలీ**



మాచర్ల: ఆర్ సి ఇన్చార్జ్ అక్టోబర్ 2; నేటి శుభోదయ: మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా శ్రీరామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో మాచర్లలో మద్యపానం, మాదకద్రవ్యాలు, గుట్కా, పాన్‌పరాగ్, ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ముఖ్యంగా యువతీ, యువకులు మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని కార్యక్రమ నిర్వాహకులు సూచించారు. ఈ సందర్భంగా పట్టణ ఎస్ఐ స్వర్ణలత మాట్లాడుతూ.. యువత మత్తు పదార్థాలకు బానిసలై లక్ష్యం, గమ్యం లేకుండా పెడదారి పట్టడం ఆందోళనకరమన్నారు. యువతను చైతన్యపరిచేందుకు శ్రీరామకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు మెట్టు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు, యువత క్రమశిక్షణ, దేశభక్తితో విద్యనభ్యసిస్తూ పేదలు, సమాజం, దేశానికి సేవ చేసే విధంగా ఎదగాలని సూచించారు. నైతిక, ఆధ్యాత్మిక విలువలను పాటిస్తూ బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దుకోవాలని కోరారు. శ్రీరామకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ.. దేశంలో యువతకు అపారమైన శక్తి, ప్రతిభ ఉన్నప్పటికీ కొందరు మద్యపానం, మాదకద్రవ్యాలు, గుట్కా, పాన్‌పరాగ్ వంటి వాటికి బానిసలవుతున్నారని అన్నారు.

మత్తు పదార్థాల వినియోగం కారణంగా అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. ఈ దుష్పరిణామాలపై ప్రజలకు, ముఖ్యంగా యువతకు నిరంతరం అవగాహన కల్పించేందుకు శ్రీరామకృష్ణ సేవా సమితి కృషి చేస్తుందని చెప్పారు.మత్తు పదార్థాల కారణంగా కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా నష్టపోతున్నాయని గోవిందరెడ్డి పేర్కొన్నారు. మద్యపాన నియంత్రణపై ప్రజల్లో చైతన్యం పెంచాల్సిన అవసరం ఉందన్నారు. మద్యపాన నిషేధానికి సంబంధించిన విధానాలను రాజకీయ పార్టీలు తమ ఎన్నికల ప్రణాళికల్లో పొందుపరచేలా ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు. కుల, మత, పార్టీ, వర్గ, ప్రాంత భేదాలకు అతీతంగా మత్తు పదార్థాల వ్యతిరేక ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.

అలాగే మత్తు పదార్థాలపై అవగాహన కల్పించేందుకు గ్రామాలు, పట్టణాల్లో కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు చదువు మధ్యలో ఆపేసిన పిల్లలకు విద్యను కొనసాగించేలా స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ సహకారం అందిస్తుందని తెలిపారు.

కార్యక్రమంలో ప్రతిభ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నారాయణ, లెక్చరర్లు నాగరాజు, దాసు, శ్రీరామకృష్ణ సేవా సమితి సభ్యులు ఎర్రబోతుల నాగశంకర్‌రెడ్డి, ఎం. పాపిరెడ్డి, పి. హరిబాబు, ఆర్టీసీ రాయప్ప, ఉప్పుతోళ్ల వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష కోట్లతో గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌కు నేడు శ్రీకారం

**రైతులతో కలిసి ర్యాలీ నిర్వహించి సంఘీభావం తెలిపిన మంత్రి సవిత**

**సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేతుల మీదుగా ప్రారంభంలి**

**హార్టికల్చర్ హబ్‌తో మారనున్న రాయలసీమ రూపురేఖలు**

**రూ.26 వేల కోట్లతో 52 సాగునీటి ప్రాజెక్టుల పూర్తిలి**




అనంత పురం అక్టోబర్ 02 నేటి శుభోదయ : .లక్ష కోట్లతో ఏర్పాటు చేయనున్న గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌తో రాయలసీమ దేశంలోనే అతిపెద్ద ఉద్యానవన క్షేత్రంగా మారబోతోందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్. సవిత అన్నారు. ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ) విధానంలో చేపట్టనున్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేతుల మీదుగా ఈ ప్రాజెక్టును ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.సత్యసాయి జిల్లా పెనుకొండలోని క్యాంపు కార్యాలయం నుంచి ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా గాంధీ విగ్రహం వరకు రైతులతో కలిసి మంత్రి సవిత ర్యాలీ నిర్వహించి హార్టికల్చర్ హబ్‌కు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఒకప్పుడు 'రాళ్లసీమ'గా పిలవబడిన రాయలసీమ ప్రాంతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో సస్యశ్యామలంగా మారుతోందన్నారు. ఇప్పటికే రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాన్ని ప్రభుత్వం పెద్ద ఎత్తున చేపట్టిందని తెలిపారు. తాజాగా రూ.లక్ష కోట్లతో గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా రాయలసీమలో వాణిజ్య పంటల సాగుకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని చెప్పారు. రాబోయే రెండున్నర సంవత్సరాల్లో రాయలసీమ దేశంలోనే అతిపెద్ద వ్యవసాయ, ఉద్యానవన క్షేత్రంగా అభివృద్ధి చెందనుందని మంత్రి సవిత పేర్కొన్నారు.

## రూ.26 వేల కోట్లతో సాగునీటి ప్రాజెక్టులులి

హార్టికల్చర్ హబ్ ప్రాజెక్టులో భాగంగా 13 జిల్లాల పరిధిలో 201 క్లస్టర్లలో వినూత్న పంటల సాగును ప్రోత్సహించనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. ఉద్యానవన సాగు విస్తీర్ణాన్ని 14.41 లక్షల హెక్టార్లకు పెంచే లక్ష్యంతో చర్యలు చేపడుతున్నామన్నారు. తక్కువ నీటితో అధిక దిగుబడులు సాధించేలా మైక్రో ఇరిగేషన్‌కు మరింత ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు.ఉద్యానవన రంగానికి అవసరమైన మౌలిక సదుపాయాలను పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. సాగునీటి రంగానికి రూ.26 వేల కోట్లు వెచ్చించి రాయలసీమలోని 52 సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు. పంటల నిల్వ కోసం కోల్డ్ స్టోరేజీలు, ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వీటి ద్వారా పంటల వృథాను అరికట్టడంతో పాటు రైతులకు ఆర్థిక ప్రయోజనం కలుగుతుందని చెప్పారు.రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంతో పాటు పరిశ్రమలు, వ్యవసాయ ఆధారిత రంగాలను పెద్ద ఎత్తున అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని మంత్రి సవిత తెలిపారు. గాంధీ జయంతి సందర్భంగా మదనపల్లెలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేతుల మీదుగా గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌కు శ్రీకారం చుడుతున్నట్లు చెప్పారు.రూ.లక్ష కోట్లతో హార్టికల్చర్ హబ్ ఏర్పాటుతో రాయలసీమ రూపురేఖలు పూర్తిగా మారనున్నాయని మంత్రి సవిత అన్నారు. 'రాళ్లసీమ'ను 'రతనాలసీమ'గా తీర్చిదిద్దుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ఆమె ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు రైతులు అధికారులు పాల్గొన్నారు..

# "హార్టికల్చర్ హబ్ - రాయలసీమ రైజింగ్"కి శ్రీకారం..

**మదనపల్లిలో నిర్వహించిన "హార్టికల్చర్ హబ్ - రాయలసీమ రైజింగ్" కార్యక్రమాన్ని కలెక్టరేట్ నుంచి వర్చువల్ గా వీక్షించిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి, ఆయా శాఖల డైరెక్టర్లు, తదితరులు..**

**-హార్టికల్చర్ హబ్ ద్వారా రాయలసీమకు ఎంతో ఉపయోగం.. : ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ..**

**"గ్లోబల్ హార్టికల్చర్ హబ్ - రాయలసీమ రైజింగ్"తో రాయలసీమ ప్రాంతాన్ని ప్రధాన ఉద్యానవన కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..**




అనంతపురం బ్యూరో అక్టోబర్ 02 నేటి శుభోదయ: అన్నమయ్య జిల్లా, మదనపల్లి, బి.కెపల్లి నుంచి శుక్రవారం "హార్టికల్చర్ హబ్ - రాయలసీమ రైజింగ్" పేరుతో రాయలసీమ స్వర్ణ భవిష్యత్తు కోసం రూ.1 లక్ష కోట్ల అభివృద్ధి ప్రణాళికకు శ్రీకారం ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ కు శంకుస్థాపన చేసే కార్యక్రమంలో గౌరవ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ , ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో ఏర్పాటు చేసిన వర్చువల్ వీక్షణ కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాయలసీమ అభివృద్ధి చరిత్రలో ఈ రోజు సువర్ణాక్షరాలతో లిఖించదగిన అద్భుతమైన రోజని తెలియజేస్తున్నామన్నారు. ముఖ్యంగా అనంతపురం జిల్లా ఉద్యానవన (హార్టికల్చర్) పంటలకు దేశంలోనే పేరొందిందని, భారతదేశంలోనే ఏ జిల్లాలోనూ లేని విధంగా 28 రకాల పంటలను పండించే ఏకైక జిల్లా అనంతపురం జిల్లా అని అన్నారు. ఈ జిల్లా ద్వారా దేశంలోని అన్ని రాష్ట్రాలకు పండ్లను ఎగుమతి చేస్తున్నామన్నారు. పంటల నాణ్యతను పెంచడం, భవిష్యత్తులో నిపుణుల సలహాలు, సాంకేతిక విలువల ద్వారా పంటలను కాపాడుకోవడంతో పాటు మంచి ధర లభించేలా హార్టికల్చర్ హబ్ ద్వారా రాయలసీమకు ఉపయోగపడే విధంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్ వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఆధ్వర్యంలో అత్యంత గొప్పగా ఈ అభివృద్ధి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. మదనపల్లెలో ప్రపంచంలోనే మొట్టమొదటి "ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్" ఏర్పాటుకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారన్నారు. గతంలో హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ఐఎస్బీ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొంది లక్షలాది మందికి ఉపాధి కల్పించిందన్నారు. అదే తరహాలో అగ్రికల్చర్‌లో మెళకువలు నేర్పడానికి, పంట దిగుబడిని పెంచడానికి, మార్కెటింగ్ సదుపాయాలు కల్పించడానికి ఈ ఐఎస్ఏ ఉపయోగపడుతుందని, రిలయన్స్ సంస్థ దీనికి చేయూతనిస్తూ బాధ్యతలు స్వీకరించిందన్నారు. గ్లోబల్ హార్టికల్చర్ హబ్ కింద రాయలసీమ జిల్లాలతో పాటు ప్రకాశం, మార్కాపురం సహా 10 జిల్లాల్లోని దాదాపు 303 మండలాలను ఈ క్లస్టర్లలో చేర్చడం జరిగిందన్నారు. 200కి పైగా క్లస్టర్ల ద్వారా 5,500 గ్రామాలకు హార్టికల్చర్‌ను విస్తరిస్తూ, గతంలో ఉన్న 6 లక్షల ఎకరాల సాగును 15 లక్షల ఎకరాలకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. ఈ హార్టికల్చర్ హబ్ ద్వారా దాదాపు 10 లక్షల మంది రైతులకు నేరుగా ఉపయోగపడటమే కాకుండా, 45 లక్షల రైతు కుటుంబాలకు ఉపాధి లభిస్తుందన్నారు.మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా పంటల రవాణా కోసం గ్రామీణ ప్రాంతాలకు రోడ్డు సౌకర్యాలు, సాగునీటి కొరత లేకుండా నీటి వసతుల విస్తరణ, పంట కోత అనంతర నష్టాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటారన్నారు. రైతుల పంటలకు మంచి మద్దతు ధర లభించేలా ప్రాసెసింగ్ యూనిట్లు, కోల్డ్ స్టోరేజ్, వ్యాల్యూ అడిషన్ ద్వారా విదేశీ ఎగుమతులను ప్రోత్సహిస్తారన్నారు. గతంలో అనంతపురం నుంచి అరటిని కాకినాడ పోర్ట్ ద్వారా ముంబైకి, అక్కడ నుండి ఇరాన్ దేశానికి ఓడల ద్వారా ఎగుమతి చేసిన ఘనత మన రైతులకు ఉందన్నారు. కరువు సీమగా ఉన్న రాయలసీమను ప్రపంచ స్థాయిలో ఉద్యానవన కేంద్రంగా తీర్చిదిద్ది, రైతన్నల ముఖాల్లో సంతోషం నింపడమే ధ్యేయంగా ఈ కార్యక్రమం పనిచేస్తుందన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ "గ్లోబల్ హార్టికల్చర్ హబ్ - రాయలసీమ రైజింగ్"తో రాయలసీమ ప్రాంతాన్ని ప్రధాన ఉద్యానవన కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. రాయలసీమ ప్రాంతంలోని జిల్లాలతో పాటు ప్రకాశం మరియు మార్కాపురం జిల్లాలను కలుపుకొని మొత్తం పది జిల్లాల్లో మూడు సంవత్సరాల దశల వారి ప్రణాళికలో ఈ కార్యక్రమాన్ని అమలు చేయనున్నారన్నారు. ప్రభుత్వ పెట్టబడి 40 వేల కోట్లు, ప్రైవేట్ పెట్టుబడి 60 వేల కోట్లు కలుపుకొని మొత్తం ఒక లక్ష కోట్ల రూపాయలతో "గ్లోబల్ హార్టికల్చర్ హబ్ - రాయలసీమ రైజింగ్" కార్యక్రమాన్ని చేపడుతున్నారన్నారు. అనంతపురం జిల్లాలో కూడా దీనికి సంబంధించి సుమారుగా 41 క్లస్టర్లలో, 32 మండలాల్లో ఎలిజిబుల్ క్లస్టర్లను ఎంపిక చేయడం జరిగిందని, ఇవి 338 ఆర్ఎస్కే పరిధిలో --- మేజర్ గా హార్టికల్చర్ ఇంపార్టెంట్ గా ఉన్న ఆర్ఎస్కేలను ఎంపిక చేసి, దాని నుంచి 41 క్లస్టర్లు చేయడం జరిగిందన్నారు. ఉద్యానవన రంగానికి సంబంధించిన అంశాల వారీగా నిర్దేశించిన భౌతిక లక్ష్యాలు మరియు మొత్తం అంచనా వ్యయం 2,252.31 కోట్ల రూపాయలు ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. ఉద్యానవన పంటల సాగు విస్తరణ, రైతుల ఆదాయాన్ని పెంచడం, సమర్థవంతమైన నీటిపారుదలను ప్రోత్సహించడం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, విలువ జోడింపు మరియు ప్రోత్సహించడం, రాయలసీమను ప్రపంచ స్థాయి ఉద్యానవన కేంద్రంగా అభివృద్ధి చేయడం, వంటి ప్రధాన లక్ష్యాలను ఈ కార్యక్రమం ద్వారా చేపట్టడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీ వాల్మీకి / బోయ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్లు అంకె ఈశ్వరయ్య, లక్ష్మీనరసింహమూర్తి, ఎపి నాయిబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కొండన్న, ఎపి రజక సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, ఎపి నూర్ భాష / దూదేకుల వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ఇమామ్ హుస్సేన్, డైరెక్టర్ నాగభూషణం, జిజిహెచ్ కమిటీ మెంబర్ ఎం.నరసింహులు, జిల్లా వ్యవసాయ అధికారి సాలురెడ్డి, హార్టికల్చర్ డిడి ధనుంజయ్, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ బాలకొండయ్య, ఎపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, ఉద్యాన శాఖ, వ్యవసాయ శాఖ, ఏపీఎంఐపి శాఖ అధికారులు, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఖైదీలు సత్ప్రవర్తన కలిగి జనజీవన ప్రవంతిలో కలవాలి

**జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**



అనంతపురం బ్యూరో అక్టోబర్ 2: నేటి శుభోదయ: జైలు జీవితం గడుపుతున్న ఖైదీలు సత్ప్రవర్తన కలిగి తిరిగి జనజీవన ప్రవంతిలో కలవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. శుక్రవారం జాతిపిత మహాత్మా గాంధీజీ 157 వ జయంతి సందర్భంగ అనంతపురం జిల్లా సెంట్రల్ జైల్ నందు ఏర్పాటు చేసిన ఖైదీల దినోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....దేశంలో ఎక్కడ లేని విధంగా మన రాష్ట్రంలో జైలు జీవితం అనుభవిస్తున్న ఖైదీలకు మంచి మంచి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఖైదీలందరూ సత్ప్రవర్తన కలిగి త్వరగా జైలు జీవితం నుంచి జనజీవన ప్రవంతిలో కలిసేందుకు కృషి చేయాలన్నారు. ఇక్కడ జరిగే లైవ్లీ హుడ్ యాక్టివిటీస్ లో ప్రతి ఒక్కరూ పాల్గొని జైలు నుంచి బయటకు వెళ్లిన తర్వాత తన కాళ్ళ మీద తాము నిలబడి స్వయంగా జీవితం గడిపే ప్రయత్నం చేయాలన్నారు. జిల్లా యంత్రాంగం తరఫునుంచి చిన్నచిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేందుకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని ఖైదీలు జైలు జీవితం అనంతరం బయటకు వచ్చిన తర్వాత పరిశ్రమలు స్థాపించుకుని ఉన్నత స్థాయికి వెళ్లేందుకు ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. మహాత్మా గాంధీ జైలు జీవితం గడిపే సమయంలో ఎన్నో పుస్తకాలు చదివి అపారమైన జ్ఞానాన్ని పొందడం జరిగిందని అదే విధంగా ఖైదీలు అందరూ ఇక్కడ ఉన్న లైబ్రరీలో మంచి పుస్తకాలు చదివి ఉన్నతమైన పౌరులుగా ఎదగాలన్నారు. ఖైదీలకు జిల్లా పోలీసు యంత్రాంగం ద్వారా కావలసిన పూర్తి సహాయ సహకారాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ వారి ద్వారా ఖైదీలు ఉచిత న్యాయం పొందవచ్చునని ఈ అవకాశాన్ని పేద ఖైదీలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జైలు అధికారులు ఖైదీల నేర ప్రవృత్తి వదిలి పరివర్తన చెంది సత్ప్రవర్తనతో తిరిగి సమాజంలో గౌరవప్రదమైన జీవితం గడిపే విధంగా ఎన్నో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఖైదీలు పోలీస్ అధికారులు ఇచ్చే సూచనలు సలహాలు తప్పక పాటించాలన్నారు. ఖైదీలు తెలిసి తెలియక చేసిన తప్పుకు కుటుంబ సభ్యులందరినీ వదిలి జైలు జీవితం గడుపుతున్నారని ఒకసారి తమ కుటుంబ సభ్యులను గుర్తుచేసుకొని బయటికి వచ్చిన తర్వాత సమాజంలో మంచి ప్రవర్తనతో ప్రతి ఒక్కరితో కలిసి మెలిసి జీవించాలని కోరుకుంటున్నానన్నారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ రాజశేఖర్, మాట్లాడుతూ... జిల్లాలో లీగల్ సర్వీసెస్ అథారిటీ వారి ద్వారా ఉచిత న్యాయ సేవలు అందించడం జరుగుతోందన్నారు. ఇక్కడ ఉన్న ఖైదీలు ఉచిత న్యాయ సేవలు పొందేందుకు పోలీస్ అధికారుల ద్వారా తమను సంప్రదించవచ్చునన్నారు. ఈ కార్యక్రమానికి ముందు అతిథులు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఇలియాస్ భాష, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ రాజశేఖర్, డిడిఎంకే అనురాధ, జిల్లా జైలు సూపరింటెండెంట్ వేణుగోపాల్ రెడ్డి, జైలు అధికారులు, ఖైదీలు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం నగరంలో కాంగ్రెస్ లో కుమ్ములాటలు

**- అడుగు అడుగున సమన్వయ లోపమే**

**- మంత్రి తుమ్మల మార్కు ఇదేనా అంటూ పెదవి విరుపులు**

**- ఈ కమిటీల ప్రభావం రానున్న కార్పొరేషన్ ఎన్నికలపై పడనుందా అనే అనుమానం**

ఖమ్మం, అక్టోబర్ 2, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో కాంగ్రెస్ కమిటీలపై అప్పుడే తీవ్ర అసంతృప్తి రాగం రోడ్డున పడనుంది. ఖమ్మం నగరంలో అన్ని డివిజన్ లకు నూతన కమిటీలను ఏర్పాటు చేశారు. ఆ కమిటీ లలో ఎవరికి న్యాయం జరిగినట్లు కనిపించడం లేదు. అడుగు అడుగున సమన్వయ లోపం స్పష్టంగా కనిపిస్తుంది. ఈ కమిటీ లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మార్క్ కనిపించడం లేదని ఆయా డివిజన్ లో అధికార పార్టీ తాజా, మాజీ కార్పొరేటర్లు లలోనూ, పార్టీ నాయకులు, క్యాడర్ లో తీవ్ర నిరసనలు వ్యక్తం అవుతుంది. ఈ వాతావరణం క్షేత స్థాయిలో పరిశీలిస్తే రానున్న కార్పొరేషన్ ఎన్నికలలో ప్రభావం పడనుందా అంటే రాజకీయ మేధావులలో అవును అనే సమాధానం వస్తుంది. వివరాలోకి వెళ్ళితే... ఖమ్మం నగర కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. తీవ్ర ఉత్కంఠ నడుమ చేపట్టిన డివిజన్ అధ్యక్షుల నియామకాల వ్యవహారం పార్టీలో తీవ్ర దుమారాన్ని రేపుతోంది. ఏళ్ల తరబడి పార్టీ కోసం చెమటోడ్చిన పాత కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను తీవ్ర నిర్లక్ష్యానికి గురిచేశారంటూ అసంతృప్తి జ్వాలలు రగులుతున్నాయి. పార్టీ నిబంధనలను, స్థానిక క్యాడర్ అభిప్రాయాలను బొందపెట్టి ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకున్నారని సీనియర్ కాంగ్రెస్ నేతలు మండిపడుతున్నారు. అదే విధంగా ఖమ్మం కాంగ్రెస్ వర్గాల్లో



జరుగుతున్న ప్రచారం ప్రకారం ఈ నియామకాల్లో స్థానిక మంత్రి తుమ్మల వారుసుడు ప్రధాన అనుచరులే, వారి కోటరీ ఆధిపత్యమే నడిచిందని స్థానిక నాయకులు ఆరోపిస్తున్నారు. మంత్రి కుమారుని ప్రధాన అనుచరుడి సొంత వర్గానికే,వారికి అడుగులకు మడుగులొత్తిన వారికే డివిజన్ అధ్యక్ష పదవులను కట్టబెట్టారని కార్యకర్తలు బహిరంగంగానే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా, ఈ పదవుల పందేరంలో భారీగా మనీ చేతులు మారాయనే జోరుగా ప్రచారం సాగుతుండటం పార్టీ శ్రేణుల్లో మరింత కలకలం రేపుతోంది. అర్హత, కష్టం, నిబద్ధత కంటే మనీ, వ్యక్తిగత విధేయతలకే ప్రాధాన్యత ఇచ్చారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**- మాజీ కార్పొరేటర్లలో ఆందోళన, కార్పొరేషన్ టికెట్లపై బెంగే...!**

ఇప్పుడు డివిజన్ అధ్యక్ష పదవులు దక్కించుకున్న వారికే రాబోయే నగరపాలక సంస్థ ఎన్నికల్లో కార్పొరేటర్ టికెట్లు కేటాయిస్తారనే ప్రచారం స్థానికంగా తీవ్రంగా సాగుతోంది. దీంతో తాజా, మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు తీవ్ర ఆగ్రహం, ఆందోళన చెందుతున్నారు. "పార్టీ కోసం కష్టకాలంలో నిలబడి పనిచేసిన కేడర్‌ను పక్కనబెట్టి, కొత్తగా వచ్చి వర్గ రాజకీయాలు చేసే వారికి పదవులు ఇస్తే భవిష్యత్తులో పార్టీ కోసం ఎవరు పనిచేస్తారు?" అని అసంతృప్తి వర్గాలు ఘాటుగా ప్రశ్నిస్తున్నాయి అయితే ఈ వివాదం కాస్తా సోషల్ మీడియా వేదికగా రచ్చరచ్చగా మారింది. కాంగ్రెస్ పార్టీకి చెందిన వివిధ వాట్సాప్ గ్రూపులు, సోషల్ మీడియా వేదికల్లో అనుకూల, ప్రతికూల వర్గాలు పరస్పరం విమర్శలు చేసుకుంటూ పొట్టు పొట్టుగా తిట్టుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక పోస్టులు నెట్టింట వైరల్‌గా మారాయి,పరిస్థితి ఎంతవరకు వెళ్లిందంటే.. తీవ్ర మనస్తాపానికి గురైన కొందరు కార్యకర్తలు, ద్వితీయ శ్రేణి నాయకులు "జై కేసీఆర్.. జై బీఆర్ఎస్" అంటూ నినాదాలు చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. త్వరలోనే బీఆర్ఎస్ పార్టీలోకి పోతామంటూ బహిరంగంగా హెచ్చరికలు జారీ చేస్తుండటంతో కాంగ్రెస్ అధిష్ఠానం ఉలిక్కిపడింది.

**- డిసిసి అధ్యక్షునికి ఫిర్యాదుల వెల్లువ, పిసిసి పీఠానికి ఎక్కనున్న రచ్చ**

డివిజన్ అధ్యక్షుల ఎంపికలో జరిగిన అన్యాయంపై జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) అధ్యక్షులు నూతి సత్యనారాయణకు బాధితులు, సీనియర్ నాయకుల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తు తున్నాయి. ఈ విషయంపై స్థానిక నాయకత్వం




నుండి సరైన స్పందన రాకపోతే, త్వరలోనే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ (టిపిసిసి) అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను నేరుగా కలిసి నగర కాంగ్రెస్‌లో జరుగుతున్న అక్రమాలు, మంత్రి కుమారుని అనుచరుల జోక్యం, అసలైన కాంగ్రెస్ కార్యకర్తలకు జరుగుతున్న అన్యాయంపై సమగ్ర ఆధారాలతో ఫిర్యాదు చేసేందుకు పాత కాంగ్రెస్ నాయకులు సన్నాహాలు చేస్తున్నారు. అయితే ఈ పరిణామాలు ఇలాగే కొనసాగితే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల సమయానికి నగర కాంగ్రెస్‌లో ఈ స్థాయి వర్గపోరు పార్టీకి కోలుకోలేని దెబ్బ తీసే అవకాశం ఉందని రాజకీయ మేధావులు భావిస్తున్నారు. మంత్రి నుంచి, పార్టీ అధిష్ఠానం నుంచి అధికారిక వివరణ వచ్చి, పాత-కొత్త కలయికను సమన్వయం చేయకపోతే ఖమ్మం నగర కాంగ్రెస్‌లో భారీ వికెట్లు పడటం ఖాయంగా కనిపిస్తోంది. మరోవైపు ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గంలో మంత్రితో పాటు, మంత్రి తనయుడు పేరుతో అనేక దందాలు, సెటిల్ మెంట్, ఇంకా అనేక విషయాల్లో కలగ జేసుకుంటూ ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్న తీరు ఇప్పుడు పెద్ద తలనొప్పిగా మారింది అనే ఆరోపణలు సర్వత్ర వినపిస్తోంది. ఇప్పటికైనా స్వయంగా మంత్రి తుమ్మల కలగజేసుకొకపోతే అధికార పార్టీకి పెద్ద నష్టం జరగటం ఖాయమని తెలుస్తుంది.

## స్వచ్ఛ మారథాన్‌తో విజయవాడలో ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన

**స్వచ్ఛ మారథాన్‌ను ప్రారంభించిన ఎంపీ చిన్ని, స్వచ్ఛశీధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి**



విజయవాడ, అక్టోబర్ 2(నేటి శుభోదయ):-ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం లో పరిశుభ్రమైన విజయవాడ, ఆరోగ్యవంతమైన సమాజం లక్ష్యంగా నిర్వహించిన స్వచ్ఛ మారథాన్‌ను ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ప్రారంభించారు. 5కే, 10కే రన్‌లలో దేశవ్యాప్తంగా 22 రాష్ట్రాల నుంచి సుమారు 10 వేల మంది పాల్గొనడం పట్ల ఎంపీ చిన్ని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జుంబా నృత్యంలో పాల్గొని యువతలో ఉత్సాహం నింపారు.ఈ సందర్భంగా ఎంపీ చిన్ని మాట్లాడుతూ విజయవాడ అంటేనే ప్రత్యేకమైన వైబ్రేషన్ అని, ఈ నగరంలో పుట్టి పెరిగిన ప్రతి ఒక్కరూ విజయవాడను గర్వంగా చెప్పుకుంటారని అన్నారు. విజయవాడకు స్వచ్ఛత, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణలోనూ ప్రత్యేక గుర్తింపు తీసుకురావాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.గాంధీ జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ మారథాన్ కేవలం ఒక రన్ మాత్రమే కాదని, స్వచ్ఛతపై ప్రజల్లో అవగాహన, ఆరోగ్యకరమైన జీవనశైలిపై చైతన్యం, సమాజంలో భాగస్వామ్య భావన పెంపొందించే కార్యక్రమమని ఎంపీ చిన్ని పేర్కొన్నారు. యువత, మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం సంతోషకరమన్నారు.గత ఏడాది ప్రారంభించిన స్వచ్ఛ మారథాన్‌కు వచ్చిన స్పందనతో ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిందని తెలిపారు. ఈ ఏడాది 22 రాష్ట్రాల నుంచి 10 వేల మంది పాల్గొనడం విజయవాడకు లభించిన ప్రత్యేక గౌరవంగా పేర్కొన్నారు.విజయవాడను స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన నగరంగా తీర్చిదిద్దడంలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని అన్నారు. నగర పరిశుభ్రత కేవలం ప్రభుత్వ శాఖల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతగా స్వీకరించాలని పిలుపునిచ్చారు.స్వచ్ఛ మారథాన్‌ను విజయవంతం చేసేందుకు కృషి చేసిన స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్, అధికారులు, సిబ్బంది, నిర్వాహకులు, స్పాన్సర్లు, వాలంటీర్లు, పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ఎంపీ చిన్ని కృతజ్ఞతలు తెలిపారు.విజయవాడ ఉత్సవ్--2.0ను కూడా నగర ప్రజల భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించనున్నామని తెలిపారు. పున్నమి ఘాట్, మాకినేని బసవపున్నయ్య స్టేడియం, సిద్ధార్థ ఫార్మా కళాశాలలో ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. దసరా అంటే విజయవాడ గుర్తుకు వచ్చేలా నగర వైభవాన్ని దేశవ్యాప్తంగా చాటేందుకు విజయవాడ ఉత్సవ్ ఒక వేదికగా నిలుస్తుందని అన్నారు.మారథాన్‌తో పాటు నగరంలో జరిగే అన్ని కార్యక్రమాల్లో ప్రజలు భద్రతా నిబంధనలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎంపీ చిన్ని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో స్వచ్ఛంధ్ర కార్పోరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరాం, ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్, బొండా సిద్దార్ధ,స్వచంధ్రా ఎండి సునీల్ కుమార్ రెడ్డి, వి ఎమ్ సి కమిషనర్ ధ్యాన్ చంద్, పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు, హెచ్డీఎఫ్సి స్టేట్ హెడ్ పవన్, తదితరులు పాల్గొన్నారు

## ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నేత పసుమర్తి చంద్రరావుకు గ్రాండ్ వెల్‌కమ్





కల్లూరు, అక్టోబర్ 2, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘంఅధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్రరావు విదేశీ పర్యటన ముగించుకొని తన స్వగ్రామమైన కల్లూరుకు చేరుకున్నారు. ఈ సందర్భంగా శు క్రవారంకల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు పెద్ద బోయిన నరసింహారావు, ఉబ్బన రాంబాబు, బీరవల్లి మాధవ్, గుండ్ల పుల్లారావు, దాసరి సుధారాణి,యాసా నాగమణి శ్రీకాంత్,ఖమ్మం పాటి రాధా వీరస్వామి,శీలం స్వాతి భాస్కర్ రెడ్డి, కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు, కల్లూరు పట్టణ ఆర్యవైశ్య కమిటీ సభ్యులు,అభిమానులు చంద్రరావుకు ఘన స్వాగతం పలికారు.కల్లూరు చేరుకున్న ఆయనకు పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్రరావు మాట్లాడుతూ.విదేశీ పర్యటన ముగించుకుని వచ్చిన తనకు ఇంతటి ఘన స్వాగతం పలకడం చాలా సంతోషంగా ఉందన్నారు.తనపై చూపిస్తున్న ప్రేమాభిమానాలకు గానూ స్వాగతం పలకడానికి వచ్చిన కాంగ్రెస్ నాయకులకు, ఆర్యవైశ్య సోదరులకు, అభిమానులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ అధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం పాల్గొన్న రాష్ట్ర నాయకులు



విజయవాడ, అక్టోబర్ 2 (నేటి శుభోదయ):-విజయవాడ లోని పాయకాపురం, రైతు బజార్ వద్ద శుక్రవారం ఉదయం స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొలుత రాష్ట్ర బీజేపీ ఇంఛార్జ్ డా. ప్రభారీ అరవింద్ సింగ్ భదోరియా స్వచ్ఛ భారత్ అభియాన్ గాంధీ, శాస్త్రి జయంతి వేడుకలు, మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని పురస్కరించుకుని వారికి నివాళులు అర్పించి తదనంతరం నిర్వహించిన సభలో స్వచ్ఛ భారత్ ప్రాముఖ్యతను వివరించారు. కమల్ హాసన్‌పై విజయం సాధించిన వనతి శ్రీనివాసన్ ను ప్రత్యేకంగా అభినందిస్తూ సభనుప్రారంభించారు.70 నుంచి 80 శాతం అనారోగ్యాలకు అపరిశుభ్రతే ప్రధాన కారణమని ఆయన పేర్కొన్నారు. ఈ సమస్యను రూపుమాపేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వచ్ఛ భారత్ అభియాన్‌ను ఒక సంకల్పంగా తీసుకున్నారని తెలిపారు. స్వచ్ఛ భారత్ మిషన్ వల్ల వ్యాధుల తీవ్రత తగ్గిందని, దీని ఫలితంగా వైద్య బడ్జెట్ భారం కూడా తగ్గిందని సభలో ఉన్న వైద్యులు సైతం అంగీకరించారని అరవింద్ భదోరియా వివరించారు. నేటి పిల్లలు ప్రయాణాల్లో చెత్తను రోడ్లపై పారేయకుండా, తమ వద్దే ఉంచుకుని డస్ట్ బిన్ కనిపించినప్పుడు మాత్రమే అందులో వేస్తున్నారని, ఇది ఒక గొప్ప సానుకూల మార్పు అని కొనియాడారు. ఇది దేశవ్యాప్తంగా ఒక జన జాగరణ మరియు జన విశ్వాస ఉద్యమంగా మారిందని తెలిపారు.స్వచ్ఛ భారత్ అనేది కేవలం ఒక రోజు కార్యక్రమం కాదని, అది మన అంతరాత్మకు సంబంధించిన విషయమని స్పష్టం చేశారు. ఒక వ్యక్తి పరిశుభ్రంగా ఉంటే కుటుంబం, కుటుంబం ద్వారా సమాజం, సమాజం ద్వారా దేశం మొత్తం (గ్రామాలు, నగరాలు) పరిశుభ్రంగా మారుతాయని అన్నారు. ప్రధాని మోదీ కుంభమేళాలో పారిశుద్ధ్య కార్మికుల కాళ్లు కడిగి వారికి దేశంలో ఎవరూ ఇవ్వని అత్యున్నత గౌరవం ఇచ్చారని గుర్తుచేశారు. నిరంతరం పరిశుభ్రత కోసం పాటుపడుతున్న సోదరీమణులకు కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ ఉద్యమాన్ని ఇదే స్ఫూర్తితో ముందుకు తీసుకెళ్లాలని అరవింద్ సింగ్ భదోరియా పిలుపునిచ్చారు.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సహ ఇంఛార్జ్ శ్రీమతి వానతి శ్రీనివాస్ మాట్లాడుతూ బిజెపి స్వచ్ఛ భారత్ కార్యక్రమం - పౌర బాధ్యత, పట్టణ పార్కుల పునరుద్ధరణ, స్వచ్ఛ భారత్ పారిశుధ్య కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడిందని అన్నారు. మహామంత్రి రాధికతో పాటు పలువురు అంకితభావం గల పార్టీ కార్యకర్తలు చురుగ్గా పాల్గొన్నారు. స్థానిక పార్కును శుభ్రపరచడం ద్వారా ఈ ప్రచారం, విస్తృత లక్ష్యాలను ఆచరణాత్మకంగా ప్రదర్శించారు.స్వచ్ఛ భారత్ అనేది కేవలం ఒక రోజు కార్యక్రమం కాదు, ఇది 'వికసిత్ భారత్' (అభివృద్ధి చెందిన భారతదేశం) నిర్మాణానికి అవసరమైన ఒక దీర్ఘకాలిక దృక్పథం. దక్షిణాది రాష్ట్రాల్లో వేగంగా జరుగుతున్న పట్టణీకరణ దృష్ట్యా, పౌరులు తమ రోజువారీ అలవాట్లలో, ముఖ్యంగా చెత్తను వేరుచేయడం, పారవేయడంలో మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని. పరిసరాల పరిశుభ్రత అనేది కేవలం ప్రభుత్వ అధికారుల బాధ్యత మాత్రమే కాదు, ఇది అందరి సామాజిక బాధ్యత. అని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వచ్ఛ భారత్ ఉద్యమాన్ని ప్రారంభించినప్పటి నుండి, పారిశుధ్య కార్మికులకు సమాజంలో గౌరవం పెరగడమే కాకుండా, వారి జీతాలు మరియు మెరుగైన జీవన ప్రమాణాలతో వారి పట్ల సానుభూతి పెరిగిందని, పట్టణ ప్రాంతాల్లోని చిన్న చిన్న కాలనీ పార్కులను చెత్త డంపింగ్ యార్డులుగా మార్చడం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.స్థానిక పార్కులను డంపింగ్ గ్రౌండ్‌లుగా దుర్వినియోగం చేయకుండా పౌరులు అప్రమత్తంగా ఉండి, అడ్డుకోవాలని గట్టిగా కోరారు. శుభ్రపరిచిన పార్కును సమాజం కోసం ఒక ఆహ్లాదకరమైన ప్రదేశంగా ఉంచాలని ప్రజలకు, సంబంధిత ప్రభుత్వ అధికారులకు నాయకులు విజ్ఞప్తి చేసారు. పునరుద్ధరించబడిన ప్రాంతాలు మళ్లీ డంపింగ్ యార్డులుగా మారకుండా నిరంతర కృషి అవసరమని వారు నొక్కిచెప్పారు, అలాగే ఈ సంబంధిత అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.అనంతరం బిజెపి నాయకులు పారిశుధ్య కార్మికులకు పూలతో శాలువాలతో సత్కరించి,నూతన వస్త్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి నూకల మధుకర్ జీ,బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు లక్ష్మి ప్రసన్న,నాగోతు రమేష్ నాయుడు,సన్నారెడ్డి దయాకర్ రెడ్డి,బిజెపి హెడ్ క్వాటర్ ఇంఛార్జ్ ఉప్పలపాటి శ్రీనివాసరాజు,బిజెపి అధికార ప్రతినిధి షేక్ బాజి,బిజెపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ ,నార్ని తాతాజీ,బిజెపి రాష్ట్ర నాయకులు పనతాల సురేష్,సయ్యద్ బాష,కిలారు దిలీప్ ,ముప్పల సుబ్బయ్య ,లాకా వెంగళరావు, బిజెపి ఎన్టీఆర్ జిల్లా నాయకులు కొలపల్లి గణేష్,పిట్టల గోవిందు, నామిశెట్టి వెంకట్, బొమ్మదేవర రత్నకుమారి, కరినాగల,వీఎఖ పద్మజ,క్ష్మి,సర్వసిద్ధిరాజు, గంగాధర్, రమేష్ రాజు ,ప్రవీన్ రాంక తదితరులు పాల్గొన్నారు.

## బీసీల రాజకీయ సాధికారతే టీడీపీ లక్ష్యం.

### 34 శాతం రిజర్వేషన్ల కోసం న్యాయపోరాటం కొనసాగిస్తాం

**: గద్దె అనురాధ**



విజయవాడ, అక్టోబర్ 2(నేటి శుభోదయ):- బీసీలకు రాజకీయ సాధికారత కల్పించడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న విషయంలో కూటమి ప్రభుత్వం ఎక్కడా వెనక్కి తగ్గదని, బీసీలకు న్యాయం జరిగే వరకు న్యాయపోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. బీసీలకు రాజకీయంగా సముచిత ప్రాతినిధ్యం కల్పించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో నెం.105, 1065లను జారీ చేసిందని అనురాధ తెలిపారు. అయితే ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ వైకాపా వారు న్యాయస్థానాలను ఆశ్రయించడంతో ప్రస్తుతం న్యాయపరమైన అంశం తలెత్తిందన్నారు. హైకోర్టు తీర్పును గౌరవిస్తూనే, బీసీలకు న్యాయం జరిగేలా సుప్రీంకోర్టును ఆశ్రయించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఇది కేవలం రిజర్వేషన్ల అంశం కాదని.. బీసీలకు దక్కాల్సిన రాజకీయ ప్రాతినిధ్యం, వారి రాజకీయ భవిష్యత్తుకు సంబంధించిన అంశమని గద్దె అనురాధ పేర్కొన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలైతే గ్రామస్థాయి నుంచి బీసీల నాయకత్వానికి మరిన్ని అవకాశాలు లభిస్తాయని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు కాకపోవడం వల్ల సుమారు 16,800 మంది బీసీలు రాజకీయ పదవుల అవకాశాలను కోల్పోయారని ఆమె పేర్కొన్నారు. బీసీలకు జరిగిన నష్టాన్ని సరిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం 34 శాతం రిజర్వేషన్లను పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టిందన్నారు. బీసీల రాజకీయ సాధికారత విషయంలో టీడీపీకి ప్రత్యేకమైన చరిత్ర ఉందని అనురాధ అన్నారు. ఎన్టీఆర్ హయాం నుంచే బీసీలకు రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తూ టీడీపీ ముందుకు సాగుతోందని, 1987లో 20 శాతం, 1995లో 34 శాతం రిజర్వేషన్లు కల్పించిన విషయాన్ని గుర్తుచేశారు. బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడం టీడీపీకి కేవలం ఎన్నికల సమయంలో చెప్పే మాట కాదని, దశాబ్దాలుగా అమలు చేస్తున్న విధానమని అన్నారు. బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా కాకుండా రాజకీయ నిర్ణయ ప్రక్రియలో భాగస్వాములుగా, రాజ్యాధికారంలో భాగస్వాములుగా చేయాలన్నదే టీడీపీ విధానమని అనురాధ తెలిపారు. సమాజంలో గణనీయమైన సంఖ్యలో ఉన్న బీసీలకు తగిన రాజకీయ అవకాశాలు కల్పించినప్పుడే నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుందని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బీసీల సామాజిక, రాజకీయ, ఆర్థిక అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తున్నారని ఆమె పేర్కొన్నారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు న్యాయపరంగా అందుబాటులో ఉన్న ప్రతి అవకాశాన్ని ప్రభుత్వం వినియోగించుకుంటుందని తెలిపారు. బీసీలకు అండగా నిలిచింది టీడీపీ భవిష్యత్తులోనూ బీసీల రాజకీయ సాధికారత కోసం నిలబడేది టీడీపీయే అని గద్దె అనురాధ స్పష్టం చేశారు.

## రామన్నపేటలో ఘనంగా అయ్యప్ప దీక్షలు విజయ గణపతి ఆలయంలో పీఠం ఏర్పాటు

**- అన్నదానాన్ని ప్రారంభించిన నగర ఏసీపీ రమణమూర్తి**



ఖమ్మం, అక్టోబర్ 2, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలోని 60వ డివిజన్ రామన్నపేటలో అయ్యప్ప స్వాముల దీక్షా ధారణ శుక్రవారం భక్తిశ్రద్ధల నడుమ వైభవంగా ప్రారంభమైంది. గురుస్వామి గొలుసుల తిరుమలరావు ఆధ్వర్యంలో మొత్తం 47 మంది భక్తులు స్వామివారి మాలధారణ చేసి దీక్ష స్వీకరించారు. ఈ సందర్భంగా స్థానిక విజయ గణపతి ఆలయంలో అయ్యప్ప పీఠాన్ని ఏర్పాటు చేసుకున్నారు. తొలిరోజు ధరావత్ రాజు సౌజన్యంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని నగర ఏసీపీ రమణమూర్తి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. తొలుత అక్కడ నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, చింతకాయల అంజయ్య, తాడబోయిన రాంబాబు, కట్ల నరసింహారావు, బార్ అనిల్, అయితనబోయిన వెంకట్రావు, ధరావత్ సాయితో పాటు టీయూడబ్ల్యూజేఎఫ్ నాయకులు కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, దువ్వా సాగర్ తదితరులు పాల్గొన్నారు.



## యాడికిలో ఘనంగా మహాత్మా గాంధీ 157వ జయంతి వేడుకలు



యాడికి, అక్టోబర్ 02 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ 157వ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్యవైశ్య వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం నుంచి ఆర్యవైశ్య సంఘం సభ్యులు, యువకులు భారీ సంఖ్యలో తరలివచ్చి పురవీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. దేశం కోసం గాంధీజీ అందించిన సేవలను స్మరిస్తూ పట్టణ ప్రధాన వీధుల గుండా సాగిన ఈ ర్యాలీలో పలువురు దేశభక్తి నినాదాలు చేశారు.?అనంతరం మెయిన్ రోడ్డులోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. 'జాతిపిత మహాత్మా గాంధీకి జై' అంటూ చేసిన నినాదాలతో ఆ ప్రాంతం మార్మోగింది. పురోహితులు బట్టు స్వామి ఆధ్వర్యంలో వేదమంత్రాల నడుమ ప్రత్యేక పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. గాంధీజీ అహింసా మార్గాన్ని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో అలవర్చుకోవాలని ఈ సందర్భంగా వక్తలు గుర్తుచేశారు. ఈ వేడుకల ఆనందాన్ని పంచుతూ స్థానిక ప్రజలకు, బాటసారులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ?ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు, యువకులు బంగారు బాల ఆదిత్య, పవన్ రాజు, రవితేజ, శేఖర్, రంగా, శ్రీహరి, విశ్వనాథ్, ప్రదీప్, మురళీ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమమును దిగ్విజయంగా పూర్తి చేశారు..

## గాంధీజీ చూపిన సత్యం, అహింసా మార్గంలో పయనిద్దాం, స్వచ్ఛతతో కూడిన సమాజ నిర్మాణమే గాంధీజీకి నిజమైన నివాళి

**-ఎమ్మెల్యే బొండా ఉమా**




విజయవాడ, అక్టోబర్ 2(నేటి శుభోదయ):- స్వాతంత్ర్య సమరయోధులు, జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి ల జయంతి సందర్భంగా సెంట్రల్ లోని 24వ డివిజన్ కస్తూర్బాయ్ పేట గాంధీ బొమ్మ సెంటర్ వద్ద మహాత్మ గాంధీ విగ్రహం వద్ద 33వ డివిజన్ సత్యనారాయణపురం శివాజీ కేఫ్ సెంటర్ నందు, పైపుల రోడ్డు వద్ద గల మహాత్మా గాంధీ గారి విగ్రహం వద్ద ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాలకు చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం పేదలకు దుప్పట్లు, మిఠాయిలు, ఫ్రూట్స్ పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ జాతిపిత, పూజ్య బాపూజీ మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి దేశ ప్రజల తరఫున ఘన నివాళులు అర్పిస్తున్నామని తెలిపారు. మహాత్మా గాంధీ సత్యాగ్రహం, అహింసా మార్గాలను ఆయుధాలుగా చేసుకుని దేశ స్వాతంత్ర్య ఉద్యమాన్ని ముందుకు నడిపించారని, అహింసే మన మార్గం అనే గొప్ప సందేశాన్ని ప్రపంచానికి అందించారని పేర్కొన్నారు. గాంధీజీ చూపిన శాంతి, సత్యం, అహింసా సిద్ధాంతాలు ఎప్పటికీ మనకు మార్గదర్శకంగా నిలుస్తాయన్నారు. గ్రామ స్వరాజ్యం గురించి గాంధీజీ కన్న కలలను సాకారం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. గ్రామాలు, డివిజన్లు, పట్టణాలు పరిశుభ్రంగా ఉండాలని, మన పరిసరాలను మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలని గాంధీజీ ఆకాంక్షించారని తెలిపారు.గాంధీజీ కలలైన స్వచ్ఛతను సాకారం చేసే దిశగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని చేపట్టి ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున అమలు చేస్తున్నారని పేర్కొన్నారు.స్వచ్ఛమైన పరిసరాలు, పరిశుభ్రమైన గ్రామాలు, పరిశుభ్రమైన డివిజన్లతో ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడమే గాంధీజీకి నిజమైన నివాళి అని అన్నారు.భవిష్యత్‌లో రాబోయే తరాలకు కూడా మహాత్మా గాంధీ శాంతి, సత్యం, అహింసా సిద్ధాంతాలను బోధించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. దేశం కోసం గాంధీజీ చేసిన సేవలను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలని, భావితరాలకు ఆయన సేవలు, సిద్ధాంతాలను అందించాలని పిలుపునిచ్చారు.పైపుల్ రోడ్ సెంటర్‌లో మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి, అప్పటి కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ , గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఆవిష్కరింపజేసిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు.తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో గాంధీజీ విగ్రహ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని, అప్పటి నుంచి గాంధీజీ జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం ఆయనకు ఘనంగా నివాళు లు అర్పిస్తూ వస్తున్నామని ఉమా తెలిపారు. మహాత్మా గాంధీ చూపిన గాంధేయ మార్గంలో నడుస్తామని, గాంధీజీ ఆశయాల సాధన కోసం నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, సెంట్రల్ నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు, డివిజన్ పార్టీ అధ్యక్షులు, ఇన్చార్జులు, ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## యాడికి మండలానికి 'స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర' అవార్డుల పంట

**వేములపాడు, రాయలచెరువు గ్రామాలకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారాలు**




యాడికి, అక్టోబర్ 02 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : స్వచ్ఛత మరియు అభివృద్ధిలో యాడికి మండలం మరోసారి తన ప్రత్యేకతను చాటుకుంది. గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో 'స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర అవార్డులు-2026' కింద మండలంలోని వేములపాడు మరియు రాయలచెరువు గ్రామాలకు జిల్లా కలెక్టర్ ప్రతిష్టాత్మక పురస్కారాలను అందజేశారు. గ్రామాలు పరిశుభ్రతను పాటించడంలో, పచ్చదనాన్ని పెంపొందించడంలో మరియు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంలో చూపిన ప్రతిభను గుర్తించి ఈ అవార్డులు ప్రకటించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు కృషి చేసిన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది మరియు గ్రామస్తులను పలువురు అభినందించారు. ఈ గుర్తింపు తమ గ్రామాల అభివృద్ధికి మరింత స్ఫూర్తినిచ్చిందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు..

## యువ నాయకులు బొండా సిద్ధార్థకు మేయర్ టికెట్ ఇవ్వాలని రజక సంఘాల ఏకగ్రీవ తీర్మానం, యువ, విద్యావంతమైన నాయకత్వంతో విజయవాడ మరింత అభివృద్ధి చెందుతుంది




విజయవాడ, అక్టోబర్ 2(నేటి శుభోదయ):- 27వ డివిజన్ దుర్గాపురం రజక కళ్యాణమండపం లో రజక సంఘాల ఉమ్మడి వేదిక ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బొండా సిద్ధార్థ కు విజయవాడ మేయర్ గా అవకాశం కల్పించాలని రజక సంఘాల పెద్దలు మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో రజక చైతన్య సేవ సంస్థ అధ్యక్షులు కొండపల్లి రూప్ కుమార్ ( నాని ). నయినవారపు చలం, రజక నాయకులు . భవిరి సింహాచలం రజక రాష్ట్ర నాయకులు వాళ్తేరూ దుర్గ ప్రసాద్, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ విజయవాడ నగర మేయర్ అభ్యర్థిగా బొండా సిద్ధార్థకు అవకాశం కల్పించాలనే అంశంపై నగరంలోని వివిధ రజక సంఘాలు, రజక నాయకులు, రజక కుటుంబాల అభిప్రాయాలను తెలియజేయడానికి ఈ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. విజయవాడ నగరం ఆంధ్రప్రదేశ్‌లో అత్యంత కీలకమైన నగరమని, అమరావతి రాజధాని ప్రాంతానికి అత్యంత సమీపంలో ఉన్న ఈ నగరాన్ని మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. నగరంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, రహదారులు, పారిశుద్ధ్యం, పార్కులు, వీధి దీపాలు, తాగునీరు, మౌలిక వసతులు వంటి అనేక అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సి ఉందన్నారు. నగరాన్ని అన్ని రంగాల్లో సమగ్రంగా అభివృద్ధి చేయాలంటే ప్రజలతో నిరంతరం మమేకమై పనిచేసే సమర్థవంతమైన నాయకత్వం అవసరమని తెలిపారు. బొండా సిద్ధార్థ యువకుడు, విద్యావంతుడు కావడంతో పాటు ప్రజా సమస్యలపై అవగాహన కలిగి ఉన్నారని రజక సంఘాల నాయకులు పేర్కొన్నారు. విదేశాల్లో వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్నప్పటికీ గత అనేక సంవత్సరాలుగా రాజకీయ, సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని తెలిపారు. తన తండ్రి, ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు రాజకీయ ప్రస్థానంలో గత 15 సంవత్సరాలుగా కీలకంగా పనిచేస్తూ, నియోజకవర్గంలోని ప్రతి ప్రాంతంలో ప్రజలకు పరిచయమయ్యారని చెప్పారు. బొండా సిద్ధార్థ ఆధ్వర్యంలో యువత, విద్యార్థులు, పేదలు, నిరుపేద కుటుంబాలకు ఉపయోగపడే అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అమలు చేస్తున్న ౹ా-4 విధానం ద్వారా పేద కుటుంబాలకు జీవనోపాధి కల్పించే కార్యక్రమాల్లో కూడా బొండా సిద్ధార్థ చురుకుగా పాల్గొంటున్నారని పేర్కొన్నారు. ప్రజలకు కేవలం రాజకీయ నాయకుడిగా కాకుండా సేవా కార్యక్రమాల్లో భాగస్వామిగా నిలుస్తున్నారని అన్నారు. విజయవాడ నగరానికి భవిష్యత్‌లో మరింత ఆధునిక రూపాన్ని తీసుకురావాలంటే యువ నాయకత్వానికి ప్రాధాన్యత ఇవ్వాలని వారు కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమంతో పాటు యువతకు అవకాశాలు కల్పించే దిశగా ముందుకు సాగుతున్నారని, అదే విధంగా విజయవాడ నగరానికి కూడా యువ నాయకత్వం అవసరమని తెలిపారు. మంత్రి నారా లోకేష్ యువతను రాజకీయాల్లోకి ప్రోత్సహిస్తూ, యువ నాయకత్వానికి ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో విజయవాడ మేయర్ అభ్యర్థిగా బొండా సిద్ధార్థకు అవకాశం కల్పించాలని రజక సంఘాల తరఫున కోరుతున్నామని చెప్పారు.బొండా సిద్ధార్థకు మేయర్ అభ్యర్థిగా అవకాశం కల్పిస్తే విజయవాడ నగర అభివృద్ధికి కొత్త ఆలోచనలు, ఆధునిక ప్రణాళికలు తీసుకువచ్చి నగరాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లే అవకాశం ఉంటుందని రజక సంఘాల నాయకులు తెలిపారు. అన్ని వర్గాలను కలుపుకొని, అన్ని ప్రాంతాల సమస్యలను తెలుసుకొని పరిష్కరించే విధంగా పనిచేస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.బొండా సిద్ధార్థకు మేయర్ అభ్యర్థిగా అవకాశం కల్పించాలనే డిమాండ్‌పై రజక సంఘాల నాయకులు ఏకగ్రీవంగా తమ మద్దతును ప్రకటించారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లేందుకు వినతిపత్రం సమర్పించడంతో పాటు అపాయింట్‌మెంట్ తీసుకుని తమ విజ్ఞప్తిని వ్యక్తిగతంగా తెలియజేస్తామని తెలిపారు. అంతేకాకుండా రాబోయే రోజుల్లో విజయవాడ నగరంలోని వివిధ వర్గాలు, సామాజిక సంఘాలు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులతో సమావేశాలు నిర్వహించి బొండా సిద్ధార్థకు మేయర్ అభ్యర్థిగా అవకాశం కల్పించాలనే తమ అభిప్రాయాన్ని తెలియజేస్తామని చెప్పారు.విజయవాడ నగర అభివృద్ధి కోసం యువ, విద్యావంతమైన నాయకత్వాన్ని ముందుకు తీసుకురావాల్సిన సమయం ఆసన్నమైందని, అందుకే బొండా సిద్ధార్థకు మేయర్ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని రజక సంఘాల తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు, మంత్రి నారా లోకేష్ కు విజ్ఞప్తి చేస్తున్నామని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో రజక సంఘాల నాయకులు మాచర్ల గోపి,పతివాడ రాము, గాతవలస మురళి, మంటాడు శివ, మల్లంపల్లి సురేష్. .చందలూరి నాగయ్య, .ఆధాపాక అప్పారావు, నారాయణ. అంతరకొండ సత్యనారాయణ. భీమవరపు కోటేశ్వరరావు, ఆవులమంద వీరబాబు..రొంపవలస అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఏజెంట్ల ఐక్యత వల్లే మెడిక్లెయిమ్ పెంపుదల సాధ్యమైంది : ఆకుల గాంధీ



ఖమ్మం, అక్టోబర్ 2, నేటి శుభోదయ ::: ఏజెంట్లు ఐకమత్యంతో ముందుకు సాగడం వల్లే మెడిక్లెయిమ్,గ్రూప్ ఇన్సూరెన్స్ పెంపుదల సాధ్యమైనదని అఖిల భారత జీవిత బీమా ఏజెంట్ల సమాఖ్య (లియాఫీ) నాయకులు ఆకుల గాంధీ చెప్పారు. జాతిపిత మహాత్మాగాంధీ జయంతి రోజునే సమాఖ్య ఆవిర్భావం జరిగింది.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఏజెంట్లు ప్రతి ఏటా సమాఖ్య ఆవిర్భావ దినోత్సవాన్ని (ఫౌండేషన్ డే)జరుపుకుంటారు. ఫౌండేషన్ డేలో భాగంగా శుక్రవారం ఖమ్మంలోని జీవిత బీమా కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమానికి ఆకుల గాంధీ ముఖ్య అతిథిగా హాజరై కొబ్బరికాయ కొట్టి జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. మెడిక్లెయిమ్ కు సంబంధించి గతంలో వయో పరిమితి 69 సంవత్సరాల ఉండగా,పోరాడి 75కు, గ్రూప్ ఇన్సూరెన్స్ ను 2 లక్షల నుంచి 5 లక్షల రూపాయలకు పెంచుకోగలిగామని గాంధీ చెప్పారు. మనమందరం మరింత ఐకమత్యంతో ముందుకు సాగుతూ పెండింగ్ సమస్యలను పరిష్కరించు కుందామన్నారు.జీవితబీమా సంస్థ ఖమ్మం శాఖ అధ్యక్షులు రోజా రాజశేఖర్ ఆధ్వర్యాన జరిగిన ఈ కార్యక్రమంలో జోనల్ వైఎస్ ప్రెసిడెంట్ పుసులూరి రమేష్ బాబు, డివిజన్ నాయకులు కోటేరి వెంకట్ రెడ్డి, హరిచంద్, సమన్వయకర్త కాముని రమేష్, శాఖ కార్యదర్శి కే.వీ.రమణ, సీనియర్ నాయకుడు ఏస్.కే.ఏం.సుభానీ తదితరులు పాల్గొన్నారు.

## తాత్కాలిక నియమాకలకు అహ్వానం : ప్రిన్సిపాల్



ఖమ్మం, అక్టోబర్ 2, నేటి శుభోదయ ::: ప్రాజెక్ట్ డైరెక్టర్, సమగ్ర శిక్ష, తెలంగాణ రాష్ట్ర హైదరాబాద్ వారి ఉత్తర్వుల ప్రకారం ఖమ్మం జిల్లాలో ఉన్న 26 పియంశ్రీ పాఠశాలల్లో గెస్ట్ స్పెషల్ నీడ్ ఎడ్యుకేటర్స్ ను తాత్కాలిక ప్రాతి పదికన నియమించుటకు ప్రకటించారు. దరఖాస్తులను ఆయా పియంశ్రీ పాఠశాలల్లో. 3-10-2026 నుండి 8-10-2026 తేదీవరకు ప్రధానో పాధ్యాయులకు, ప్రిన్స్ పాల్ లకు అందించాలి. అర్హతలు బిఇడి స్పెషల్ ఎడ్యుకేషన్ 58255 మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. అర్హతలు నిబంధనలు గురించి పి ఎం శ్రీ పాఠశాలల్లో వివరంగా తెలుసుకోగలరు. స్థానిక అభ్యర్థులకు, మెరిట్ గలవారికి ప్రాధాన్యత వుండునని జిల్లా విద్యా శాఖాధి కారి, ఖమ్మం వారు ప్రకటనలో తెలియ జేసారని పియం శ్రీ జడ్పీహెచ్ ఎస్ మల్లెమడుగు ప్రధానో పాధ్యాయులు కె.సాంబమూర్తి ప్రకటనలో తెలియ జేసారు .

## ఎలక్షన్ కమిషన్ తీరుపై ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలు,అఖిలపక్షం ఆధ్వర్యంలో అక్టోబర్ 8న ఖమ్మంలో భారీ ర్యాలీ

**- 'ఇండియా' కూటమి భాగస్వామ్య పక్షాలు మరియు అఖిలపక్షం ఆధ్వర్యంలో సమర శంఖం**

**- ఎలక్షన్ కమిషన్ ప్రవర్తన, ఓట్ల చోరీకి నిరసనగా ఈ నెల 2 నుంచి 8 వరకు నిరసన కార్యక్రమాలు**

**- పెవిలియన్ గ్రౌండ్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు 10 వేల మందితో ర్యాలీ: అఖిలపక్ష సమావేశంలో తీర్మానం**

**విలేకరుల సమావేశంలో డీసీసీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్**




ఖమ్మం, అక్టోబర్ 2, నేటి శుభోదయ ::: కేంద్రంలోని అధికార భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఒత్తిళ్లకు తలొగ్గి ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా (ఈసీఐ) రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తోందని, ఓటర్ల ఓట్ల చోరీకి పాల్పడుతూ ప్రజాస్వామ్యాన్ని విధ్వంసం చేస్తోందని జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. స్థానిక సంజీవరెడ్డి భవనంలో (జిల్లా కాంగ్రెస్ కార్యాలయం) 'ఇండియా' కూటమిలోని భాగస్వామ్య పక్షాలు, అఖిలపక్ష నాయకులతో కలిసి శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలు ,టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ల ఆదేశాల మేరకు ఈసీ తీరును, మోదీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు ఈ నెల 2 నుంచి 8వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.

**- నిరసన కార్యక్రమాల వివరాలు**

అక్టోబర్ 3, 4 తేదీల్లో, జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో 'ఇండియా' కూటమి పార్టీల సమన్వయంతో సమావేశాలు, విలేకరుల సమావేశాలు, నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తారు. అక్టోబర్ 5, 6, 7 తేదీల్లో, ఖమ్మం నగరంతో పాటు మండల, గ్రామ స్థాయిలో గోడపత్రికలు, పాంప్లెట్లు, మైకుల ద్వారా ఎలక్షన్ కమిషన్ అక్రమాలను వివరిస్తూ విస్తృత ప్రచారం చేపడతారు. అక్టోబర్ 8న భారీ నిరసన ర్యాలీ, నిరసన కార్యక్రమాల్లో భాగంగా 8వ తేదీన ఉదయం 10 గంటలకు ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు దాదాపు 10,000 మందితో భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. ముఖ్యంగా చీఫ్ ఎలక్షన్ కమిషనర్ బీజేపీ తొత్తుగా మారి, ఓట్ల చోరీకి పాల్పడుతూ ప్రతిపక్షాలను దెబ్బతీసేందుకు కుట్రలు చేస్తున్నారని సత్యనారాయణ గౌడ్ అఖిలపక్ష నాయకులతో కలిసి ఆరోపించారు. సీఈసీ తక్షణమే రాజీనామా చేయాలని లేదా ఆయనను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలు, అఖిల పక్షాల బాధ్యులతో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానం మేరకు జిల్లా లోని అన్ని పార్టీల నాయకులు ,కార్యకర్తలు,ప్రజాస్వామిక వాదులు, భావి భారత్ విద్యార్థులు, యువతి,యువకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమమును విజయవంతం చేయాలని అఖిల పక్ష నాయకులు పత్రికా విలేఖరుల సమావేశంలో పత్రికా ముఖంగా కోరారు. ఈ సమావేశంలో అర్బన్ జిల్లా కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు దీపక్ చౌదరితో పాటు సీపీఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సీపీఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, సీపీఐ (న్యూ డెమోక్రసీ) రాష్ట్ర నాయకులు అవునూరి మధు, సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్, టీజేఎస్ నాయకులు గోపగని శంకర్, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) యన్ తిరుమలరావు, సీసీఏ బాధ్యులు రవిమారుతి , బాబు తదితర భాగస్వామ్య పక్షాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## యాడికిలో ఘనంగా మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు



**ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు**

యాడికి అక్టోబర్ 02 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక :యాడికి పట్టణ కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో మరియు కమలపాడు గ్రామంలో లియో క్లబ్, విజన్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ మరియు మాజీ ప్రధాన మంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో విజన్ విద్యాసంస్థల కరస్పాండెంట్ విశ్వనాథ్ మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింసా మార్గాలను విద్యార్థులు జీవితంలో ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. లాల్ బహదూర్ శాస్త్రి రైల్వే మంత్రికాగా జరిగిన ప్రమాదానికి నైతిక బాధ్యత వహిస్తూ తన పదవికి రాజీనామా చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. 'జై జవాన్ - జై కిసాన్' నినాదంతో సైనికులకు, రైతులకు ఆయన అందించిన సేవలను వివరించారు. కఠోర శ్రమే ప్రార్థనతో సమానమని విద్యార్థులకు తెలిపారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని కమలపాడు గ్రామంలో కమలపాడు, వీరన్నపల్లి విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, స్కిట్లు గ్రామ ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో లియో క్లబ్ సభ్యులు, విజన్ విద్యాసంస్థల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..



## రోడ్డు ప్రమాద క్షతగాత్ర కూలీలకు పరామర్శ



ఖమ్మం, అక్టోబర్ 2, నేటి శుభోదయ ::: రఘునాథ పాలెం వద్ద రోడ్డు ప్రమాదానికి గురైై ఖమ్మంలోని ప్రభుత్వ జిల్లా ప్రధాన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కామంచికల్ గ్రామ కూలీలను రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శుక్రవారం సాయంత్రం పరామర్శించారు. దొంతుసరపు భారతమ్మ అనే మహిళా కూలీ మృతి చెందగా ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం చికిత్స పొందుతున్న క్షతగాత్రులు అందరి వద్దకు వెళ్లి.. వారి ఆరోగ్య వివరాలను వైద్యుల ద్వారా తెలుసుకున్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఇప్పటికే వైద్యాధికారులతో ఫోన్లో మాట్లాడారని, మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు తోట వీరభద్రం, నాయకులు ప్రతాపనేని రఘు, తదితరులు పాల్గొన్నారు.

## యాడికిలో వైయస్సార్‌సీపీ గుర్తింపు కార్డుల పంపిణీ

**పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపు**



యాడికి అక్టోబర్ 02 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులకు నూతన గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల వైయస్సార్‌సీపీ సీనియర్ నాయకులు బాలా రమేష్ బాబు స్వయంగా పార్టీ నాయకులు, కార్యకర్తలకు గుర్తింపు కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ కోసం నిరంతరం శ్రమించే ప్రతి కార్యకర్తకు ఈ గుర్తింపు కార్డులు మంచి అండగా నిలుస్తాయని తెలిపారు. రాబోయే కాలంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అందరూ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కార్యకర్తల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చందా చౌడయ్య, మక్కల రామంజి, జూటూరు భాస్కర్ రెడ్డి, రాముడు, రాజశేఖర్, కలమడి కరుణాకర్, చిన్న సందీప్, నాగేంద్ర, ఆనంద్ రెడ్డి, కొండారెడ్డి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమును విజయవంతం చేశారు.

## గాంధీజీ ఆశయాలతో గ్రామాభివృద్ధికి యువత భాగస్వామ్యం

**– పెదకూరపాడులో ఘనంగా 'రిఫార్మ్ ఉత్సవ్ -- గ్రామసభ స్థాయిలో' కార్యక్రమం**




పెదకూరపాడు, అక్టోబర్ 2, నేటి శుభోదయ ::: మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని మేరా యువ భారత్, గుంటూరు ఆధ్వర్యంలో, జన చైతన్య సమితి సహకారంతో 'రిఫార్మ్ ఉత్సవ్ -- గ్రామసభ స్థాయిలో' కార్యక్రమాన్ని పల్నాడు జిల్లా పెదకూరపాడు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా జాతిపిత మహాత్మా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రామసభల ప్రాధాన్యత, ప్రజాస్వామ్య ప్రక్రియలో ప్రజల భాగస్వామ్యం, గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి, సామాజిక బాధ్యత, పరిశుభ్రత మరియు యువత పాత్రపై అవగాహన కల్పించారు. గ్రామస్థాయిలో ప్రజల సమస్యలను చర్చించి, అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడంలో గ్రామసభలు కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఇన్‌చార్జి ఎంఈఓ కె. వెంకట రమణ, మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, ముఖ్యంగా యువత సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి అభివృద్ధి కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషించాలని అన్నారు. మహాత్మా గాంధీజీ చూపిన సత్యం, అహింస, సేవా మార్గాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ శ్రేయస్సుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. పంచాయతీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ బి. శ్రీనివాసరావు, మాట్లాడుతూ గ్రామసభల ద్వారా ప్రజలకు అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించడంతో పాటు, గ్రామ అవసరాలు మరియు సమస్యలను సంబంధిత వేదికలపై చర్చించే అవకాశం కలుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో శ్రీ కాకతీయ డిగ్రీ అండ్ జూనియర్ కళాశాల, డైరెక్టర్ డి. లలిత బాబు, జన చైతన్య సమితి, వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి విజయ్ బెన్నీ బాబు, వెలితోటీ అనిల్ కుమార్, కోఆర్డినేటర్, జన చైతన్య సమితి, ఆర్. సాంబశివరావు, హెడ్‌మాస్టర్, ఎస్. సాంబశివరావు తదితరులు పాల్గొని తమ సందేశాలను అందించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజలు కార్యక్రమంలో పాల్గొని మహాత్మా గాంధీజీకి ఘనంగా నివాళులు అర్పించారు. గాంధీజీ ఆశయాలను ఆచరణలోకి తీసుకువస్తూ ప్రజల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధికి యువత ముందడుగు వేయాలి అనే సందేశంతో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.

## గాంధీ జయంతి వేళ గ్రామసభలకు హాజరైన జనసేన నాయకులు



చింతూరు, అక్టోబర్ 2, నేటి శుభోదయ ::: మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని చింతూరు మండలంలో జనసేన పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో చింతూరు, చట్టి, పెద్ద సీతనపల్లి లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీజీ చూపిన సత్యం, అహింస, గ్రామ స్వరాజ్యం, ప్రజాసేవ మార్గాలను నాయకులు, కార్యకర్తలు గుర్తు చేసుకున్నారు. అలాగే వివిధ గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల్లో జనసేన నాయకులు పాల్గొని, గ్రామ ప్రజల సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలు, గ్రామ అభివృద్ధికి సంబంధించిన అంశాలను తెలుసుకున్నారు. గ్రామసభ ద్వారా ప్రజలకు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లే అవకాశం ఉంటుందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో జనసేన నాయకులు తీగల రవి, బేడే సతీష్, మల్లిపూడి సతీష్ పాల్గొని ప్రజలతో మమేకమయ్యారు. గ్రామాల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం, గ్రామసభల ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సాధించాలంటే ప్రజలు గ్రామసభల్లో చురుకుగా పాల్గొని తమ సమస్యలను, అభివృద్ధి అవసరాలను తెలియజేయాలని జనసేన నాయకులు సూచించారు. గాంధీజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజలతో కలిసి, ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తామని జనసేన నాయకులు తెలిపారు.

## ఖమ్మం కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



: నూతి ఖమ్మం, అక్టోబర్ 2, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షత జాతిపిత మహాత్మా గాంధీ 157 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ జాతిపిత మహాత్మా గాంధీ 157 వ జయంతిని పురస్కరించుకొని అర్బన్ జిల్లా కార్పొరేషన్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వడ్డేబోయిన నరసింహారావు, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, బొడ్డు బొందయ్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, విప్లవ కుమార్, శ్రేణులతో కలిసి మహాత్మ గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ మన దేశ చరిత్రలో అత్యంత పవిత్రమైన రోజు అని భారత దేశానికి స్వాతంత్ర్యం తెచ్చి పెట్టిన యుగపురుషుడు మన జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా వారికి భక్తి పూర్వక నివాళులు అర్పిస్తున్నానని అదే విధంగా ఇదే రోజున జన్మించిన మన దేశ మాజీ ప్రధాని జై జవాన్ జైకిసాన్ నినాదకర్త లాల్ బహదూర్ శాస్త్రి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. మహాత్మ గాంధీ అంటే కేవలం ఒక వ్యక్తి కాదని ఆయన ఒక గొప్ప సిద్ధాంతం , జీవన విధానం. ప్రపంచంలోని అత్యంత శక్తివంతమైన బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదిరించడానికి ఆయన ఆయుధాలు పట్టకుండా సత్యం,అహింస,సత్యాగ్రహం అనే మూడు శాంతియుత మార్గాలతో దేశ ప్రజలను ఏకం చేసి తెల్లదొరలను గడగడలాడించారని, ప్రపంచ చరిత్రలో రక్తపాతం లేకుండా దేశానికి స్వాతంత్ర్యం సాధించిన ఘనత కేవలం మహాత్మ గాంధీ నాయకత్వంలోని భారత దేశానికి దక్కిందని, కాంగ్రెస్ పార్టీ నాయకులుగా ,కార్యకర్తలుగా ఈరోజు మనం మరింత గర్వపడాలని,మహాత్మ గాంధీ జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఉండి,స్వాతంత్ర్య ఉద్యమాన్ని అగ్రపధాన నడిపించారని, కాంగ్రెస్ సిద్ధాంతాలైన లౌకికవాదం, సర్వధర్మ సమభావం, పేదల అభ్యున్నతి వంటివన్నీ గాంధీజీ ఆలోచనల నుండి పుట్టినవే అని, గ్రామాలే దేశానికి వెన్నుముక అని నమ్మిన గాంధీజీ కలలను నిజం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో పంచాయితీరాజ్ వ్యవస్థను తీసుకొచ్చిందని, కానీ నేడు దేశంలో పరిస్థితులు ఎలా ఉన్నాయో మనమంతా ఆలోచించాల్సిన అవసరం ఉన్నదని,గాంధీజీని చంపిన సిద్ధాంతాలు ఈరోజున దేశాన్ని ఏకపక్షంగా ఏలాలని చూస్తున్నాయని,గాంధీజీ బోధించిన అహింస, మత సామరస్యం నేడు ప్రమాదంలో పడ్డాయని ఇలాంటి సమయంలో గాంధీజీ వారసులుగా కాంగ్రెస్ నాయకులపై ,కార్యకర్తలపై బాధ్యత మరింత పెరిగిందని, ద్వేషాన్ని ప్రేమతో జయించడమే గాంధీజీ మనకు నేర్పిన పాఠం అని దేశంలో శాంతి, సమానత్వం, సోదరభావాన్ని కాపాడటం కోసం మనమంతా పునరంకితం కావాలని అన్నారు. గాంధీజీ అన్న ఒక మాటను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ మీరు చేసే పని చిన్నదా,పెద్దదా అన్నది ముఖ్యం కాదని ఆపని చేయడం చాలా ముఖ్యం, కాబట్టి మనమంతా గాంధీజీ అడుగుజాడల్లో నడుస్తూ సమాజంలోని పేద,బలహీన వర్గాల అభ్యున్నతికి , దేశ ఐక్యతకు కట్టుబడి ఉందాం అని, పూజ్య బాపూజీ కన్న గ్రామ స్వరాజ్యం,సురాజ్యం కలలను నిజం చేస్తూ వారి ఆశయాలను కొనసాగించటమే మనం వారికిచ్చే నిజమైన ఘన నివాళులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు మాజీ కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్, జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యులు పులిపాటి వెంకయ్య, పట్టాభి, కిలారు అనిల్ కుమార్, మూడుముంతల గంగరాజు యాదవ్, కొట్టే రాజశేఖర్, దామా స్వరూప, గాదెల ఝాన్సీ, సిరాజుద్దీన్ ,బ్రహ్మారెడ్డి,జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ,బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, నగర కాంగ్రెస్ ఓబీసీ సెల్ అద్యక్షులు బాణాల లక్ష్మణ్, నగర ఐ యన్ టి యు సి అద్యక్షులు నరాల నరేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు రంగా జనార్ధన్, కిలారు వెంకట రమణ, మద్దినేని రమేష్, భూక్యా సురేష్ నాయక్, బానోత్ లాల్ సింగ్ నాయక్,బోజెడ్ల సత్యనారాయణ, నగర కాంగ్రెస్ నాయకులు ప్రతిభ రెడ్డి, పందిరాజు, ఉపేందర్, కోనేటి నారాయణ,నారపోగు సుదర్శన్, ఫరీద్ ఖాద్రి, దుర్గ, కళ్యాణి,పుల్లారావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహన దారులను స్వయంగా వాహనం దిగి అభినందించిన జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్,

**చెరుకుపల్లి మండలం కనగాల సమీపంలో జాతీయ రహదారిపై ఆసక్తికర ఘటన**




బాపట్ల నేటి శుభోదయ(రవి కిరణ్) అక్టోబర్ 2 : బైక్ పై ఇద్దరూ హెల్మెట్ ధరించి ప్రయాణిస్తున్నందుకు ప్రశంసలు రేపల్లెలో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి పర్యటన బందోబస్తును ప్రశాంత వాతావరణంలో ముగించుకుని తిరిగి బాపట్లకు వస్తున్న సమయంలో జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్, ఐపీఎస్ ఒక ఆసక్తికరమైన విషయాన్ని గమనించారు. గురువారం రాత్రి చెరుకుపల్లి మండలం కనగాల సమీపంలోని జాతీయ రహదారిపై బాపట్ల వైపు ఒకే బైక్‌పై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులు హెల్మెట్ ధరించి ప్రయాణిస్తుండడం గమనించారు.వెంటనే ఎస్పీ తను ప్రయాణిస్తున్న వాహనాన్ని నిలిపి, స్వయంగా కిందకు దిగి వారిద్దరినీ ఆపారు. వాహనం నడుపుతున్న వ్యక్తితో పాటు వెనుక కూర్చున్న వ్యక్తి కూడా నిబంధనల ప్రకారం హెల్మెట్ ధరించడాన్ని చూసి వారిని మనస్ఫూర్తిగా అభినందించారు. ఇదే రీతిలో ప్రయాణిస్తూ, సమాజంలో హెల్మెట్ వినియోగంపై ఇతరుల్లోనూ చైతన్యం తీసుకురావడానికి కృషి చేయాలని వారిని కోరారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడూతూ ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలనే లక్ష్యంతో జిల్లాలో 'శిరోరక్ష ప్రాణరక్ష' అనే ప్రత్యేక అవగాహనా కార్యక్రమాన్ని బాపట్ల జిల్లాలో ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా హెల్మెట్ ప్రాధాన్యతపై ప్రజల్లో విస్తృతంగా చైతన్యం తెస్తున్నామన్నారు. రోడ్డు ప్రమాదం ఎప్పుడు, ఏ రూపంలో వస్తుందో ఎవరూ ఊహించలేరన్నారు. ప్రమాదాల్లో తలకు తగిలే గాయాల వల్లే ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ప్రమాదం చెప్పి రాదు... మన జాగ్రత్తే మనకు రక్షణ', బైక్ పై వెళ్లే ఇద్దరూ కూడా హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాద సమయాల్లో తలకు తీవ్రగాయాలు కాకుండా కాపాడుకోవచ్చునన్నారు. తద్వారా ప్రాణాపాయం నుంచి బయటపడవచ్చు, కాబట్టి ప్రతి ఒక్కరూ బాధ్యతగా హెల్మెట్ ధరించి, సురక్షితంగా ప్రయాణించాలని తెలిపారు.

## బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఘనంగా మహాత్మా గాంధీ 157వ జయంతి వేడుకలు




బాపట్ల నేటి శుభోదయ(రవి కిరణ్) అక్టోబర్ 2 :జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి వేడుకలను పురస్కరించుకుని బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఎస్హెచ్ఓ రాంబాబు , పట్టణ ఎస్సై విజయ్ కుమార్, పోలీస్ స్టేషన్ రైటర్ కరిముల్లా మరియు పట్టణ పోలీస్ సిబ్బంది మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ రాంబాబు మాట్లాడుతూ... మహాత్మా గాంధీ దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో అహింస, సత్యాగ్రహం అనే ఆయుధాలతో ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చి స్వాతంత్ర్య సాధనలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. సత్యం, అహింస, శాంతి, సహనం వంటి విలువలను ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు గాంధీజీ అని కొనియాడారు. గాంధీజీ ఆశయాలు, సిద్ధాంతాలు నేటి సమాజానికి కూడా ఎంతో ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సత్యం, ధర్మం, అహింస మార్గంలో నడుస్తూ సమాజంలో శాంతి, సామరస్యాన్ని పెంపొందించాలని సూచించారు. గాంధీజీ కలలుగన్న స్వచ్ఛమైన, సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని అన్నారు. ముఖ్యంగా యువత గాంధీజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని క్రమశిక్షణ, నిజాయితీ, సేవాభావం అలవర్చుకోవాలని తెలిపారు. పోలీస్ శాఖ ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు సమాజంలో శాంతి, ఐక్యతను కాపాడేందుకు నిరంతరం కృషి చేస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బాపట్ల పురపాలక సంఘ కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



బాపట్ల నేడు శుభోదయ(రవి కిరణ్) అక్టోబర్ 2 :మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని బాపట్ల పురపాలక సంఘ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఎస్.ఎస్.ఆర్. కృష్ణారెడ్డి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, పరిశుభ్రత, సేవాభావం వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రీనివాసరావు, రెవెన్యూ ఆఫీసర్ అబ్దుల్ జబ్బార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సయ్యద్ నజీర్ తదితర మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బాపట్ల కలెక్టరేట్‌లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**-- పాల్గొన్న లోక్‌సభ ప్యానెల్ స్పీకర్ మరియు బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ .**




బాపట్ల నేటి శుభోదయ(రవి కిరణ్) అక్టోబర్ 2 : జాతిపిత మహాత్మా గాంధీ జయంతి (గాంధీ జయంతి) సందర్భంగా బాపట్ల జిల్లా కలెక్టరేట్‌లోని పి జి ఆర్ ఎస్ హాల్ నందు వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లోక్‌సభ ప్యానెల్ స్పీకర్, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కార్యక్రమంలో ముందుగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ మాట్లాడుతూ... "మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలు నేటికీ ప్రపంచానికి దిశా నిర్దేశం చేస్తున్నాయి. గ్రామీణ స్వరాజ్యం, పరిశుభ్రత మరియు స్వావలంబన సాధించడమే గాంధీజీకి మనమిచ్చే నిజమైన నివాళి" అని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ వి. వినోద్ కుమార్ , జాయింట్ కలెక్టర్ , జిల్లా రెవెన్యూ అధికారి , బాపట్ల ఆర్డీవో లతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులందరూ పాల్గొన్నారు.

## బాపట్ల ఎంపీ కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



బాపట్ల నేటి శుభోదయఅక్టోబర్ 2 :బాపట్ల: జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ గారి ఆధ్వర్యంలో బాపట్ల ఎంపీ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి, స్వచ్ఛత, సేవా మార్గాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఎంపీ కృష్ణప్రసాద్ పిలుపునిచ్చారు. దేశ స్వాతంత్ర్య సాధనలో మహాత్మా గాంధీ పోషించిన చారిత్రాత్మక పాత్రను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. గాంధీజీ కలలు కన్న స్వచ్ఛమైన, సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పటాన్ రాజేష్, నర్రా ఏడుకొండలు, భోగిరి రామారావు, భోగిరి పృథ్వీ రాజ్, నీలాంబరం , శ్రీను, రాజా, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని మహాత్మా గాంధీకి ఘన నివాళులర్పించారు.

NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA, VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -"APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINT-ING PRESS,"D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .

## ఎమ్మెల్యే బలరామకృష్ణ ఆదేశాల మేరకు ఎన్డీఏ కూటమి నాయకుల ఆధ్వర్యంలో అన్ని గ్రామాల డ్రైన్లు కూ అట్టహాసంగా శంకుస్థాపనలు..!



కోరుకొండ, అక్టోబర్ 2 : నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె); తూర్పుగోదావరి రాజానగరం నియోజకవర్గం కోరుకొండ మండలంలోని 22 గ్రామ పంచాయతీలకు 47 గ్రాంట్లు 2. కోట్ల 35 లక్షల రుడా నిధుల నుంచి ఎమ్మెల్యే బలరామకృష్ణ, టిడిపి ఇన్చార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి ఆదేశాల మేరకు ఎన్డీఏ కూటమి నాయకుల ఆధ్వర్యంలో.. అన్ని గ్రామాలకు డ్రైన్లు శంకుస్థాపన అట్టహాసంగా నిర్వహించారు. ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించి, కొబ్బరికాయలు కొట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మండల అధ్యక్షులు నీలపాల వెంకన్న, తెలుగుదేశం క్లస్టర్ ఇంచార్జ్ లు దిద్దే మాధవరావు, రొంగలి శ్రీనివాస్, అడపా వీరబాబు, జనసేన. నాయకులు ఎర్రంశెట్టి పోలారావు, ముక్క రాంబాబు, మేడిశెట్టి శివరాం, అడ్డాల శ్రీనివాస్, అడపా శ్రీనివాస్, నాయకులు గ్రామంలో ఎన్డీఏ కూటమి నాయకులు, గ్రామస్తులు హాజరయ్యారు.

## అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేయాలి

**– బీజేపీ ధార్మిక సెల్ జిల్లా కన్వీనర్ మారుతి వీరభద్ర ప్రసాద్**



ఖమ్మం, అక్టోబర్ 2, నేటి శుభోదయ :: మహనీయుల ఆశయాలను ప్రజలు ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని బీజేపీ ఖమ్మం జిల్లా ధార్మిక సెల్ కన్వీనర్ మారుతి వీరభద్ర ప్రసాద్ అన్నారు. గాంధీ జయంతి, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఖమ్మం నగరంలోని 42వ డివిజన్ ఎస్సీ కాలనీలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మారుతి వీరభద్ర ప్రసాద్ మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దేశ అభ్యున్నతికి విశేష కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. పేదలు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. అంబేద్కర్ ఆశయాలను, అడుగుజాడలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం చేసిన సేవలను ఆయన స్మరించుకున్నారు. దేశం కోసం నిస్వార్థంగా సేవలందించిన మహనీయుల స్ఫూర్తితో సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ధార్మిక సెల్ కో-కన్వీనర్ పడితి శ్రీలక్ష్మీ రెడ్డి, కన్వీనర్లు సూర విష్ణు, బండారు శ్రీనివాసరావు, గుర్రాల నాగేందర్, స్థానికులు చింతమల్ల వీరస్వామి, నాగేశ్వరరావు, బాలాజీ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు

అనంత పురం అక్టోబర్ 02 నేటి శుభోదయ: ఈరోజు అనంతపురము నగరపాలక సంస్థ కార్యాలయంలో మహాత్మా గాంధీజీ ,మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ జస్వంత రావు, మహాత్మా గాంధీజీ లాల్ బహదూర్ శాస్త్రిచిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో మహాత్మా గాంధీజీ అహింస, సత్యాగ్రహ మార్గంలో చేసిన కృషి చిరస్మరణీయమని తెలిపారు. అదేవిధంగా మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి భారత దేశానికి ఎనలేని సేవలు చేసారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు, నగరపాలక సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మైనింగ్ పై ఉక్కుపాదం : జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**– నిబంధనలు ఉల్లంఘించి ఖనిజాలు కొనుగోలు చేస్తే లైసెన్సుల రద్దు**

**– వెలుగుమట్ల ప్రాంతంలో అక్రమ మైనింగ్ పై తనిఖీలకు ఆదేశించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం, అక్టోబర్ 2, నేటి శుభోదయ ::: అక్రమ మైనింగ్ ను సహించేది లేదని, ఉక్కుపాదం మోపి, కఠిన చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శుక్రవారం ఒక ప్రకటనలో అన్నారు. ఖమ్మం సమీపంలోని వెలుగుమట్ల ప్రాంతంలో అనుమతులు లేకుండా జరుగుతున్న అక్రమ మైనింగ్ కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం, రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యుల ఆదేశానుసారం రెవెన్యూ, మైనింగ్ శాఖల అధికారులచే ఉమ్మడిగా తనిఖీలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. వెలుగుమట్ల పార్కు సమీపంలోని ప్రైవేట్ వెంచర్ పట్టా భూముల్లో స్థానికంగా కొందరు వ్యక్తులు అనుమతులు లేకుండా బరైటీస్ ఖనిజాన్ని తవ్వుతున్నట్లు అధికారులు గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు. చిన్న చిన్న గుంతలు తీసి, లభించిన బోల్డర్లను పగలగొట్టి (చిప్పింగ్ చేసి) ట్రాక్టర్ల ద్వారా పక్కనే ఉన్న మినరల్ డీలర్లకు అమ్ముతున్నట్లు ప్రాథమిక విచారణలో తేలిందని కలెక్టర్ అన్నారు. మైనింగ్ అధికారులు, ఖమ్మం అర్బన్ మండల తహశీల్దార్ తో కలసి అక్రమ రవాణా జరుగుతున్న ప్రాంతాలను పరిశీలించి, తవ్వకాల కొలతలను నమోదు చేసుకున్నారని, ఈ అక్రమ తవ్వకాలకు పాల్పడుతున్న పట్టాదారులను, బాధ్యులను గుర్తించే ప్రక్రియ వేగవంతం చేసినట్లు తెలిపారు. అక్రమ మైనింగ్‌కు పాల్పడిన వారిపై నోటీసులు జారీ చేసి, భారీగా పెనాల్టీలు విధించనున్నట్లు, నిబంధనలకు విరుద్ధంగా అక్రమ ఖనిజాన్ని కొనుగోలు చేసే మినరల్ డీలర్ల లైసెన్సులను రద్దు చేయడంతో పాటు కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఆ ప్రకటనలో హెచ్చరించారు.

## మహిళా స్వావలంబనకు 40 కుట్టు మిషన్లు హిజ్ మినిస్ట్రీస్ సేవలకు జీను మణిబాబు ప్రశంసలు



కాకినాడ జిల్లా జగ్గంపేట అక్టోబర్ 2 నేటి శుభోదయ: జగ్గంపేటలో హిజ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. హిజ్ మినిస్ట్రీస్ అధినేత పాస్టర్ సురేంద్ర కుమార్, నీలు ఆధ్వర్యంలో పేద మహిళలకు ఉపాధి కల్పించే లక్ష్యంతో 40 కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా ఈ విధంగా కుట్టు మిషన్లు అందిస్తూ మహిళలకు అండగా నిలుస్తున్నారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టిడిపి మండల అధ్యక్షులు జీను మణిబాబు మాట్లాడుతూ హిజ్ మినిస్ట్రీస్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని, ప్రతి ఏటా కుట్టు మిషన్లు పంపిణీ చేస్తూ పేద మహిళలకు ఉపాధి చూపిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. పాస్టర్ సురేంద్ర కుమార్, నీలు చేస్తున్న సేవలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వెలిశెట్టి బుజ్జి, హరగోపాల్, జిల్లా పాస్టర్ల నాయకులు అధ్యక్షులు దొమ్మేటి శామ్యూల్ సాగర్, జిల్లా గౌరవ అధ్యక్షులు జోసెఫ్ బెన్నీ, జిల్లా అడ్వైజర్ బిషప్ జాన్ డేనియల్, జిల్లా ఉపాధ్యక్షులు బిషప్ మీకా, రీజినల్ చైర్మన్ యోబు, రీజినల్ సెక్రటరీ వెలిశెట్టి రాంబాబు, పాస్టర్ లాజరస్ మరియు దీన, మండల అధ్యక్షులు గోరంట్ల కుమార్ పాల్, పాస్టర్ అరుణ్ కుమార్, పాస్టర్ సుదర్శన్ మరియు ప్రియ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల డిమాండ్లతో మార్మోగిన మాచర్ల

**గాంధీ విగ్రహానికి వినతిపత్రం..**

**తహశీల్దార్‌కు డిమాండ్ల పత్రం అందజేత**




మాచర్ల: ఆర్ సి ఇన్చార్జ్ అక్టోబర్ 2; నేటి శుభోదయ : జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయూ) పిలుపు మేరకు ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో శుక్రవారం మాచర్ల పట్టణంలో జర్నలిస్టుల కోర్కెల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఐజేయూ మెంబర్ మాగులూరి రాంబాబు, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి విద్యాధరణి మురళి ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ రోడ్డులోని మురళి కార్యాలయం నుంచి జర్నలిస్టులు ర్యాలీగా బయలుదేరారు. జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలి, ఐజేయూ జిందాబాద్, ఏపీయూడబ్ల్యూజే జిందాబాద్, జర్నలిస్టుల న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలంటూ నినాదాలు చేస్తూ యూనియన్ జెండాలు, ప్లకార్డులు చేతబట్టి పట్టణ ప్రధాన రహదారుల మీదుగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం తహశీల్దార్ బందెల కిరణ్ కుమార్‌కు జర్నలిస్టుల డిమాండ్ల పత్రాన్ని అందజేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని తహశీల్దార్ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి విద్యాధరణి మురళి మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా జర్నలిస్టుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని ఐజేయూ ఇచ్చిన పిలుపు మేరకు జర్నలిస్టుల కోర్కెల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జర్నలిస్టుల న్యాయమైన కోర్కెల పరిష్కారానికి మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, జర్నలిస్టులు, మీడియా సంస్థల రక్షణకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకురావాలని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో జర్నలిజం నాలుగో స్తంభంగా గుర్తింపు పొందినప్పటికీ జర్నలిస్టులు భౌతిక దాడులు, అక్రమ నిర్బంధాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర మాజీ కౌన్సిల్ సభ్యులు, సీనియర్ జర్నలిస్ట్ ఎంఎస్ నాగేశ్వరరావు మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టుల చట్టబద్ధమైన హక్కులను పునరుద్ధరించాలని, వేతన చట్టాన్ని అమలు చేయాలని, మీడియా యాజమాన్యాలు జర్నలిస్టులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఐజేయూ మెంబర్ మాగులూరి రాంబాబు మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల పరిరక్షణతో పాటు వారి ఆత్మరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. జర్నలిస్టులపై జరుగుతున్న భౌతిక దాడులను అరికట్టేందుకు ప్రత్యేక రక్షణ చట్టాలను తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిజం, జర్నలిస్టుల పట్ల ప్రభుత్వాల వైఖరిలో మార్పు రావాలని కోరారు. జర్నలిస్టులకు హెల్త్ ఇన్సూరెన్స్, ప్రమాద బీమా సౌకర్యాలు నిరంతరం కొనసాగించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టులకు నివేశన స్థలాలు మంజూరు చేయాలని, ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించి, భవన నిర్మాణానికి ప్రభుత్వం సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యవర్గ సభ్యులు పఠాన్ జాన్ ఖాన్, పులుసు శ్రీనివాసరెడ్డి, నియోజకవర్గ అధ్యక్షులు కొత్తమాస శ్రీరామ్మూర్తి, ఉపాధ్యక్షులు ఇల్లూరి పుల్లారెడ్డి, బాహాటం శేషగిరిరాజు, మాజీ అధ్యక్షులు బాలబోయిన పాపారావు, దాసరి రాధాకృష్ణ, దొంగరి వెంకటేశ్వర్లు, హెచ్ఎంటీవీ శంకర్, సీవీఆర్ భాష, టీవీ5 చెన్నారెడ్డి, ఎంఆర్ఆర్ న్యూస్ మాచర్ల రాజా, పీఎం9 న్యూస్ మాచర్ల రత్నం, ఏపీ175 న్యూస్ బంక నాగేశ్వరరావు, పీవీఆర్ న్యూస్ పణ్యమూర్తి వెంకటేశ్వర్లు, వంకాయలపాటి రవి(=ఖ), కె.జానీ బాషా, యేసుబాబు, బూతుకూరి రామచంద్రారెడ్డి, గాజుల ముక్కంటి, తాటి విజయ్‌బాబు, పరిమల విజయ్, గట్ల కోటిరెడ్డి, తవిటి శ్రీకాంత్, పోలేపల్లి ఆనంద్, కంభంపాటి ప్రేమ్‌కుమార్, కంభంపాటి మోహన్‌రావు, బుట్టి అక్కయ్య, బి.హనుమంతరావు, మాచర్ల విద్యాసాగర్, పొన్నల ప్రవీణ్, సుంకర జోగయ్య, సంతవరపు లక్ష్మీనారాయణ, కోట యోహాన్, కర్పూరపు శ్రీనివాసరావు, షేక్ జానీ బాషా (దుర్గి), పులిమెల మాణిక్యరావు, నోముల నర్సయ్య, నాగరాజు, నరేష్, ప్రమోద్, హుస్సేన్, శ్రీను, బీర్నీడి దాసు, పాగళ్ల చంద్రశేఖర్, ఆరుముళ్ల జాను, కొంగర వెంకటేశ్వర్లు, రెంటచింతల మండల అధ్యక్షుడు పూజల వెంకటరామయ్య, కుందూరు అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రిజీ ఆశయాలను ఆచరణలో పెట్టడమే నిజమైన నివాళి

**స్వచ్ఛత అనేది ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు.. ప్రతి పౌరుడి బాధ్యత.. పాటంశెట్టి సూర్యచంద్ర ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థిలి**



కాకినాడ జిల్లా,జగ్గంపేట, అక్టోబర్ 2 నేటి శుభోదయ: మహాత్మా గాంధీజీ,లాల్ బహదూర్ శాస్త్రిజీ జయంతి సందర్భంగా వారి దేశసేవ, క్రమశిక్షణ, త్యాగం, ప్రజల పట్ల బాధ్యత వంటి విలువలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ స్వచ్ఛత కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పాటంశెట్టి సూర్యచంద్ర పిలుపునిచ్చారు.దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు మహాత్మా గాంధీజీ అహింసా మార్గంలో ప్రజలను ఏకం చేసి మహోన్నత పోరాటం చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా దేశ నిర్మాణంలో ప్రతి పౌరుడి బాధ్యత ముఖ్యమని ఆయన నమ్మారు. గాంధీజీకి స్వచ్ఛత అనేది కేవలం పరిసరాలను శుభ్రంగా ఉంచడం మాత్రమే కాదు.. మన ఆలోచనలు, మన అలవాట్లు, మన సమాజం కూడా పరిశుభ్రంగా ఉండాలనే గొప్ప సందేశం ఇచ్చారన్నారులాల్ బహుదూర్ శాస్త్రిజీ సాధారణ జీవితం, నిజాయితీ, క్రమశిక్షణ, దేశం పట్ల అంకితభావంతో ప్రజలకు ఆదర్శంగా నిలిచారు. "జై జవాన్ – – జై కిసాన్" అనే నినాదంతో దేశ భద్రతకు సైనికుడి సేవ ఎంత ముఖ్యమో, దేశ ఆహార భద్రతకు రైతు కృషి అంతే ముఖ్యమని చాటిచెప్పారు. అలాంటి మహనీయుల జయంతి రోజున వారి చిత్రాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించడం మాత్రమే కాకుండా, వారి ఆశయాలను మన రోజువారీ జీవితంలో ఆచరణలో పెట్టడమే నిజమైన నివాళి అన్నారు. మన ఇంటి ముందు చెత్త వేయకుండా ఉండటం, చెత్తను తడి చెత్త పొడి చెత్త రూపంలో పంచాయితీ కార్మికులకు అందివ్వడం, మురుగు కాలువల్లో ప్లాస్టిక్ వేయకుండా చూడటం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వంటి చిన్న చిన్న చర్యలే పెద్ద మార్పుకు పునాది అన్నారు. "నా ఇల్లు శుభ్రంగా ఉంటే చాలు" అనే ఆలోచన నుంచి"నా వీధి.. నా గ్రామం.. నా నియోజకవర్గం.. నా రాష్ట్రం కూడా శుభ్రంగా ఉండాలి" అనే ఆలోచనకు ప్రతి ఒక్కరూ మారాలని సూర్యచంద్ర పిలుపునిచ్చారు. ప్రభుత్వాలు పారిశుధ్య సదుపాయాలు కల్పించాలని,అధికారులు సమస్యలను వేగంగా పరిష్కరించాలని ,అదే సమయంలో ప్రజలు కూడా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో ప్రభుత్వానికి సహకరించాలన్నారు ప్రభుత్వం--అధికారులు--ప్రజలు కలిసి పనిచేసినప్పుడే స్వచ్ఛమైన సమాజం సాధ్యమవుతుందన్నారు అక్టోబర్ 2ను ఒకరోజు కార్యక్రమంగా కాకుండా ప్రతి రోజు స్వచ్ఛతకు అంకితం చేసే సంకల్ప దినంగా మార్చుకోవాలని సూర్యచంద్ర పిలుపునిచ్చారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, స్వచ్ఛత మార్గం.. శాస్త్రిజీ చూపిన క్రమశిక్షణ, నిజాయితీ, దేశభక్తి మార్గం.. మన జీవితాలకు మార్గదర్శకంగా చేసుకొని, మన ప్రాంతాన్ని పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన, మంచి సమాజంగా నిర్మించుకుందామన్నారు "స్వచ్ఛత కోసం ప్రభుత్వం చేసే కార్యక్రమాలకోసం ఎదురు చూడటం కాదు.. స్వచ్ఛతలో మన వంతు బాధ్యతను మనమే నిర్వర్తిద్దాం" అంటూ జగ్గంపేటలో ఉన్న చెత్త నుండి సంపద తయారీ కేంద్రం పరిశీలించి డంపింగ్ యార్డ్ పరిస్థితులను క్షేత్రస్థాయిలో ప్రజలకు చూపిస్తూ ప్రజలను సూర్యచంద్ర చైతన్య పరిచారు మహాత్మా గాంధీజీ, లాల్ బహుదూర్ శాస్త్రిజీ ఆశయాలను ఆచరణలో పెట్టడమే వారికి మనం అందించే నిజమైన నివాళి అని సూర్యచంద్ర పేర్కొన్నారు. రాజకీయ పార్టీలకు, కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ చేయి చేయి కలిపి స్వచ్ఛ జగ్గంపేట నియోజకవర్గం సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలంతా ఆరోగ్యంగా ఆనందంగా జీవిస్తున్నారంటే ప్రధాన కారణం పారిశుద్ధ్య కార్మికులేనని వారిని గౌరవప్రదంగా చూడాల్సిన బాధ్యత మన అందరిదీ అని జగ్గంపేట పారిశుద్ధ్య కార్మికుడు సింహాచలాన్ని సత్కరించారు.

## అక్రమ మైనింగ్ పై ఉక్కుపాదం : జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**– నిబంధనలు ఉల్లంఘించి ఖనిజాలు కొనుగోలు చేస్తే లైసెన్సుల రద్దు**

**– వెలుగుమట్ల ప్రాంతంలో అక్రమ మైనింగ్ పై తనిఖీలకు ఆదేశించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం, అక్టోబర్ 2, నేటి శుభోదయ ::: అక్రమ మైనింగ్ ను సహించేది లేదని, ఉక్కుపాదం మోపి, కఠిన చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శుక్రవారం ఒక ప్రకటనలో అన్నారు. ఖమ్మం సమీపంలోని వెలుగుమట్ల ప్రాంతంలో అనుమతులు లేకుండా జరుగుతున్న అక్రమ మైనింగ్ కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం, రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యుల ఆదేశానుసారం రెవెన్యూ, మైనింగ్ శాఖల అధికారులచే ఉమ్మడిగా తనిఖీలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. వెలుగుమట్ల పార్కు సమీపంలోని ప్రైవేట్ వెంచర్ పట్టా భూముల్లో స్థానికంగా కొందరు వ్యక్తులు అనుమతులు లేకుండా బరైటీస్ ఖనిజాన్ని తవ్వుతున్నట్లు అధికారులు గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు. చిన్న చిన్న గుంతలు తీసి, లభించిన బోల్డర్లను పగలగొట్టి (చిప్పింగ్ చేసి) ట్రాక్టర్ల ద్వారా పక్కనే ఉన్న మినరల్ డీలర్లకు అమ్ముతున్నట్లు ప్రాథమిక విచారణలో తేలిందని కలెక్టర్ అన్నారు. మైనింగ్ అధికారులు, ఖమ్మం అర్బన్ మండల తహశీల్దార్ తో కలసి అక్రమ రవాణా జరుగుతున్న ప్రాంతాలను పరిశీలించి, తవ్వకాల కొలతలను నమోదు చేసుకున్నారని, ఈ అక్రమ తవ్వకాలకు పాల్పడుతున్న పట్టాదారులను, బాధ్యులను గుర్తించే ప్రక్రియ వేగవంతం చేసినట్లు తెలిపారు. అక్రమ మైనింగ్‌కు పాల్పడిన వారిపై నోటీసులు జారీ చేసి, భారీగా పెనాల్టీలు విధించనున్నట్లు, నిబంధనలకు విరుద్ధంగా అక్రమ ఖనిజాన్ని కొనుగోలు చేసే మినరల్ డీలర్ల లైసెన్సులను రద్దు చేయడంతో పాటు కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఆ ప్రకటనలో హెచ్చరించారు.



## జగ్గంపేట టీడీపీ కార్యాలయంలో మహాత్మ ఘనంగా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు

**హాజరై నివాళులర్పించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**



కాకినాడ జిల్లా జగ్గంపేట అక్టోబర్ 2 నేటి శుభోదయ: జగ్గంపేట రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ హాజరై, గాంధీజీ, శాస్త్రీజీ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ... "సత్యం, అహింసలతో దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహనీయుడు గాంధీజీ అయితే, 'జై జవాన్ – జై కిసాన్' నినాదంతో దేశ రైతు, సైనికులకు భరోసా ఇచ్చిన గొప్ప నాయకుడు లాల్ బహదూర్ శాస్త్రి. వారిద్దరి ఆశయాలను కొనసాగించడమే మనందరి బాధ్యత. స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడిచినా గత పాలకుల లాంటి రాక్షస పరిపాలన వల్ల గ్రామాల్లో ప్రగతి కుంటిపడిందని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోంది" అని ఇటువంటి ప్రభుత్వాలు దేశంలో అన్ని రాష్ట్రాల్లో ఉంటే గాంధీజీ కలలుగన్న నిజమైన గ్రామ స్వరాజ్యం దిశగా అడుగులు వేస్తామని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్తకొండ బాబు, రాష్ట్ర ఖాదీ చిన్న తరహా పరిశ్రమల వైస్ చైర్మన్ కొమ్ముల కన్నబాబు, ఆత్మ కమిటీ చైర్మన్ పైడిపాల సూరిబాబు, మారిశెట్టి భద్రం, తోట రవి, తోట గాంధీ, రేఖ బుల్లి రాజు, వేములకొండ జోగారావు, యల్లమిల్లి సీఎం, పంచికట్ల రామకృష్ణా యాదవ్ టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గాంధీ చూపిన అహింసా మార్గం యువత అనుసరించాలి



ఖమం, అక్టోబర్ 2, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలోని సమర్ధనం దివ్యాంగుల సంస్థ ఉచిత స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కేంద్రంలో మహాత్మా గాంధీ జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ మరియు ట్రైనర్ కల్లేపు అఖిల గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అఖిల మాట్లాడుతూ మహాత్మా గాంధీ స్వతంత్ర పోరాటాన్ని అహింసా మార్గంలో ముందుకు తీసుకెళ్లి విజయం సాధించారని నేటి యువత ఆయన స్ఫూర్తిని కలిగి ఉండాలని నేటి తరం మాదక ద్రవ్యాల ప్రభావంతో హింస మార్గాన్ని ఎంచుకున్నారని ఓపిక నశించి ఒకరిని ఒకరు గాయపరుచుకోవడం చంపుకోవడం మనం తరచూ చూస్తున్నామని యువత గొప్పగా జీవించాలి అంటే మహనీయుల బాటలో నడుస్తూ వారి స్ఫూర్తిని కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## గాంధీ స్వాతంత్రం తెచ్చిన దేశంలో దీభీా గాడ్సే పరిపాలన

**జగ్గంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరోతి శివగణేష్**



కాకినాడ జిల్లా, జగ్గంపేట అక్టోబర్ 02 నేటి శుభోదయ: సమస్యలు పరిష్కరించాలి . అమలు ద్వారా కనీస వేతనం ఇవ్వాలి -- జగ్గంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరోతి శివ గణేష్ మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర సాధకుడు మహాత్మా గాంధీజీ 157 వ జయంతి సందర్భంగా స్థానిక జగ్గంపేట తాసిల్దార్ కార్యాలయంలో గల గాంధీజీ విగ్రహానికి జగ్గంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరోతి శివగణేష్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు అలంకరించి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా శివ గణేష్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర సాధన కోసం మహాత్మా గాంధీ అహింసా మార్గంలో చేసిన కృషిని త్యాగాన్ని కొనియాడారు. భారతదేశానికి స్వాతంత్రం సాధించిన మహాత్మా గాంధీజీని హత్య చేసిన గాడ్సే వారసులు ఆర్ఎస్ఎస్ మరియు బిజెపి చేతిలో భారతదేశం బానిసగా మారిందని, తిరోగమన దిశలో ప్రయాణిస్తుందని బిజెపి ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు. అదే తాసిల్దార్ కార్యాలయంలో 17 రోజుల నుండి వారి న్యాయమైన కోరికలు తీర్చాలని వీఆర్ఏ లు చేయాలని, కార్మిక నియమాలను చేపట్టాలని, పీఓస్ చట్టం ప్రకారం కనీస వేతనాలు సమకూరే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ గ్రామ రెవెన్యూ సేవకులు చేస్తున్న నిరసన కార్యక్రమానికి జగ్గంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మరోతి శివ గణేష్ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా శివ గణేష్ మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ సేవకుల న్యాయమైన కోరికలు ప్రభుత్వం తీర్చాలని లేనిపక్షంలో బాధితుల తరఫున కాంగ్రెస్ పార్టీ అండగా ఉండి వారి డిమాండ్లు నెరవేరేవరకు పోరాడుతూ కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని, అవసరమైతే వారికోసం ఆమరణ నిరాహార దీక్ష చేసే దానికి వెనుకాడ బోనని శివ గణేష్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు గొంపా కొండబాబు, కాకినాడ జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి జో చైతన్యకుమార్ తదితరులు పాల్గొన్నారు

## గాంధీ జయంతి రోజున పాఠశాల నిర్వహణపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్



కాకినాడ జిల్లా, జగ్గంపేట అక్టోబర్ 02 నేటి శుభోదయ: గండేపల్లి మండలం తాళ్లూరు గ్రామంలోని శ్రీ కిరణ్ స్కూల్లో అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా ప్రభుత్వ సెలవు ఉన్నప్పటికీ తరగతులు నిర్వహిస్తున్నారని సమాచారం అందడంతో ఎస్ఎఫ్ఐ గండేపల్లి మండల కమిటీ నాయకులు పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యాన్ని సెలవు రోజున పాఠశాల ఎందుకు నిర్వహిస్తున్నారని, సంబంధిత అధికారుల అనుమతి ఉందా అని ప్రశ్నించగా, తమకు ఎలాంటి అనుమతి అవసరం లేదని, తమ ఇష్టానుసారం పాఠశాలను నిర్వహిస్తామని సమాధానం ఇచ్చారని ఎస్ఎఫ్ఐ నాయకులు ఆరోపించారు. అలాగే అక్కడి ఫ్యాకల్టీ సభ్యులు ఎస్ఎఫ్ఐ నాయకులను అవమానకరంగా మాట్లాడినట్లు తెలిపారు. అనంతరం గండేపల్లి ఎంఈఓ-1 కె. హన్మ నాయక్‌ను ఫోన్ ద్వారా సంప్రదించగా, ప్రైవేట్ పాఠశాలల విషయంలో తనకు సంబంధం లేదని, డీఈఓను సంప్రదించాలని సూచించినట్లు ఎస్ఎఫ్ఐ నాయకులు పేర్కొన్నారు. ఈ ఘటనపై మీడియా ప్రతినిధులకు సమాచారం ఇవ్వగా వారు సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఇదే సమయంలో పాఠశాల యాజమాన్యం గండేపల్లి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఇద్దరు కానిస్టేబుళ్లు అక్కడికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ నాయకులు అక్కడి నుంచి వెళ్లినట్లు తెలిపారు. తర్వాత మార్గమధ్యంలో పాఠశాల ప్రిన్సిపాల్‌తో స్వల్ప వాగ్వాదం జరిగినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనపై డీఈఓ వెంటనే స్పందించి సంబంధిత పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ గండేపల్లి మండల కమిటీ డిమాండ్ చేసింది. లేనిపక్షంలో గండేపల్లి ప్రాంత విద్యార్థులతో కలిసి ఎంఈఓ కార్యాలయాన్ని ముట్టడించే కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించింది.ఎస్ఎఫ్ఐ గండేపల్లి మండల కమిటీ

## పగిలిన గేట్‌వాల్ మూత మార్పిడి పూర్తి

**- వార్త ప్రచురణతో సమస్యకు పరిష్కారం**

**'నేటి శుభోదయ' తెలుగు దినపత్రికకు కు మునిసిపల్ ఏ.ఈ కి స్థానికుల కృతజ్ఞతలు**



ఖమ్మం, ఏదులాపురం, అక్టోబర్ 2, నేటి శుభోదయ ::: ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యపై "నేటి శుభోదయ" లో ప్రచురించిన వార్తకు మున్సిపల్ అధికారులు స్పందించి, పగిలిన గేట్‌వాల్ సిమెంట్ మూత స్థానంలో కొత్త మూత ను శుక్రవారం మార్చిడి చేశారు. టెంపుల్ సిటీ బోర్డు సమీపంలోని సిమెంట్ రోడ్డు శిలాఫలకం వద్ద నుంచి చల్లపల్లి గార్డెన్, సింగరేణి కాలనీ, శ్రీ అభయ టౌన్‌షిప్‌లకు వెళ్లే ప్రధాన మార్గంలో గేట్‌వాల్‌పై ఏర్పాటు చేసిన సిమెంట్ మూత పగిలిపోయి ప్రమాదకరంగా మారిన విషయాన్ని ఇటీవల "నేటి శుభోదయ" వెలుగులోకి తీసుకువచ్చింది. దీనిపై మున్సిపల్ ఏ.ఈ అప్పారావు స్పందించి, సమస్యను త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో అధికారులు స్పందించి పగిలిన సిమెంట్ మూత స్థానంలో కొత్త మూత ను శుక్రవారం మార్చి సమస్యను పరిష్కరించారు. దీంతో ఈ మార్గంలో రాకపోకలు సాగించే స్థానికులు, వాహనదారులకు ఇబ్బంది తొలగింది. సమస్యను తమ దృష్టికి తీసుకువచ్చి, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేసిన "నేటి శుభోదయ" డిజిటల్ దినపత్రికకు కు స్థానికులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమస్యను వెంటనే పరిష్కరించిన మున్సిపల్ ఏ.ఈ అప్పారావు కు, సిబ్బంది లైన్ మాన్ విక్రమ్, పంపు ఆపరేటర్ మోహన్, లీకేజ్ టీమ్ కు కూడా ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో "నేటి శుభోదయ" నిరంతరం ముందుంటుందని స్థానికులు పేర్కొన్నారు.

## గాంధీ జయంతి సందర్భంగా తిరుమలాపురంలో ఘనంగా గ్రామసభ



చింతకాని అక్టోబర్ 2, నేటి శుభోదయ ::: మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని చింతకాని మండల పరిధిలోని తిరుమలాపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ప్రత్యేక గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 10 గంటలకు మహాత్మా గాంధీ చిత్రపటానికి సర్పంచ్ చాపలమడుగు వీరబాబు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సర్పంచ్ వీరబాబు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, రైతులకు ప్రయోజనం చేకూర్చడం, ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ప్రతిపాదించిన 375 రకాల పనులు, పథకాల గురించి గ్రామ ప్రజలకు సమగ్రంగా వివరించారు. వీటిలో పశువుల షెడ్లు, మామిడి తోటల పెంపకం, ప్రహరీ గోడల నిర్మాణం, కచ్చా డ్రైనేజీలు, వ్యవసాయ కుంటలు, బోర్‌వెల్ రీఛార్జ్ పనులు, పశువుల పాకలు, ఇంకుడు గుంతలు, పశువులకు నీటి వసతి కేంద్రాలు, ఎస్సీ మల్టీపర్పస్ కమ్యూనిటీ హాళ్లు తదితర అభివృద్ధి పనులు ఉన్నాయని తెలిపారు. గ్రామావసరాలను గుర్తించి ప్రజల భాగస్వామ్యంతోనే ప్రణాళికలు రూపొందిస్తామని, గ్రామస్తులు తమ సూచనలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గోగుల నాగమణి, నరసింహారావు, గ్రామ కార్యదర్శి కొండపల్లి ఉమారాణి, జీపీఓ నక్క భాస్కర్, డాక్టర్ సుప్రియ, ఏఎన్ఎం రాజ్యం, అంగన్‌వాడీ టీచర్ నాగ సీతారత్నం, ఆశా వర్కర్ చాపలమడుగు రాణి, మూడో వార్డు సభ్యుడు బల్లి రామకృష్ణ, నాయకులు మరీదు మధు, లక్ష్మణ్, ఉద్దండయ్య, బెల్లంకొండ ఏడుకొండలు, చింతల వెంకటేశ్వర్లు, చింతల రామకృష్ణ, చాపలమడుగు దీపిక, గోద ఎల్లమ్మ, నరసమ్మతో పాటు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కోసూరి విమలాదేవి మృతి పట్ల సంతాప తెలిపిన నేతలు



KOSURI VIMALA DEVI
D.O B: 12-12-1943 D.O.D:01-10-2026

ఖమ్మం, అక్టోబర్ 2, నేటి శుభోదయ ::: ఖమ్మం కాంగ్రెస్ నాయకులు కోసూరి ప్రసాద్ మాతృమూర్తి కోసూరి విమలాదేవి మృతి చెందారు. శుక్రవారం కాంగ్రెస్ నాయకులు, బంధువులు, స్నేహితులు విమలాదేవి పార్థివ దేహాన్ని ఆర్టీసీ క్రాస్ రోడ్ లోని వారి నివాసంలో సందర్శించి నివాళులర్పించారు. ఆమె మృతి పట్ల సంతాపం, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్య క్రమంలో జనగామ నాగరాజు కన్వీనర్ బాస్, అధికార ప్రతినిధి మంగు రాఘవరావు, జనగామ ఉమాశంకర్ బాస్ కోఆర్డినేటర్ పాల్గొని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ విమలాదేవి ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబానికి ఆత్మస్థైర్యం కలిగించాలని ప్రార్థిస్తూ ప్రగాఢ సంతాపాన్ని తెలియ జేయడం జరిగింది.

## రాష్ట్ర స్థాయి కబ్బాడి పోటీలకు ఎంపికైన కోరుకొండ సరస్వతి విద్యానికేతన్ విద్యార్థి 'బి. మనోహర్' కి అభినందనల వెల్లువ..!!



కోరుకొండ, అక్టోబర్ 2: నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);రాష్ట్ర స్థాయి కబ్బాడి పోటీలకు తూర్పుగోదావరి జిల్లా కోరుకొండకు చెందిన సరస్వతి విద్యానికేతన్ విద్యార్థి బి. మనోహర్ ఎంపికయ్యారు. ఈ అరుదైన అవకాశాన్ని కైవసం చేసుకున్న సందర్భంగా ఆయనకు అభినందనల వెల్లువెత్తున్నాయి. కాగా మనోహర్ ను సరస్వతి విద్యానికేతన్ ఆవరణలో సాలు వాలు, పూలమాలతో అభినందించారు. కోరుకొండ సరస్వతి విద్యా నీకేతన్ కారాస్పాండంట్ పెనకటి గంగాధర రావు, పి.ఇ. టి. నిఖిత, ప్రిన్సిపాల్ ఎం. మురళి నాయుడు ఉపాధ్యాయలు శుభాభినందలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. అతను భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కరస్పాండెంట్ పెనకటి గంగాధరరావుతో పాటు అధ్యాపకులు, తోటి విద్యార్థులు ఆకాంక్షించారు.

## "గొల్లగూడెం 31వార్డు మర్రిచెట్టు సెంటర్లో వినాయక యూత్ గణపతి ఉత్సవాలు"



తాడేపల్లిగూడెం,అక్టోబర్ 2 (నేటి -శుభోదయ): వినాయక చవితి ఉత్సవాల నిర్వహణ ద్వారా సనాతన ధర్మ పరిరక్షణకు కృషి చేస్తున్నామని వినాయక యూత్ సభ్యులు పేర్కొన్నారు. స్థానిక 31 వార్డు,గొల్లగూడెం, మర్రిచెట్టు సెంటర్ లో వినాయక యూత్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. ఉత్సవాల ముగింపు సందర్భంగా శుక్రవారం భారీ అన్న సమారాధన నిర్వహించారు. సుమారు మూడు వేల మందికి పైగా భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వినాయక యూత్ సభ్యులు మాట్లాడుతూ పట్టణ ప్రముఖులు ప్రజల సహకారంతో గత 35 సంవత్సరాలుగా వినాయక స్వామి నిర్వహిస్తున్నామని తెలిపారు సాంస్కృతిక ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు నిర్వహించమని మేళతాళాలతో అంగరంగ వైభవంగా నిమజ్జనోత్సవం నిర్వహించామని అన్నారు ఈ కార్యక్రమంలో వినాయక యూత్ సభ్యులు దాగారపు శ్రీను,ఆకుల సతీష్, నల్లజర్ల బాలు, మండా దాసు,అంకం రామకృష్ణ,దాగారపు సురేష్, మండ నాని తదితరులు ఉత్సవ నిర్వహణలో పాల్గొన్నారు.

## బాల్య వివాహాలకు పాల్పడితే నాన్ బెయిల్బుల్ కేసులు పంచాయతీ అభివృద్ధి అధికారి తల్లాప్రగడ రవిచంద్ర హెచ్చరిక"



తాడేపల్లిగూడెం, అక్టోబర్ 02 (నేటి -శుభోదయ): తాడేపల్లిగూడెం మండలం చిన తాడేపల్లి గ్రామ సచివాలయంలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాల్య వివాహాల నివారణ పై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారి తల్లాప్రగడ రవిచంద్ర మాట్లాడుతూ బాల్య వివాహ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఎవరైనా బాల్య వివాహాలకు పాల్పడినట్లయితే అలాంటి వారు నాన్ బెయిల్బుల్ కేసులు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. సదస్సుకు హాజరైన వారితో ప్రతిజ్ఞ చేయించారు. శాఖల వారీగా గ్రామంలో జరుగుతున్న కార్యకలాపాలపై సచివాలయం ఉద్యోగులు సభకు వివరించారు. ప్రజలు వారి సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ప్రత్యేక అధికారి ఉప్పలపాటి శ్రీనివాసరావు, మాజీ సర్పంచులు చిటకన శ్రీనివాసరావు, అత్తంటి వెంకటరావు, మాజీ ఉప సర్పంచ్ చిట్టూరి కాశి, మాజీ ఎంపీటీసీ దూలపల్లి సత్తయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు పరిమి వెంకటేశ్వరరావు, ఇంకా పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## "నడకతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం

**ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్"**




తాడేపల్లిగూడెం అక్టోబర్ 2 (నేటి- శుభోదయ) ప్రతి ఒక్కరూ నడకతోనే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించగలరని ప్రభుత్వ విప్ తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు.ఎయిర్ స్ట్రిప్ వాకర్స్ అసోసియేషన్ 22వ వార్సికోత్సవ సందర్భంగా స్థానిక శశి కాలేజ్ వద్ద వాకర్స్ అసోసియేషన్ భవనం నందు అధ్యక్షులు తిరుమల సూరిబాబు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.మొదట గా గాంధీ మహాత్ముని విగ్రహానికి పూలమాల వేసి ఈ కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆరోగ్యానికి నడక మంచి ఔషాదం అని, ప్రతి ఒక్కరు యోగ, నడక, వంటివి రెగ్యులర్ గా చేస్తూ ఆరోగ్యం కాపాడుకోవాలి అని తెలియచేశారు. ప్లాస్టిక్ కి అందరూ దూరం గా ఉండాలని, పరిసరాల శుభ్రం గా ఉండాలి అని తెలియ చేశారు. 21వ వారికోత్సవం సందర్భంగా ఎయిర్ స్ట్రిప్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన నడక, షార్ట్ ఫుట్, స్లో సైక్లింగ్ పోటీలలో విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా వాకర్ సంఘ అభివృద్ధికి లక్ష రూపాయల విరాళం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వడుపు గోపాల్ జిల్లా గవర్నర్, ఆత్మీయ అతిథిగా ఏ డబ్ల్యు ఏ వ్యవస్థాపకులు కూచిపూడి వెంకటకృష్ణారావు విచ్చేశారు.అధ్యక్షులు తిరుమల సూరిబాబు, కార్యదర్శి పత్తి శ్రీనివాస్, కోశాధికారి మల్లారెడ్డి కృష్ణారావు, వాకర్స్ సభ్య లు మాకా శ్రీనివాస్, ప్రభ శ్రీనివాస్, కడియాల పరుశురాం, కూచిపూడి అనిల్ కుమార్, బడుగు చంద్రశేఖర్, కంచర్ల లక్ష్మీ నరసింహాశీ, దూలం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## తాడేపల్లిగూడెం సబ్ డివిజన్ డీఎస్పీ గా బి. నరసింహారావు"




తాడేపల్లిగూడెం, అక్టోబర్ 2 (నేటి- శుభోదయ): తాడేపల్లిగూడెం సబ్ డివిజన్ డిఎస్పీగా బి. నరసింహారావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు. గుంటూరు జిల్లాలో ఎస్సైగా, సీఐగా, ట్రాఫిక్ లో డిసిఆర్బి క్రైమ్ లో పనిచేసి పలు ప్రాంతాలలో బాధ్యతలు చేపట్టి అధికారుల ఉత్తర్వుల మేరకు ప్రమోషన్ పై తాడేపల్లిగూడెం డిఎస్పీగా బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు తాడేపల్లిగూడెం డీఎస్పీగా విధులు నిర్వహించిన రవిచంద్రన్ ఏలూరు భీమవరం దిశ పోలీస్ స్టేషన్ కు బదిలీ కాగా ఆ స్థానంలో డీఎస్పీగా నరసింహారావు నేడు పదవి బాధ్యతలు స్వీకరించారు. డీఎస్పీ బి.నరసింహారావు మాట్లాడుతూ తాడేపల్లిగూడెం సబ్ డివిజన్ లో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటానని పేర్కొన్నారు.

## జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో కోరుకొండలో ఘనంగా మహాత్మ 'గాంధీ' జయంతి వేడుకలు..!!

**- గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన జనసేన మండల పార్టీ అధ్యక్షులు అడ్డాల శ్రీనివాస్.. జనసేన నాయకులు..!!**



కోరుకొండ, అక్టోబర్ 2; నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె); జాతిపిత 'మహాత్మా' గాంధీజీ జయంతి వేడుకలు శుక్రవారం నియోజకవర్గంలోని వాడవాడల ఘనంగా నిర్వహించారు. విద్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు స్వచ్ఛంద సంస్థలు, వివిధ రాజకీయ పార్టీల నాయకుల ఆధ్వర్యంలో గాంధీ జయంతి సంబరాలు అట్టహాసంగా నిర్వహించారు. జనసేన పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో మండల కేంద్రమైన కోరుకొండ బస్టాండ్ సెంటర్లోని మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కోరుకొండ మండల జనసేన పార్టీ అధ్యక్షులు అడ్డాల శ్రీనివాస్ గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా భారత స్వాతంత్ర ఉద్యమంలో గాంధీ పాత్రను కొనియాడారు. ఆయన ఆశయాలు, సిద్ధాంతాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని అడ్డాల శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి మేడిశెట్టి శివరాం, ఏఎంసీ ఉపాధ్యక్షులు ముక్కా దేవి రాంబాబు, ఏఎంసీ డైరెక్టర్ ఎర్రంశెట్టి పోలా రావు, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## "వైఎస్సార్‌సీపీ నాయకులకు కార్యకర్తలకు గుర్తింపు ఐడీ కార్డుల పంపిణీ చేసిన పాల్గొన్న వడ్డీ రఘురామ్ నాయుడు"



తాడేపల్లిగూడెం అక్టోబర్ 2 (నేటి -శుభోదయ) తాడేపల్లిగూడెం పట్టణంలోని 29వార్డుల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు కార్యకర్తల ఐడి కార్డులు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాడేపల్లిగూడెం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ బొడ్డు రఘురాం నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు బలం చేకూర్చేలా, పార్టీ పట్ల వారి నిబద్ధతకు గుర్తింపుగా, నాయకత్వ స్ఫూర్తిని పెంపొందిస్తూ ప్రజల్లో మంచి పేరు, ప్రతిష్టలు సాధించేలా పార్టీ కార్యకర్తలకు ఐడీ కార్డులు అందజేస్తున్నామని ఆయన అన్నారు. మాజీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా ప్రతి కార్యకర్తకు పార్టీ పరంగా గుర్తింపు ఉండాలనే ఉద్దేశంతో ఈ ఐడీ కార్డులను అందించడం జరిగిందని అన్నారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త వడ్డీ రఘురామ్ నాయుడు చేతుల మీదుగా కార్యకర్తలకు ఐడీ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఇన్చార్జులు వివిధ హోదా నాయకులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు ఎంపీపీలు వైఎస్ఆర్సిపి నాయకుల కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## 'ఈ రెండేళ్లలోనే రూ. 1.46 లక్షల కోట్లతో సంక్షేమం..!

**స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కూటమి నేతలు కృషి చేయాలి..'**

**- రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ...**



కోరుకొండ, అక్టోబర్ 2, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);గ్రామాల్లో మరింత అభివృద్ధి జరగాలంటే ఖచ్చితంగా కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించే దిశగా అందరు ఇప్పటినుంచే ప్రయత్నం చేయాలని రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ పిలుపునిచ్చారు.సీతానగరం మండలం రఘుదేవపురం గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధతపై జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలరామకృష్ణ మాట్లాడుతూ... రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 100% స్ట్రైక్ రేట్‌తో కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు ఇప్పటినుంచే కృషి చేయాలని పిలుపునిచ్చారు. గత వైసిపి ప్రభుత్వం కంటే పది రెట్లు ఎక్కువ అభివృద్ధి కార్యక్రమాలను ఈ రెండేళ్ల వ్యవధిలోనే చేసి చూపించామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు అభివృద్ధి పనులు మరియు రూ. 1.46 లక్షల కోట్లతో అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు స్పష్టంగా అర్థమయ్యేలా వివరించాలని కోరారు. టిడిపి, జనసేన, బిజెపి కూటమి పార్టీలు పూర్తి సమన్వయంతో పనిచేస్తూ ప్రతి అభ్యర్థి బలోపేతానికి కృషి చేయాలన్నారు. కార్యకర్తలే సైనికుల్లా నిలబడి స్థానిక ఎన్నికల్లో విజయం సాధించాలని స్పష్టం చేశారు. గ్రామాల్లో మరింత వేగంగా అభివృద్ధి పనులు జరగాలంటే కూటమి అభ్యర్థుల గెలుపు అత్యంత ఆవశ్యకమని, ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ ఫలాలను ప్రతి ఇంటికీ చేరువ చేసేలా కార్యక్రమాలు రూపొందించాలని దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి మాట్లాడుతూ... స్థానిక ఎన్నికల్లో నిలబడే ప్రతి కూటమి అభ్యర్థి విజయం కోసం తాను స్వయంగా ప్రతి గ్రామం, ప్రతి ఇల్లు తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తానని, కూటమి విజయం కోసం కార్యకర్తలతో కలిసి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీతానగరం మండల కూటమి ముఖ్య నాయకులు, జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.